ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం | కార్తీ వాలకీ మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

శనివారం, 21 నవంబర్ 2026 | Saturday 21 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 210 | Vol.No 28 Issue No .210 | Hyderabad | www.visionandhra.in

చుక్కా రామయ్య శత జయంతి

- తెలంగాణకు గర్వకారణమైన పర్వదినం : సీఎం రేవంత్ రెడ్డి
- ఐఐటీ అనే పదాన్ని తెలంగాణ ప్రజలకు పరిచయం చేసిన గొప్ప విద్యావేత్త
- చట్టసభల్లో సమస్యతో పాటు పరిష్కారం చెప్పిన అరుదైన నాయకుడు
- చుక్కా రామయ్యతో కలిసి పనిచేయడం నా అదృష్టం అన్న ముఖ్యమంత్రి

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:

చుక్కా రామయ్య వందవ జన్మదినోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, విద్యా వ్యవస్థకు

02



కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన

- 8 కోట్ల వసూళ్ల వ్యవహారంతో సంపత్ కుమార్ కొంప ముంచింది!
- ఏఐసీసీ సెక్రెటరీ పదవి నుంచి సంపత్ కుమార్ ఔట్
- ఇసుక మాఫియా, కాంట్రాక్టర్ల కమిషన్ల ఆరోపణలే కారణమా?
- బీచుపల్లి - అలంపూర్ NH-44 ఆరు లేన్ల పనుల్లో 8 కోట్ల కోసం బెదిరింపులు
- మారణాయుధాలతో వచ్చిన అనుచరుడు ఆకేపోగు పీటర్సన్
- ఫిర్యాదు కాపీలే మాయం , • మీనాక్షి వారసుడు బీఎం సందీప్‌కూ షాక్
- 81 మందితో కొత్త జాబితా , • తెలంగాణ నుంచి అజ్జత్, సతీష్‌లకు చోటు!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:



కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఏఐసీసీ కార్యదర్శిగా కొనసాగుతున్న తెలంగాణ సీనియర్ నాయకుడు సంపత్ కుమార్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తూ కాంగ్రెస్ అధిష్ఠానం సంచలన నిర్ణయం తీసుకుంది. ఒక్క సంపత్ కుమార్ మాత్రమే కాదు, ఇటీవలే మీనాక్షి నటరాజన్ స్థానంలో నియమితులైన బీఎం సందీప్‌ను కూడా అదే జాబితాలో తొలగించడం తెలంగాణ కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

07



రేవంత్ రాజకీయ రణగర్జన..

- మోడీ విజిటింగ్ పీఎం
- బీజేపీది ఓట్ల కోసమే జాతి, మత రాజకీయం
- నా రామాయణంలో కేసీఆర్ రావణాసురుడు, కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటా నేత
- డీలిమిటేషన్‌తో దక్షిణాదిని తుడిచేసే కుట్ర
- సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో సీఎం సంచలన ప్రసంగం

అమిత్ షాకు దమ్ముంటే ఓవైసీపై పోటీ చేయాలి!

హైదరాబాద్‌లోని హోటల్ పార్క్ హయత్‌లో జరిగిన ఏబీపీ న్యూస్ ప్రతిష్టాత్మక వేదిక 'సదరన్ రైజింగ్ సమ్మిట్ 2026' సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలతో దద్దరిల్లింది. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్‌పై సీఎం ఒక్కొక్కటిగా నిప్పులు చెరిగారు. ప్రతి ప్రశ్నకు ధైర్యంగా, సూటిగా, దూకుడుగా సమాధానం చెప్పారు.



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:

అమిత్ షాకు ఓపెన్ ఛాలెంజ్

"అమిత్ షాకు నిజంగా దమ్ముంటే హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి స్థానిక ఎంపీ అసదుద్దీన్ ఓవైసీని ఓడించాలి" అని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.
కేవలం హిందూ ముస్లిం ఓట్ల కోసం మాత్రమే మోడీ, అమిత్ షా, అసదుద్దీన్ ఓవైసీ ప్రయత్నిస్తున్నారని, అంతే తప్ప వారి మధ్య పెద్దగా ఏమీ పోటీ లేదని పేర్కొన్నారు. బీజేపీ వాళ్ళవి ఓట్ల కోసమే జాతి, మత రాజకీయాలని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ మాత్రం అన్ని వర్గాలను కలుపుకుని వెళ్తోందని ఉద్ఘాటించారు.

డీలిమిటేషన్ - దక్షిణాదికి గొడ్డలిపెట్టు

ఈ సదస్సులో సీఎం అత్యంత కీలకంగా మాట్లాడిన అంశం డీలిమిటేషన్. కేంద్ర ప్రభుత్వం తలపెట్టదలిచిన నియోజకవర్గాల పునర్విభజన ఏ ఒక్క రాజకీయ పార్టీకో సంబంధించిన సమస్య కాదని, యావత్ దక్షిణ భారతదేశ ప్రజలందరి భవిష్యత్తుకు పెను సవాల్ అని హెచ్చరించారు.
"లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను 50 శాతం పెంచితే కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో దక్షిణాది అవసరం లేకుండా పోతుంది. కేవలం ఉత్తరాది సీట్ల బలంతోనే అధికారం దక్కించుకునే ప్రమాదం ఉంది" అని అన్నారు.

లెక్కలతో సహా వివరించిన సీఎం, "ప్రస్తుతం కేరళలో 20 మంది ఎంపీలు, ఉత్తరప్రదేశ్‌లో 80 మంది ఎంపీలు ఉన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య 60 సీట్ల వ్యత్యాసం ఉంది. ఒకవేళ 50 శాతం సీట్లు పెంచితే కేరళలో 30, యూపీలో 120 సీట్లు అవుతాయి. అప్పుడు ఆ వ్యత్యాసం 90 సీట్లకు చేరుతుంది. ఇంత భారీ తేడా ఏర్పడితే దక్షిణాది రాష్ట్రాలను కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో పట్టించుకునే వారే ఉండరు" అని చెప్పారు.
దక్షిణాదిలో ప్రస్తుతం 129 మంది ఎంపీలు ఉండగా, పునర్విభజన తర్వాత అది దాదాపు 195కి చేరుతుందన్నారు. "మొత్తం 850 సీట్లలో 650 సీట్లు ఉత్తరాది రాష్ట్రాలకే దక్కితే, బీజేపీ ఏ విధంగానైనా మెజారిటీ సాధిస్తే దక్షిణ భారతదేశ ప్రాధాన్యం పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది. కేవలం తాత్కాలిక రాజకీయ లబ్ధి కోసం

02

మూడేళ్లుగా రేవంత్ భాష చూసి ఎర్రి కుక్క ఎవరిని కరిచిందో ప్రజలకు అర్థమైంది!

అయ్యప్ప మాలలో ఉండి కళ్ళు నెత్తికి ఎక్కి మాట్లాడుతున్నాడని నేను అనలేను

- ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నాను
- సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష, వ్యవహార శైలిపై సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. మూడేళ్లుగా రేవంత్ రెడ్డి భాష చూసి ఎర్రి కుక్క ఎవరిని కరిచిందో ప్రజలకు అర్థమైందని ఆయన సంచలన వ్యాఖ్య చేశారు. అయ్యప్ప మాలలో ఉండి కళ్ళు నెత్తికి ఎక్కి మాట్లాడుతున్నాడని నేను అనలేనని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నానని చెప్పారు.

07

రేవంత్ రెడ్డి అవినీతి లక్ష కోట్లు దాటిపోయింది

RR టాక్స్ పేరిట వసూళ్లు, బీజేపీ కోవర్ట్ వ్యవహారం, వేల కోట్ల భూదోపిడీ అంటూ సోనియా గాంధీకి సీనియర్ నేత చిన్నారెడ్డి సంచలన లేఖ...

07

అధిష్టానం జోక్యం చేసుకోకపోతే తెలంగాణలో కాంగ్రెస్ గెలవడం కష్టమేనని హెచ్చరిక....




Ctrl+I ఒక్కక్లిక్

- కోట్ల భూములు మాయం!

భూభారతిలో భూహారతి చేస్తున్న ఆపరేటర్ల ముఠా!

- అధికారుల ప్రమేయం లేకుండానే వెబ్‌సైట్ ప్రోగ్రామింగ్‌లోకి చొరబడి భూ హక్కులు మార్చేసిన వైనం
- సీఐడీ దర్యాప్తులో వెలుగులోకి సంచలన అంశాలు
- ఒక ఆపరేటర్ కనిపెట్టిన లోపంతో మొదలై వ్యవస్థీకృత దందాగా మారిన భూకుంభకోణం
- మేడ్చల్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, భువనగిరిలో రూ. కోట్ల విలువైన భూదందా
- 15 బృందాలతో సీఐడీ ముమ్మర దర్యాప్తు
- తమ భూమి తమ పేరు మీద ఉందో లేదోనని రైతుల్లో ఆందోళన



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:

తెలంగాణలో భూ రికార్డుల భద్రతపై పెను సంచలనం రేకెత్తించే అంశం వెలుగులోకి వచ్చింది. భూభారతి వెబ్‌సైట్‌లోని ఓ సాంకేతిక లోపాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఆపరేటర్లు, అధికారుల ప్రమేయం లేకుండానే నేరుగా ప్రోగ్రామింగ్‌లోకి చొరబడి విలువైన భూముల హక్కులను మార్చేసి కోట్లాది రూపాయలు సంపాదించినట్లు సీఐడీ దర్యాప్తులో బయటపడింది. ఒక్క కీబోర్డ్ షార్ట్‌కట్ `Ctrl+I` తోనే భూముల యజమానులను మార్చేసే స్థాయిలో ఈ దందా సాగిందని అధికారులు గుర్తించారు.

07



గోల్డెన్ అవర్‌లో ప్రాణం నిలబెట్టడమే పోలీసుల తొలి కర్తవ్యం

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి!

- రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడటంతో పాటు ప్రమాదాలపై శాస్త్రీయ దర్యాప్తులో పోలీసులకు ప్రత్యేక శిక్షణ కీలకం
- సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల ట్రామా లైఫ్ సపోర్ట్, సైంటిఫిక్ క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ పూర్తి
- ప్రమాద స్థల పరిశీలన, ఆధారాల సేకరణ, వాహనాల తనిఖీ, ప్రమాద పునర్నిర్మాణంపై ప్రత్యేక శిక్షణ
- ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎల్ఎస్ఏ చైర్‌పర్సన్ ఇందిరా

02

యోగి ఆదిత్యనాథ్‌కు తీరని లోటు

తల్లి సావిత్రి దేవి కన్నుమూత

మాతృమూర్తిని కోల్పోయిన యోగి కుటుంబానికి దేశవ్యాప్తంగా సంతాపం

ప్రధాని నుంచి సామాన్యుడి వరకు "ఓం శాంతి" అంటూ నివాళులు

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 20, విజన్ ఆంధ్ర: ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తల్లి సావిత్రి దేవి శుక్రవారం కన్నుమూశారు. ఈ విషాద వార్త

02

రేవంత్‌కు బీఆర్ఎస్ భయం పట్టుకుంది

గంటలో 140 సార్లు మా పేర్లు జపం చేశాడు!

- ఇందిరమ్మ జీవిత బీమా సభలో ఆ పథకం గురించి ఒక్క మాట లేదు
- 63 సార్లు కేసీఆర్, 53 సార్లు హరీష్ రావు, 24 సార్లు కేటీఆర్
- రేవంత్ ఒక కోవర్ట్, సబ్‌వర్ట్, పర్వర్ట్
- చంద్రబాబు జలదోపిడీకి సహకరించే కోవర్ట్, వ్యవస్థను భ్రష్టు పట్టించిన సబ్‌వర్ట్, వికృత మనస్తత్వం కలిగిన పర్వర్ట్
- దమ్ముంటే అసెంబ్లీ పెట్టి మైక్ కట్ చేయకుండా ఉండు, దమ్ముంటే సిద్దిపేటలో నా మీద పోటీ చెయ్
- హరీష్ రావు డబుల్ సవాల్



02

యోగి ఆదిత్యనాథ్‌కు తీరని లోటు

దేశవ్యాప్తంగా అభిమానులను, బీజేపీ శ్రేణులను, సాధు సంత్ సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మాతృమూర్తిని కోల్పోయిన యోగి ఆదిత్యనాథ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తమవుతోంది. ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రతి ఒక్కరూ ప్రార్థిస్తున్నారు.

తల్లే ప్రేరణ – తల్లే ఆశీర్వాదం

ఒక తల్లిని కోల్పోవడం అనేది ఏ వ్యక్తికైనా తీరని లోటు. ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా, తల్లి ప్రేమ, తల్లి ఆశీర్వాదం లేని లోటును ఏదీ భర్తీ చేయలేదు. సన్యాసిగా, గోరఖ్‌పూర్ పీఠాధిపతిగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న యోగి ఆదిత్యనాథ్‌కు తల్లి సావిత్రి దేవి ఎల్లప్పుడూ ప్రేరణగా, ఆశీర్వాదంగా నిలిచారు. యోగి ఆదిత్యనాథ్ తన తల్లి పట్ల ఎంతో భక్తి, గౌరవం కలిగి ఉండేవారు. తన బాల్యం, తన సంస్కారాలు, తన జీవిత విలువల గురించి మాట్లాడే ప్రతిసారీ తల్లి ప్రస్తావన తప్పకుండా చేసేవారు. తల్లి ఇచ్చిన సంస్కారం, క్రమశిక్షణే తనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని ఆయన అనేక సందర్భాల్లో చెప్పారు. చిన్న వయసులోనే సన్యాసం స్వీకరించి ఇల్లు వదిలినా, తల్లితో ఆయనకు ఉన్న అనుబంధం ఎప్పుడూ చెక్కుచెదరలేదు. ఎన్నో ఏళ్ల తర్వాత తల్లిని కలిసినప్పుడు ఆయన భావోద్వేగానికి గురైన దృశ్యాలు దేశ ప్రజల హృదయాలను తాకాయి.

దేశవ్యాప్తంగా సంతాపం

సావిత్రి దేవి మృతి వార్త తెలియగానే దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, సాధువులు, సామాన్య ప్రజలు యోగి ఆదిత్యనాథ్‌కు సానుభూతి తెలుపుతున్నారు. సోషల్ మీడియా వేదికగా "ఓం శాంతి" అంటూ నివాళులు అర్పిస్తున్నారు. ఈ కష్ట సమయంలో యోగి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, సావిత్రి దేవి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె పవిత్ర ఆత్మకు సద్గతులు కలగాలని కోరుకుంటున్నాము.

రేవంత్ రెడ్డి అవినీతి లక్ష కోట్లు దాటిపోయింది

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 20, విజన్ ఆంధ్ర:

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో ఊహించని భూకంపం చోటుచేసుకుంది. ఇప్పటివరకు గుసగుసలుగా, మూసిన గదుల్లోనే చర్చ జరుగుతున్న అంశాలు ఇప్పుడు బహిరంగ లేఖ రూపంలో బయటకు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిన్నారెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి లేఖ రాశారు.

ఆ లేఖలో చిన్నారెడ్డి చేసిన ఆరోపణలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ శ్రేణుల్లోనే కాదు, ప్రతిపక్ష పార్టీల్లోనూ ఈ లేఖ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. సోషల్ మీడియాలో ఈ లేఖకు సంబంధించిన అంశాలు వైరల్ అవుతున్నాయి.

లక్ష కోట్లు దాటిన అవినీతి అంటూ సంచలన ఆరోపణ

రేవంత్ రెడ్డి అవినీతి ఎప్పుడో లక్ష కోట్లు దాటిపోయిందని చిన్నారెడ్డి తన లేఖలో ఆరోపించారు. ముఖ్యమంత్రి తన దగ్గర ఉన్న మూడు శాఖలు మొత్తం అవినీతిలో కూరుకుపోయాయని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వంలో ప్రతి పనికి, ప్రతి ఫైలుకు రేటు ఫిక్స్ అయిపోయిందని, సామాన్య ప్రజల నుంచి వ్యాపారుల వరకు అందరూ ఇబ్బందులు పడుతున్నారని చిన్నారెడ్డి లేఖలో రాశారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడు RR టాక్స్ పేరిట దబ్బులు వసూలు చేస్తున్నారని నమ్ముతున్నారని ఆయన అన్నారు.

RR టాక్స్ అనే పదం ఇప్పుడు తెలంగాణలోని ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో చర్చనీయాంశంగా మారిందని, ఈ పేరుతో జరుగుతున్న వసూళ్లపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని చిన్నారెడ్డి తన లేఖలో వివరించారు.

రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్ట్ అంటూ మరో బాంబు

ఈ లేఖలో చిన్నారెడ్డి చేసిన మరో అత్యంత సంచలన ఆరోపణ ఏమిటంటే, రేవంత్ రెడ్డి బీజేపీ కోవర్ట్ అని చెప్పడం. అతని వల్లే బీజేపీకి తెలంగాణలో 8 ఎంపీ సీట్లు వచ్చాయని ఆయన ఆరోపించారు.

బీజేపీకి 8 ఎంపీ సీట్లు రావడానికి కారణమే రేవంత్ రెడ్డి కాంప్రమైజ్ అవ్వడమేనని లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ బలంగా ఉన్న చోట్ల కూడా ఉద్దేశపూర్వకంగా బలహీనంగా వ్యవహరించడం వల్లే బీజేపీకి ఆ సీట్లు దక్కాయని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో బలహీనపరిచి, బీజేపీకి లాభం చేకూర్చే విధంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇది కేవలం తన ఒక్కడి అభిప్రాయం కాదని, పార్టీలోని చాలా మంది సీనియర్ నాయకులు కూడా ఇదే భావనలో ఉన్నారని లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

రేవంత్, పొంగులేటి కలిసి భూదోపిడీ

రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి అడ్డగోలుగా భూములు దోచుకుంటున్నారని చిన్నారెడ్డి మరో తీవ్ర ఆరోపణ చేశారు. స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరూ వేల కోట్ల విలువైన భూములు దోచుకుంటున్నారని లేఖలో రాశారు.

హైదరాబాద్ చుట్టుపక్కల, ఇతర ప్రాంతాల్లో విలువైన ప్రభుత్వ భూములు, పేదల భూములు చేతులు మారుతున్నాయని, దీని వెనుక పీరిద్దరి హస్తం ఉందని చిన్నారెడ్డి ఆరోపించారు. భూముల విషయంలో తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికే లాభం చేకూర్చే విధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల భూములు, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న వారే వాటిని దోచుకుంటే ఇక ప్రజలకు దిక్కెవరని చిన్నారెడ్డి తన లేఖలో ప్రశ్నించారు.

ఒరిజినల్ కాంగ్రెస్ నేతలను బయటకు పంపిస్తున్నారన్న విమర్శ

పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న జీవన్ రెడ్డి లాంటి ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను రేవంత్ రెడ్డి బయటికి పంపిస్తున్నారని చిన్నారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడిన వారికి ఇప్పుడు పార్టీలో స్థానం లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్టీ కోసం త్యాగాలు చేసిన వారిని పక్కన పెట్టి, తనకు అనుకూలంగా ఉండే వారినే ముందుకు తీసుకువస్తున్నారని ఆయన అన్నారు. దీని వల్ల పార్టీలోని పాత నాయకులు, కార్యకర్తలు తీవ్ర నిరాశలో ఉన్నారని లేఖలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పునాది వేసిన వారిని, కష్టకాలంలో పార్టీ జెండా మోసిన వారిని విస్మరిస్తే పార్టీకి భవిష్యత్తు ఉండదని చిన్నారెడ్డి హెచ్చరించారు.

అధిష్టానం జోక్యం చేసుకోకపోతే కాంగ్రెస్ గెలవడం కష్టమే

అధిష్టానం వెంటనే జోక్యం చేసుకోకపోతే తెలంగాణలో ఇక కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టమేనని చిన్నారెడ్డి తన లేఖలో స్పష్టంగా హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

పార్టీని కాపాడుకోవాలంటే ఇప్పుడే నిర్ణయాలు తీసుకోవాలని, లేకపోతే పరిస్థితి చేయి దాటిపోతుందని సోనియా గాంధీని కోరారు. పార్టీ శ్రేణుల్లో నెలకొన్న అసంతృప్తిని అధిష్టానం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర రాజకీయాల్లో దుమారం

రేవంత్ రెడ్డిపై మరో కాంగ్రెస్ నాయకుడు చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు, లేఖ వ్యవహారం ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో పెద్ద దుమారం రేపుతోంది. ఈ లేఖ నిజమేనా, లేఖ వెనుక ఎవరు ఉన్నారు, చిన్నారెడ్డి ఎందుకు ఈ సమయంలోనే లేఖ రాశారు అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ ఆరోపణలపై సీఎం వర్గం, కాంగ్రెస్ అధిష్టానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఇప్పటివరకు ఈ లేఖపై అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. అధిష్టానం ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటుందా, లేక దీనిని పార్టీ వ్యతిరేక చర్యగా పరిగణిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు సీఎం రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో బీజేపీపై విమర్శలు చేస్తూ దూకుడుగా వెళ్తున్న సమయంలో, సొంత పార్టీలోనే ఇలాంటి లేఖ బయటకు రావడం కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ లేఖను అస్త్రంగా చేసుకుని విమర్శలు చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గమనిక: పై ఆరోపణలు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిన్నారెడ్డి సోనియా గాంధీకి రాసిన లేఖలో పేర్కొన్నవిగా చెబుతున్నారు. ఇవి ఆయన వ్యక్తిగత ఆరోపణలు మాత్రమే.

పేరు సవరణ ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, నేను దుగ్గిరాల కామేశ్వరరావు, తండ్రి కొండయ్య, నివాసం: 49-416/2/1, చింతల్, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ. నా కుమారుడి ఆధార్ కార్డులో పొరపాటున DUGGIRALA DEEKSHA అనే పేరు నమోదైంది. అయితే నా కుమారుడి సరైన పేరు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్ ప్రకారం DUGGIRALA DEEKSHENDAR, S/o DUGGIRALA KAMESWARARAO గా ఉంది. కావున ఆధార్ కార్డులోని తప్పు పేరును సరిచేసి, ఇకపై DUGGIRALA DEEKSHENDAR గా పరిగణించవలసిదిగా సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నాను. ఈ రెండు పేర్లు ఒకే వ్యక్తికి సంబంధించినవని ప్రకటిస్తున్నాను.

ఇట్లు,
దుగ్గిరాల కామేశ్వరరావు
చింతల్, హైదరాబాద్.

తేదీ: _____

రేవంత్‌కు బీఆర్ఎస్ భయం పట్టుకుంది

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం జరిగిన సభలో కేవలం గంట ప్రసంగంలోనే రేవంత్ రెడ్డి తమ పేర్లను 140 సార్లు ఉచ్చరించాడని, అంటే ఆయనకు ఎంత భయం పట్టుకున్నదో అర్థమవుతోందని హరీష్ రావు ఎద్దేవా చేశారు.

ఇందిరమ్మ జీవిత బీమా మీద సభ పెట్టి దాని గురించి మాట్లాడకుండా, కేసీఆర్‌ను, కేటీఆర్‌ను, తనను 140 సార్లు తలుచుకున్నాడని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి, ప్రభుత్వ పథకం గురించి చెప్పుకోవడానికి వేదికను వాడుకోకుండా, ప్రతిపక్ష నేతలను తిట్టడానికే గంట సమయాన్ని వృథా చేశాడని విమర్శించారు.

లెక్కతో సహా చెప్పిన హరీష్ రావు

- 63 + 53 + 24 = 140

హరీష్ రావు తన ఆరోపణను కేవలం మాటలతో కాకుండా లెక్కలతో సహా బయటపెట్టారు. గురువారం జరిగిన గంట ప్రసంగంలో రేవంత్ రెడ్డి 63 సార్లు కేసీఆర్ పేరు, 53 సార్లు తన పేరు, 24 సార్లు కేటీఆర్ పేరు తీశాడని వివరించారు.

"ఒక ముఖ్యమంత్రి, ఒక ప్రభుత్వ పథకం గురించి మాట్లాడటానికి సభ పెట్టి, ఆ పథకం గురించి ఒక్క మాట కూడా మాట్లాడకుండా, గంటసేపు మా పేర్లు జపం చేస్తే, దాన్ని ఏమనాలి? ఇది ఆయన భయానికి నిదర్శనం కాదా?" అని హరీష్ రావు ప్రశ్నించారు.

గంటలో 140 సార్లు అంటే, నిమిషానికి రెండు సార్లకు పైగా తమ పేర్లను తలుచుకున్నాడని, అంటే ఆయన మనసులో, మాటలో, ఆలోచనలో అంతా బీఆర్ఎస్ నేతలే నిండిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం పెట్టిన సభను రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌ను తిట్టడానికి వేదికగా మార్చుకున్నాడని, ఇది ముఖ్యమంత్రి స్థాయికి తగదని విమర్శించారు.

ఇందిరమ్మ జీవిత బీమా అంటే ఏమిటి? ఎవరికి లాభం? ఎలా అప్లై చేసుకోవాలి? ఎంత ప్రీమియం ప్రభుత్వం కడుతుంది? ఈ విషయాలన్నీ ప్రజలకు చెప్పాల్సిన సభలో, ఆ విషయాలు ఏవీ చెప్పకుండా, కేవలం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అంటూ కాలక్షేపం చేశాడని హరీష్ రావు అన్నారు.

రేవంత్ ఒక కోవర్ట్, సబ్‌వర్ట్, పర్వర్ట్ - హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు

రేవంత్ రెడ్డి ఒక కోవర్ట్, సబ్‌వర్ట్, పర్వర్ట్ అని హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు జలదోపిడీకి సహకరించే కోవర్ట్, వ్యవస్థను భ్రష్టు పట్టించిన సబ్‌వర్ట్, వికృత మనస్తత్వం కలిగిన పర్వర్ట్ అని ఆయన నిర్వచించారు.

తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జలదోపిడీకి సహకరిస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టి, చంద్రబాబుకు కోవర్ట్‌గా పనిచేస్తున్నాడని ధ్వజమెత్తారు. కృష్ణా, గోదావరి నీటి విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా, రేవంత్ రెడ్డి నోరు మెదపడం లేదని, పైగా ఆంధ్రాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు.

అంతేకాదు, రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించి, పరిపాలనను గాడి తప్పించాడని, అందుకే ఆయన సబ్‌వర్ట్ అని అన్నారు. పోలీసు వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, విద్యా వ్యవస్థ, వైద్య వ్యవస్థ అన్నింటినీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ, వ్యవస్థలను నిర్వీర్యం చేశాడని ఆరోపించారు.

ప్రత్యర్థులను తిట్టడం, వ్యక్తిగత దూషణలు చేయడం, వికృతంగా మాట్లాడటం ఆయన మనస్తత్వానికి నిదర్శనమని, అందుకే పర్వర్ట్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడే భాష ఇలా ఉండకూడదని, ఆయన మాటలు తెలంగాణ సంస్కృతికి, గౌరవానికి భంగం కలిగిస్తున్నాయని అన్నారు.

దమ్ముంటే అసెంబ్లీ పెట్టి మైక్ కట్ చేయకుండా ఉండు!

దమ్ముంటే అసెంబ్లీ పెట్టి మైక్ కట్ చేయకుండా ఉండు రేవంత్ రెడ్డి అని హరీష్ రావు సవాల్ విసిరారు. తెలంగాణకు నువ్వు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు ఆధారాలతో సహా వివరిస్తానని స్పష్టం చేశారు.

అసెంబ్లీలో ప్రతిపక్షం మాట్లాడుతుంటే మైక్ కట్ చేసి, సభను అడ్డుకుంటున్నావని, బయట సభల్లో మాత్రం గంటల తరబడి తమను తిట్టడానికి సమయం తీసుకుంటున్నావని ఎద్దేవా చేశారు.

"నీకు నిజంగా దమ్ముంటే, నిజంగా నిజాయితీ ఉంటే, అసెంబ్లీ సమావేశాలు పెట్టు. మా మైక్ కట్ చేయకు. అప్పుడు తెలంగాణకు నువ్వు చేసిన ద్రోహం ఏమిటో, నీతి విషయంలో, నిధుల విషయంలో, హామీల విషయంలో ఎలా మోసం చేశావో ఆధారాలతో సహా ప్రజల ముందు పెడతా" అని హరీష్ రావు సవాల్ చేశారు.

ప్రజాస్వామ్యంలో అసెంబ్లీ అనేది చర్చల కోసం ఉందని, కానీ రేవంత్ రెడ్డి దాన్ని తన ఏకపక్ష ప్రసంగాల కోసం వాడుకుంటున్నాడని విమర్శించారు. ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా, మైక్ కట్ చేసి, సభను వాయిదా వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు.

దమ్ముంటే నువ్వే సిద్దిపేటలో నా మీద పోటీ చెయ్!

రేవంత్ రెడ్డికి హరీష్ రావు మరో సంచలన సవాల్ కూడా విసిరారు. దమ్ముంటే నువ్వే సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీ తరపున నా మీద పోటీ చెయ్ రేవంత్ రెడ్డి అని అన్నారు.

నిన్ననే సిద్దిపేటకు వెళ్లి కాంగ్రెస్ జెండా ఎగరవేశానని రేవంత్ రెడ్డి చెప్పుకున్న నేపథ్యంలో, హరీష్ రావు ఈ సవాల్ చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

"సిద్దిపేటలో జెండా ఎగరవేయడం కాదు, సిద్దిపేటలో నా మీద పోటీ చేసి గెలిచి చూపించు. అప్పుడు నీ సత్తా ఏమిటో తెలంగాణ ప్రజలకు తెలుస్తుంది. బయట తిరిగి సభల్లో తిట్టడం కాదు, ఎన్నికల్లో తలపడి చూడు" అని హరీష్ రావు సవాల్ విసిరారు.

సిద్దిపేట ప్రజలు ఎప్పుడూ బీఆర్ఎస్‌తోనే ఉన్నారని, తనను అనేక సార్లు భారీ మెజారిటీతో గెలిపించారని, రేవంత్ రెడ్డి ఎన్ని సభలు పెట్టినా సిద్దిపేట ప్రజల గుండెల్లోంచి బీఆర్ఎస్‌ను తొలగించలేరని హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేట అభివృద్ధి, సిద్దిపేట ప్రజలతో తనకున్న అనుబంధం, తన చేసిన పనులే తనకు శ్రీరామరక్ష అని అన్నారు.

రేవంత్ భయం వెనుక కారణం ఏమిటి?

రేవంత్ రెడ్డి ఎందుకు గంటసేపు బీఆర్ఎస్ నేతల పేర్లు జపం చేశాడని, దీని వెనుక ఆయన భయం స్పష్టంగా కనిపిస్తోందని హరీష్ రావు అన్నారు. తన ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమై, ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుండటంతో, ప్రజల దృష్టి మళ్లించడానికే బీఆర్ఎస్ నేతలను తిడుతున్నాడని ఆరోపించారు. ఇందిరమ్మ జీవిత బీమా వంటి పథకాల గురించి మాట్లాడటానికి ఏమీ లేకపోవడంతోనే, కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పేర్లను అడ్డం పెట్టుకుని సభను నడిపించాడని విమర్శించారు. ప్రజలకు చెప్పుకోవడానికి చేసిన పని లేనప్పుడే, ప్రతిపక్షాన్ని తిట్టడం మొదలుపెడతారని అన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం - రేవంత్ ఏం చేస్తాడు?

హరీష్ రావు సవాల్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. సిద్దిపేటలో రేవంత్ రెడ్డి పోటీ చేస్తే, హరీష్ రావు భారీ మెజారిటీతో గెలుస్తారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తారా? లేక మౌనంగా ఉంటారా? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

అసెంబ్లీ సమావేశాలు పెట్టి, మైక్ కట్ చేయకుండా చర్చకు అవకాశం ఇస్తారా? సిద్దిపేటలో పోటీకి సిద్ధమవుతారా? అనే ప్రశ్నలకు రేవంత్ రెడ్డి నుంచి సమాధానం కోసం రాజకీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి.

మొత్తంగా, హరీష్ రావు చేసిన 140 సార్ల లెక్క, కోవర్ట్-సబ్‌వర్ట్-పర్వర్ట్ వ్యాఖ్యలు, అసెంబ్లీ సవాల్, సిద్దిపేట సవాల్‌తో తెలంగాణ రాజకీయం మరోసారి వేడెక్కింది.

గోల్డెన్ అవర్‌లో ప్రాణం నిలబెట్టడమే పోలీసుల తొలి కర్తవ్యం

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 20, విజన్ ఆంధ్ర:

రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడటంతో పాటు, ప్రమాదానికి గల అసలు కారణాలను శాస్త్రీయ ఆధారాలతో గుర్తించి బాధితులకు న్యాయం జరిగేలా చూడటమే లక్ష్యంగా పోలీస్ అధికారులకు రెండు రోజుల ప్రత్యేక శిక్షణ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ తెలిపారు.

మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి రోడ్డు భద్రతలో భాగంగా సేవ్ లైఫ్ ఫౌండేషన్, ఢిల్లీ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ట్రామా లైఫ్ సపోర్ట్ మరియు సైంటిఫిక్ క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి ఇందిరా గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

గోల్డెన్ అవర్‌లో ప్రథమ చికిత్సతో ఎన్నో ప్రాణాలు కాపాడవచ్చు - ఎస్పీ జానకి

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదం జరిగినప్పుడు బాధితుల ప్రాణాలను కాపాడటం, ప్రమాదానికి గల అసలు కారణాలను శాస్త్రీయంగా గుర్తించడం పోలీసుల విధుల్లో అత్యంత కీలకమైన అంశాలని తెలిపారు.

పోలీస్ అధికారులు, సిబ్బందికి అత్యవసర వైద్య సహాయం, సీపీఆర్, రక్తస్రావ నియంత్రణ, ప్రమాద బాధితులను సురక్షితంగా తరలించే విధానాలతో పాటు సైంటిఫిక్ క్రాష్ ఇన్వెస్టిగేషన్‌పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే సేవ్ లైఫ్ ఫౌండేషన్ సహకారంతో ఈ రెండు రోజుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ అవర్)లో బాధితులకు సరైన ప్రథమ చికిత్స అందించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని, అదే విధంగా ప్రమాద స్థలంలో లభించే ఆధారాలను శాస్త్రీయంగా పరిశీలించి, సేకరించడం ద్వారా ప్రమాదానికి గల కారణాలను కచ్చితంగా గుర్తించవచ్చని పేర్కొన్నారు.

రెండవ రోజు సైంటిఫిక్ క్రాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ రెండవ రోజు సేవ్ లైఫ్ ఫౌండేషన్, పుణెకు చెందిన క్రాష్ ఇన్వెస్టిగేషన్ అండ్ ప్రివెన్షన్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ శ్రీ విశాల్ వేకర్ సైంటిఫిక్ క్రాష్ ఇన్వెస్టిగేషన్‌పై ప్రత్యేక శిక్షణ అందించారు.

ఈ శిక్షణలో భాగంగా రోడ్డు ప్రమాదం జరిగిన స్థలాన్ని శాస్త్రీయంగా పరిశీలించే విధానం, ప్రమాద స్థలాన్ని భద్రపరచడం, ప్రమాదానికి సంబంధించిన ఆధారాలను గుర్తించడం, వాటిని మార్కింగ్ చేయడం, ఆధారాల పరిశీలన, ఫోటోగ్రఫీ ద్వారా సంఘటనా స్థలాన్ని డాక్యుమెంట్ చేయడం వంటి అంశాలను వివరించారు.

అలాగే ప్రమాదానికి గురైన వాహనాలను శాస్త్రీయంగా పరిశీలించే విధానం, వాహనాల డ్యామేజ్ ఆధారంగా ప్రమాద తీవ్రతను అంచనా వేయడం, హీట్ డౌన్ మ్యాట్రిక్స్ పరిచయం మరియు ఉదాహరణ కేసుల ద్వారా దాని వినియోగం, గత ప్రమాద కేసుల ఉదాహరణలతో క్రాష్ రీకన్‌స్ట్రక్షన్ (ప్రమాద పునర్నిర్మాణం) విధానాలపై అవగాహన కల్పించారు.

ప్రమాద స్థలంలో లభించే ప్రతి చిన్న ఆధారం కూడా దర్యాప్తులో కీలకంగా మారుతుందని, ఆధారాలను సరైన పద్ధతిలో సేకరించి, శాస్త్రీయంగా విశ్లేషించడం ద్వారా ప్రమాదానికి గల వాస్తవ కారణాలు, వాహనాల కదలికలు, ప్రమాదం జరిగిన పరిస్థితులను స్పష్టంగా గుర్తించవచ్చని వివరించారు.

శాస్త్రీయ ఆధారాలతోనే బాధితులకు న్యాయం - డీఎల్ఎస్ఏ వైర్‌పర్సన్ ఇందిరా

ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి ఇందిరా మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల కేసుల్లో న్యాయం జరిగేలా ప్రమాదానికి సంబంధించిన వాస్తవాలను శాస్త్రీయ ఆధారాలతో నిర్ధారించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించే సమయంలో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా నమోదు చేయాలని, ఆధారాలను సరైన విధానంలో సేకరించి భద్రపరచాలని సూచించారు.

ప్రమాద స్థల ఫోటోగ్రఫీ, వాహనాల పరిశీలన, ఆధారాల గుర్తింపు, వాటి డాక్యుమెంటేషన్ వంటి అంశాల్లో శాస్త్రీయ పద్ధతులను పాటించడం వల్ల దర్యాప్తు నాణ్యత పెరుగుతుందని, న్యాయస్థానాల్లో వాస్తవాలను సమర్థవంతంగా నిరూపించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. పోలీస్ అధికారులు ఇలాంటి శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను విధి నిర్వహణలో అమలు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు.

60 మంది పోలీసులకు శిక్షణ - ఉపయోగకరమని ఫీడ్‌బ్యాక్

రెండు రోజుల శిక్షణలో మొత్తం 60 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మొదటి రోజు ట్రామా లైఫ్ సపోర్ట్‌లో భాగంగా సీపీఆర్, ప్రథమ చికిత్స, రక్తస్రావ నియంత్రణ, ప్రమాద బాధితులను సురక్షితంగా తరలించే విధానాలపై ప్రాక్టికల్ శిక్షణ పొందగా, రెండవ రోజు సైంటిఫిక్ క్రాష్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా ప్రమాద స్థల పరిశీలన, ఆధారాల సేకరణ, వాహనాల తనిఖీ, ప్రమాద పునర్నిర్మాణం వంటి అంశాలపై శిక్షణ పొందారు.

ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉందని, విధి నిర్వహణలో మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని పాల్గొన్న అధికారులు, సిబ్బంది తమ అభిప్రాయాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సేవ్ లైఫ్ ఫౌండేషన్, ఢిల్లీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ శివం, సేవ్ లైఫ్ ఫౌండేషన్ పుణెకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ శ్రీ విశాల్ వేకర్, ప్రాజెక్ట్ అసోసియేట్ మిస్ ఐశ్వర్య పాటిల్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ మేనేజర్ శ్రీ సంతోష్ (చెన్నై), డీఎస్పీలు రమణారెడ్డి, బాలాజీ, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్స్‌పెక్టర్ యజాజుద్దీన్, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గాంధీ నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ మితి రామ్, జడ్చర్ల టౌన్ ఇన్స్‌పెక్టర్ కమలాకర్, ఐటీ

సంపాదకీయం

నగదు బదిలీ పథకాలకు 4 లక్షల కోట్లా

నగదు బదిలీ పథకాలపై 2026-27లో రాష్ట్రాలు రూ.4 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఇది స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 1 శాతంతో సమానం. 2022-23లో ఇది 0.6 శాతంగా ఉంది. అదే సమయంలో రాయితీలపై కూడా రాష్ట్రాలు అధికంగా ఖర్చు చేస్తున్నాయి. ఈశాన్య రాష్ట్రాలు మినహా మిగిలిన రాష్ట్రాల్లో రాయితీలు పెరిగాయి. 2018-19లో రాష్ట్రాల రెవెన్యూ వసూళ్లలో 16% రాయితీలపై ఖర్చు చేసేవారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి వచ్చేసరికి ఇది 21 శాతానికి చేరింది' అని 'పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్' వెల్లడించింది. 2026-27కు సంబంధించి రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై ఆ సంస్థ వెల్లడించిన నివేదికలో ఈ విషయాలు ఉన్నాయి. అందులోని ముఖ్యాంశాలు ఇవి.. 2022-23లో ఆంధ్రప్రదేశ్ తన మొత్తం రెవెన్యూలో 20% నగదు బదిలీ పథకాలకే వెచ్చించింది. ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్ కూడా ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ముందున్నాయి. సబ్సిడీలు, నగదు బదిలీ పథకాలపై ఎక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లు ముందున్నాయి. నగదు బదిలీ పథకాలను మహిళలు, రైతులు, యువత, దివ్యాంగులకు అమలు చేస్తున్నారు. సామాజిక భద్రత పెన్షన్ల రూపంలోనూ చెల్లిస్తున్నారు. పీఎం కిసాన్ నిధులతో పాటు రైతులకు అదనంగా నిధులు చెల్లిస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. నగదు బదిలీ పథకాలకు ఈ నివేదికలో చెప్పిన మొత్తం కన్నా ఇంకా ఎక్కువే ఖర్చు చేస్తున్నారని ఆ నివేదిక పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ సహా మరికొన్ని రాష్ట్రాలు నగదు బదిలీ పథకాలపై 2026-27లో రెవెన్యూ రాబడిలో 10 శాతానికి మించి ఖర్చు చేయనున్నాయి. దేశంలో 14 రాష్ట్రాలు నగదు బదిలీ పథకంపై ఖర్చు చేస్తున్న మొత్తంలో నాలుగింట మూడొంతులు సామాజిక భద్రత పెన్షన్లకే వెచ్చిస్తున్నాయిఈ ఆర్థిక ఏడాదిలో నగదు బదిలీ పథకాల కోసం రెవెన్యూ వ్యయంలో అత్యధిక వాటా కేటాయించిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలిచాయి. తెలంగాణ రెండో స్థానంలో, ఏపీ నాలుగో స్థానంలో ఉంది. రైతులు, పింఛనుదారుల కోసం కలిపి తెలంగాణ ప్రభుత్వం రూ.32,629 కోట్లు కేటాయించగా.. ఏపీ రూ.33,943 కోట్లు బడ్జెట్‌లో ప్రతిపాదించింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాలు ఈ తరహా పథకాల కోసం సుమారు రూ.4 లక్షల కోట్లు కేటాయించాయి. అయితే నగదు బదిలీలపై పెరుగుతున్న వ్యయం ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై భారంగా మారుతోందని 16వ ఆర్థిక సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.సంక్షేమ పథకాల కింద ప్రజలకు నేరుగా నగదు బదిలీ చేసే విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దేశంలోనే టాప్‌లో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రాలు తమ రెవెన్యూ వ్యయంలో నగదు బదిలీ పథకాల కోసం కేటాయించిన నిధుల వాటా ఆధారంగా రూపొందించిన నివేదికలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 15 శాతం కేటాయింపులతో జార్ఖండ్ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉండగా.. 14 శాతంతో తెలంగాణ, పశ్చిమ బెంగాల్ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఇక 13 శాతం కేటాయింపులతో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానంలో నిలిచింది.2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన 128 నగదు బదిలీ పథకాల కోసం రూ.32,629 కోట్లు కేటాయించింది. ఈ మొత్తం రాష్ట్ర రెవెన్యూ రాబడుల్లో 14 శాతానికి సమానం. మరోవైపు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదే తరహా పథకాల కోసం రూ.33,943 కోట్లు కేటాయించింది. ఇది ఆ రాష్ట్ర రెవెన్యూ రాబడుల్లో 13 శాతంగా ఉంది. తెలంగాణ కేటాయింపుల్లో రైతుల కోసం రూ.18 వేల కోట్లు.. సామాజిక భద్రతా పింఛన్ల కోసం రూ.14,629 కోట్లు ఉన్నాయి. ఏపీలో సామాజిక భద్రతా పింఛన్లకు రూ.27,343 కోట్లు.. రైతులకు ఆర్థిక సాయం అందించే పథకాల కోసం రూ.6,600 కోట్లు కేటాయించారు.నగదు బదిలీ పథకాల కోసం అత్యధికంగా పశ్చిమ బెంగాల్ రూ.47,542 కోట్లు కేటాయించింది. ఆ తర్వాత కర్ణాటక రూ.40,392 కోట్లు, మహారాష్ట్ర రూ.38,549 కోట్లతో ఉన్నాయి. మధ్యప్రదేశ్ రూ.32,059 కోట్లు, తమిళనాడు రూ.19,036 కోట్లు కేటాయించాయి. రెవెన్యూ వ్యయంలో నగదు బదిలీ పథకాలకు కేటాయించిన వాటా రాష్ట్రాలవారీగా చూస్తే.. జార్ఖండ్ 15 శాతం, తెలంగాణ 14 శాతం, పశ్చిమ బెంగాల్ 14 శాతం, ఆంధ్రప్రదేశ్ 13 శాతం, కర్ణాటక 12 శాతం, మధ్యప్రదేశ్ 10 శాతం, మహారాష్ట్ర 6 శాతంగా ఉన్నాయి.ఈ నగదు బదిలీ పథకాల పరిధిలో మహిళలు, రైతులు, యువతతోపాటు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు అందించే సామాజిక భద్రతా పింఛన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఈ తరహా పథకాల కోసం రాష్ట్రాలు కలిపి సుమారు రూ.4 లక్షల కోట్లు కేటాయించడం గమనార్హం.

నవంబర్ 22న స్వేరో పండుగకు తరలిరండి

స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

స్వేరో ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్ మంద శ్యామ్ పిలుపు

హనుమకొండ జిల్లా ప్రతినిది నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నవంబర్ 22వ తేదీన స్వేరో ఆత్మీయ సమ్మేళనం -- స్వేరో పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యక్రమ కన్వీనర్ మంద శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఒక విద్యార్థికి మంచి విద్య అందిస్తే ఒక కుటుంబం మారుతుంది. ఒక తరం విద్యావంతమైతే సమాజం మారుతుంది"లిలి అనే లక్ష్యంతో స్వేరోస్ ముందుకు సాగుతున్నారని తెలిపారు.స్వేరోస్ ప్రధాన ఎజెండా అయిన లిలిఅక్షరం ఆర్థికం ఆరోగ్యం ఆత్మగౌరవం అనే నాలుగు అంశాల ఆధారంగా సమాజంలో విద్యా చైతన్యం, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య అవగాహన, ఆత్మగౌరవ భావనలను పెంపొందించడమే స్వేరోస్ ఆశయమని పేర్కొన్నారు.గతంలో స్వేరోస్ ఉద్యమంలో భాగస్వాములైన పాత స్వేరోలు, ప్రస్తుతం వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న స్వేరో నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సమ్మేళనం ద్వారా విద్య ప్రాధాన్యతను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు సామాజిక చైతన్యాన్ని బలోపేతం చేయడం, ఆత్మగౌరవం, క్రమశిక్షణ, సమానత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ముఖ్యంగా బాలికలకు సమాన అవకాశాలు కల్పించి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించడం తమ లక్ష్యమని వివరించారు.కేవలం విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థాయికి



చేరుకోవచ్చని, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాలను సాధించవచ్చనిలిలి ఆయన పేర్కొన్నారు.డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆక్స్ఫర్డ్ డిక్షనరీలోకి స్వేరో స్ పేరు వెళ్లే విధంగా ఉన్నతమైన కార్యక్రమాలు చేశారు కావున ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పాత స్వేరోలు, కొత్త స్వేరో నాయకులు, స్వేరో అభిమానులు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు, విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సమేతంగా నవంబర్ 22న హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మంద శ్యామ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొల్లె మధుకర్, స్వేరో నాయకులు మారపల్లి మనోజ్, స్వేరోస్ జిల్లా నాయకులు చాతల్లా వేణుగోపాల్, రాజేశ్వరి సోషల్ మీడియా ఇన్‌చార్జి తెల్లూరి సురేష్, మాజీ భద్రాద్రి జోనల్ అధ్యక్షులు ఒంటెరు చక్రి, క్విట్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోకిల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.మన ఐక్యతను చాటుదాం -- మన విద్యా ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం -- భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిద్దాం.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తు

ప్రభుత్వ ఉద్యోగ సాధనకు గ్రంథాలయాలే వేదిక

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

విద్యార్థుల భవిష్యత్తుకు గ్రంథాలయాలు ఎంతో కీలకం -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో నవంబర్ 20 (విజన్ఆంధ్ర)గ్రంథాలయ మౌలిక వసతుల అభివృద్ధికి రూ.12 లక్షలు మంజూరుకామారెడ్డి, నవంబర్ 20: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖాళీల భర్తీకి క్రమం తప్పకుండా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తోందని, ఇప్పటికే పలు నోటిఫికేషన్ల ద్వారా ఖాళీలను భర్తీ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉన్న ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. యువత డిజిటల్ వినోదానికి దూరంగా ఉండి, ఆ సమయాన్ని చదువుకు కేటాయించాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో, ప్రతి మండలంలో గ్రంథాలయాలు ఎంతో ముఖ్యమైనవని, విద్యార్థుల భవిష్యత్తుకు అవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి గ్రంథాలయ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ చురుకుగా పనిచేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. గ్రంథాలయంలో స్థల కొరతను అగమించి అదనపు మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ నిధుల నుంచి రూ.12 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం గ్రంథాలయానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు వస్తున్నారని, 24 గంటల పాటు గ్రంథాలయ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నందున అదనపు మౌలిక వసతుల అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూడా గ్రంథాలయాల అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, గ్రూప్-1, గ్రూప్-2 వంటి పోటీ పరీక్షల్లో విజయం సాధించి సమాజానికి సేవ చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సమర్పిస్తే తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, అదనపు కలెక్టర్ గిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ చౌదరి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి విద్యార్థినిపై కుక్క దాడి ఘటనపై స్పందించిన 24వ వార్డు కౌన్సిలర్ సల్వాది దిలీప్ కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) మహబూబాబాద్ మున్సిపాలిటీ 24 వ వార్డు కౌన్సిలర్ సల్వాది దిలీప్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నాను.ఇటీవల ఒక చిన్నారి విద్యార్థినిపై కుక్క దాడి చేసిన ఘటనను కొందరు వాస్తవాలు తెలుసుకోకుండా నా పరిధిలో జరిగినట్లుగా చిత్రీకరిస్తూ, నాపై తప్పుడు ప్రచారం చేయడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు.ముందుగా ఒక విషయాన్ని స్పష్టం చేయదలుచుకున్నాను. ఈ కుక్క దాడి ఘటన 24వ వార్డులో జరగలేదు. 26వ వార్డు పరిధిలోని కేంద్ర విద్యాలయం స్కూల్ నుంచి బ్యాంక్ కాలనీ మధ్యలో, చిత్రలహరి స్కూల్ నుంచి ఇంటికి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన జరిగింది. అయినప్పటికీ కొందరు ఈ ఘటనను నా వార్డులో జరిగినట్లుగా చిత్రీకరించి నాపై ఆరోపణలు చేయడం బాధాకరం.మీడియా మిత్రులంటే నాకు ఎంతో గౌరవం, అభిమానం. మీరు సమాజంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తూ, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే వ్యక్తులు. ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ అభివృద్ధికి మీ వంతు కృషి చేస్తున్నారు. మిమ్మల్ని నేను ఎప్పుడూ మా కుటుంబ సభ్యులుగానే భావిస్తాను. ఒక వార్త వల్ల ఒక వ్యక్తి ప్రతిష్ఠతో పాటు వారి కుటుంబ సభ్యుల మనోభావాలు కూడా ప్రభావితమవుతాయి. అందుకే నిజానిజాలు తెలుసుకొని వార్తలు ప్రసారం చేయాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను రాజకీయాలకు, ఆరోపణలకు అతీతంగా ఒక చిన్నారి విద్యార్థిని భద్రత నాకు ముఖ్యం. ఈ ఘటన తెలిసిన వెంటనే నేను స్పందించి మున్సిపల్ కమిషనర్ కి, మున్సిపల్ చైర్మన్ కి, సంబంధిత ఇన్‌స్పెక్టర్ కి, మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.దీంతో రేపు ఉదయం 5:30 గంటలకు ఆ ప్రాంతంలో కుక్కలను పట్టుకునేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది. అదే సమయంలో మూగజీవాలకు ఎలాంటి హాని కలగకుండా వాటిని సురక్షితమైన ప్రదేశాలకు తరలించాలని కూడా స్పష్టంగా సూచించడం జరిగింది.అంతేకాకుండా, ఈరోజు చిన్నారి చదువుతున్న కృష్ణవేణి హైస్కూల్‌కు వెళ్లి నాలుగో తరగతి చదువుతున్న ఆ విద్యార్థినిని స్వయంగా కలిసి సంఘటన వివరాలను తెలుసుకున్నాను. ఆ చిన్నారికి ధైర్యం చెబుతూ, "నువ్వు భయపడకు అమ్మా, నీకు మేమున్నాం. నీకు ఎలాంటి సహాయం కావాలన్నా అండగా ఉంటాం" అని భరోసా ఇచ్చాను. సాయంత్రం సమయంలో వారి తల్లిదండ్రులను కూడా కలిసి మాట్లాడతానని తెలియజేశారూ నా ఉద్దేశం ఒక్కటే -- ప్రజలకు సేవ చేయడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం.ఒక చిన్నారి ప్రమాదానికి గురైనప్పుడు రాజకీయాలు చేయడం కాదు, ఆ చిన్నారికి అండగా నిలబడటం మనందరి బాధ్యత. సంఘటన ఎక్కడ జరిగినా, బాధితులకు సహాయం చేయడానికి నేను ఎప్పుడూ ముందుంటాను.కానీ అదే సమయంలో నిజానిజాలు తెలుసుకోకుండా నాపై తప్పుడు వార్తలు వ్రాయించడం ప్రచారం చేయడం, నా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరించడం సరికాదు.
నేను ప్రచారం కోసం పనిచేసే వ్యక్తిని కాదు.. ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధిని అని అన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరి ని ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి కి ఐనవోలు మండలం పున్నెల క్రాస్ వద్ద వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు , రాష్ట్ర టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు , వరంగల్ డీసీసీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ,మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -డాక్టర్ కృష్ణారావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)హనుమకొండ జిల్లాలో 22 నవంబర్ 2026, ఆదివారం నిర్వహించనున్న సబ్ నేషనల్ ఇమ్యూనైజేషన్ డే (పల్స్ పోలియో) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలతో పోలియో వ్యాక్సిన్, పోస్టర్లు, బ్యానర్లు, స్టేషనరీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేర వేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం ప్రాముఖ్యతను వివరిస్తూ, జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా క్షేత్ర స్థాయి సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో పోలియోనిర్మూలనే లక్ష్యంగా ఈ నెల 22న హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి, హను మకొండ జిల్లాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఆదివారం జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో 0-5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని...నవంబర్ 23, 24 తేదీల్లో బూత్‌లకు రాని, పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి, మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు హనుమకొండ జిల్లాలో మొత్తం 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు 84,654 మంది ఉన్నట్లు అంచనా వేయగా, వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 496 పల్స్ పోలియో బూత్‌లు, 12 ట్రాన్సిట్ బూత్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమాన్ని 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్, 1 పి పి పి యూనిట్ ద్వారా నిర్వహించనున్నారు.

ఎన్ఐటీ వరంగల్ అండ్ కిట్స్ వరంగల్ మధ్య అవగాహన ఒప్పందం



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్ఐటీ) మరియు కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్) మధ్య విద్యా మరియు పరిశోధన సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా, రెండు సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యు) నవంబర్ 19, 2026న అధికారికంగా పునరుద్ధరించబడింది.ఈ ఒప్పందం సంతకాల కార్యక్రమంలో డైరెక్టర్, ఎన్ఐటీ వరంగల్, ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ, ఈ పునరుద్ధరించబడిన అవగాహన ఒప్పందం యొక్క ప్రధాన లక్ష్యాలు: పరస్పర ఆసక్తి ఉన్న విభాగాలలో విద్యా మరియు పరిశోధన సహకారం, ఉన్నత విద్యార్హతలను సాధించేందుకు అవసరమైన విద్యాపరమైన పరస్పర చర్యలు మరియు సంస్థాగత మద్దతు. విద్యా మరియు శాస్త్రీయ సమాచార మార్పిడి, విద్యార్థులు మరియు అధ్యాపకుల మార్పిడి (ఎక్స్చేంజ్) కార్యక్రమాలు, ఈ సందర్భంగా ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ, రెండు సంస్థల ప్రయోజనాల కోసం ఉమ్మడిగా సదస్సులు (కాన్ఫరెన్సులు), ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు (ఎఫ్ డి పి), పరిశోధన ప్రాజెక్టులు, బోధనేతర సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు మరియు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను నిర్వహించడంలో పరస్పర సహకారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, ఎన్ఐటీ వరంగల్‌తో గతంలో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ద్వారా కిట్స్ అధ్యాపకులు మరియు విద్యార్థులు సాధించిన విజయాలను వివరించారు. ఉమ్మడి మరియు అంతర్-విభాగ (ఇంటర్-డిసిప్లినరీ) పరిశోధనల ఫలితంగా ఎస్ ఈ ఆర్ బి, సి ఎ ఆర్ ఎస్, ఎస్ ఈ ఆర్ బి-టి ఎ ఆర్ ఇ మరియు ఐఐటి గౌహతి టెక్నాలజీ ఇన్నోవేషన్ ఁ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ వంటి వివిధ ప్రభుత్వ సంస్థల నుండి ?88.71 లక్షల పరిశోధన నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే, ప్రతిష్టాత్మక జర్నల్స్‌లో 23 ఉమ్మడి పరిశోధన పత్రాలు ప్రచురితమయ్యాయని పేర్కొన్నారు.ఈ ఎం.ఓ. యు ఒప్పందం సంతకాల కార్యక్రమంలో ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి (డైరెక్టర్, ఎన్ఐటీ వరంగల్), ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి (ప్రిన్సిపాల్, కిట్స్ వరంగల్), ప్రొఫెసర్ ఎం. వీరారెడ్డి (ప్రొఫెసర్ ఇన్‌ఛార్జ్, ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్), ప్రొఫెసర్ ఎస్. నరసింహారెడ్డి (డీన్, అకడమిక్ అఫైర్స్, కిట్స్ వరంగల్), మరియు డాక్టర్ జి. సునీల్ కుమార్ (ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్, ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్, కిట్స్ వరంగల్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి.ఁ కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి గారు మరియు అదనపు కార్యదర్శి ఁ హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎన్ఐటీ వరంగల్ వారితో ఎం.ఓ.యూ కుదుర్చుకున్ననందు కు గాను ప్రిన్సిపల్ ని, కిట్స్ వరంగల్ ఐ ఐ ఐ సి అధ్యాపకులను అభినందించారు.

మహబూబాబాద్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల సైడ్ డ్రైనేజ్ కాలువలు నిరుపయోగం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డు విలీన శనిగాపురం గ్రామంలో సైడ్ డ్రైనేజీ కాలువలు జెసిపితో మట్టిని తీసి అలాగే వదిలిపెట్టిన కాంట్రాక్టర్ డ్రైనేజ్ కాలువ పనులను పట్టించుకోని మున్సిపాలిటీ డి ఈ ఏ ఈ వర్క్ ఇన్స్పెక్టర్ అని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు రామ్ శెట్టి మొగిలి అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ సిబ్బంది సైడ్ డ్రైనేజ్ కాలును జెసిపి తో తీసి అలాగే ఉంచడం వలన అక్కడ దోమలు ఈగలు పాములు ఉండి అవి కుట్టడం వలన చిన్నపిల్లలు కు ప్రజలు కు విష జ్వరాలు వస్తున్నాయని భయభ్రాంతులు ఏర్పడే పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. ముఖ్యంగా వయోవృద్ధులు వాళ్ళ ఇండ్లలో పోవడానికి మెట్లు తీసేయడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఇళ్లకు పోవాలంటే డ్రైనేజ్ కట్టకపోవడం వలన వారు తమ ఇళ్

'నషా ముక్త్ భారత్ అభియాన్' ప్రచార రథాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) స్థానిక ఆదిలాబాద్ బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ 'మిషన్ స్పందన్' అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచార రథాన్ని ప్రారంభించారు. వ్యసన రహిత సమాజ నిర్మాణం "నషా ముక్త్ తెలంగాణ" లక్ష్యంగా ప్రజల్లో విస్తృత చైతన్యం కల్పించేందుకు ఈ ప్రచార రథాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు దురలవాట్లు యువత భవిష్యత్తును, కుటుంబ వ్యవస్థను నాశనం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యసన రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రభుత్వ విభాగాలు సంయుక్తంగా చేపడుతున్న ఈ ప్రచార కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి, బీకే రేవతి, పుష్ప, గీత, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

అంకుశాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన రూరల్ ఎస్పై సంధ్యారాణి గ్రామ అభివృద్ధి, శాంతిభద్రతలపై గ్రామ పెద్దలతో చర్చ



కాగజ్‌నగర్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండలంలోని అంకుశాపూర్ గ్రామపంచాయతీని కాగజ్‌నగర్ రూరల్ ఎస్పై జి. సంధ్యారాణి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామంలో ఏవైనా సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు గుర్తించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు గ్రామ పెద్దలు, యువత, ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు గ్రామంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత, సామాజిక బాధ్యత వంటి అంశాలపై గ్రామ పెద్దలతో చర్చించారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు కొనసాగినప్పుడే గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత, గ్రామ పెద్దలు వినోద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ప్రతి ఒక్కరికీ మంచి స్నేహితుడు పుస్తక పఠనంతో విజ్ఞానం, ఆలోచనా శక్తి పెరుగుతుంది: కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్దే అనిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకం ప్రతి ఒక్కరికీ మంచి స్నేహితుడని, పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి పెంపొందుతాయని అన్నారు. పుస్తక పఠనం ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన స్ఫూర్తిని అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగానే కాకుండా విజ్ఞానాన్ని పంచే స్ఫూర్తి కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షల అధ్యయన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రమశిక్షణతో పట్టుదలగా చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని యువతకు సూచించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, నాయకులు అరిగెల నాగేశ్వరరావు, విశ్వప్రసాద్ రావు, కౌన్సిలర్లు బాలేష్ గౌడ్, జావిద్, భాగ్యలక్ష్మి, గ్రంథాలయ కార్యదర్శి శారద జ్యోతి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్

ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది -- డా. నరేష్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని శాంతాపూర్, కోలారి గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ గారులి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాంతాపూర్ గ్రామానికి చెందిన లగాడే ఈశ్వర్ కు రూ.60,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అలాగే కోలారి గ్రామానికి చెందిన ముండే నందకిషోర్ కు రూ.60,000/- విలువైన చెక్కులను అందించారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూపేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రజా ంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ వినియోగానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, రైతులకు రైతు భరోసా, అర్హులైన వారికి ఆసరా పింఛన్లు వంటి ప్రజోపయోగ కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని వివరించారు.ప్రజల ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని లిడా. నరేష్ జాదవ్ తెలిపారు.ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటూ, ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గుడిహత్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లితొడసం దౌలత్ రావులి, శాంతాపూర్ సర్పంచ్ లిసబ్లే పత్తు సింగ్‌లి, ఉప సర్పంచ్ లికరాడ్ రవిలి,మండల ఉపధ్యక్షులు లిమొయితే మారుతీలి, లిదుబ్భాక నరేష్‌లి, సూర్యగూడ సర్పంచ్ లిరహీంలి, ఉమ్రి సర్పంచ్ లిభరత్‌లి, మండల మైనార్టీ అధ్యక్షులు లిసమీర్ ఖాన్‌లి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లినాగ్ నాథ్ అప్పలి, కోలారి మాజీ సర్పంచ్ బాలాజీ పటేల్‌లి,ఆడే జైపాల్, బోరిగాం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి,బ్రహ్మానంద్, కాగ్నే రామ్ కిషన్, శ్యామ్, యోగి, మరియు మండల పిఏసి మెంబర్స్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించాలి - జన జాగృతి సేన వినతి

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :20(విజన్ ఆంధ్ర)సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యులను వెంటనే నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతూ జన జాగృతి సేన ఆధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ 500 పడకల సామర్థ్యం కలిగిన సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులను గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని తెలిపారు.దూర ప్రాంతాలకు వెళ్లలేని పేద, మధ్యతరగతి రోగులు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలోనే సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి



వస్తే జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో బేగరి కరుణాకర్, జన జాగృతి సేన కార్యదర్శి చింతల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్ బస్టాండ్ టెండర్ త్వరగా జారీ చేయాలి

ఆర్టీసీ ఎండీకి వినతిపత్రం అందజేసిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అదిత



సిర్పూర్ (టి), నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): సిర్పూర్ మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అదిత కోరారు. ఇటీవల టీజీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అనిల్ కుమార్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిర్పూర్ బస్టాండ్ నిర్మాణ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం లేకపోవడంతో ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రయాణికులకు సరైన వసతి, తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సిర్పూర్ ప్రాంతం నుంచి ప్రతిరోజూ వివిధ గ్రామాలకు, పట్టణాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. బస్టాండ్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు. ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉన్న బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్టీసీ ఎండీని కోరారు. దీనిపై డాక్టర్ అనిల్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు అదిత తెలిపారు. బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సిర్పూర్ ప్రజల చిరకాల స్వప్నమైన బస్టాండ్ నిర్మాణం త్వరలో కార్యరూపం దాల్చాలని ఆమె ఆకాంక్షించారు.

మెడికల్ కళాశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలి -డీఎంఈని కలిసేందుకు అవకాశం ఇవ్వకపోవడంతో మీటింగ్ హాల్ తలుపుకు వినతిపత్రం అంటించి నిరసన

ఆసిఫాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కళాశాల సమస్యలపై విచారణ చేపట్టేందుకు హైదరాబాద్ నుంచి వచ్చిన వైద్య విద్య సంచాలకుడు (డీఎంఈ)ను కలిసేందుకు ప్రజా సంఘాల నాయకులు ప్రయత్నించారు. అయితే డీఎంఈని కలిసేందుకు సమయం కేటాయించకుండా జాప్యం చేయడంతో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో డీఎంఈ సమావేశం నిర్వహిస్తున్న మీటింగ్ హాల్ తలుపుకు వినతిపత్రాన్ని అంటించి నిరసన తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గత ఐదు రోజులుగా విద్యార్థులు వివిధ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నారని నాయకులు తెలిపారు. మారుమూల ప్రాంతమైన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరైనప్పటికీ, విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాకపోవడం విచారకరమన్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా కళాశాలలో సమస్యలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా హాస్టల్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో విద్యార్థులు అద్దె గదుల్లో ఇరుకైన పరిస్థితుల్లో నివసించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరైన వసతి సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. కళాశాలలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యాబోధనపై ప్రభావం



పడుతోందని పేర్కొన్నారు. అవసరమైన అధ్యాపకులను వెంటనే నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. హాస్టల్ నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తిస్థాయిలో వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీఎంఈకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, టాగ్స్ జిల్లా అధ్యక్షురాలు కోరంగి మాలశ్రీ, ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోడిసెల కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పద్మ, కేవీపీఎస్ జిల్లా నాయకుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20:(విజన్ ఆంధ్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పంచాయతీ కార్యదర్శులు కౌంటర్ ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా కుటుంబ సభ్యుల నుండి దరఖాస్తులు స్వీకరించి వివరాలను ఆన్ లైన్ లో ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుల స్వీకరణకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భీమా చేసుకునే వ్యక్తి వివరాలు, సంతకం, నామిని వివరాలతో కూడిన దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. కేవలం రేషన్ కార్డు నెంబరు ఉంటే సరిపోతుందని, ప్రతి కౌంటర్ వద్ద రిజిస్టర్లలో వారి వివరాలను నమోదు చేయాలని, ఫోన్ లో యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత సంబంధిత



కుటుంబ సభ్యుల చరవాణికి సందేశం అందుతుందని తెలిపారు. మున్సిపాలిటీలలో, గ్రామపంచాయతీలలో కౌంటర్ల ఏర్పాటు వివరాలను టామ్ టామ్ ద్వారా తెలియపరచాలని, ప్రజా ప్రతినిధులను కార్యక్రమానికి ఆహ్వానించాలని, గోడ ప్రతులు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు నమోదు చేసిన వివరాల నివేదికను సమర్పించాలని, యాప్ లో నమోదు చేసే సమయంలో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోత్య తండా లో చేయూత పింఛన్ల పంపిణీ



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్20(విజన్ ఆంధ్ర) ;-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని మోత్య తండా గ్రామంలో చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా నరేష్ అధ్వర్యంలో నూతనంగా చేయూత పెన్షన్స్ పంపిణి మరియు ప్రొసీడింగ్ పత్రములు అందజేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పెన్షన్స్ మంజూరు చేయడం జరుగుతుంది. అధ్వర్యంలో మోత్య తండా గ్రామానికి 18 పెన్షన్స్ మంజూరు కావడం జరిగింది అని వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళ తదితరుల పెన్షన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని గుర్తించారు ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు మంజూరు చేసి ప్రజా ప్రభుత్వం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అంబేద్కర్ గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు బానోతు రవి బానోత్ జ్యోతి భట్టు సుమన్ దారావత్ మంగు రామావత్ తారమ్మ గ్రామస్తులు మహిళా సంఘాలు యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు

కాగజ్‌నగర్‌లో మొబైల్ డీటీఆర్ ట్రాలీ ప్రారంభం ట్రాన్స్‌ఫార్మర్ విఫలమైతే తక్షణమే విద్యుత్ పునరుద్ధరణ



కాగజ్‌నగర్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): కాగజ్ నగర్ పట్టణ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా కాగజ్‌నగర్‌లో 160 కేవీఏ సామర్థ్యం కలిగిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ (డీటీఆర్) ట్రాలీని ప్రారంభించారు. టీజీఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) టి. మధుసూధన్, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) మోహన్ రావుతో కలిసి ఈ ట్రాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మధుసూధన్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఎక్కడైనా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు అకస్మాత్తుగా పనిచేయకపోతే మొబైల్ డీటీఆర్ ట్రాలీ ద్వారా తాత్కాలికంగా వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు పూర్తయ్యే వరకు వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఈ ఏర్పాటు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో ఈ ట్రాలీ ద్వారా విద్యుత్ శాఖ సిబ్బంది వేగంగా స్పందించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాల కారణంగా ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించేందుకు ఈ సదుపాయం దోహదపడుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (ప్రాజెక్ట్స్) ప్రభావతి, ఎస్ఈ (ఆపరేషన్స్) ఉత్తమ్ జాడే, డీఈలు సి. నాగరాజు, వీరేశ్, ఈఈ (సివిల్) శ్రీనివాస్, ఏడీఈ (ఆపరేషన్స్) ఇర్ఫాన్ అహ్మద్, ఏఈ (ఆపరేషన్స్) కమలాకర్ తదితర అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నంగునూరు పాలమాకుల కొనుగోలు వరి ధాన్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి20 నవంబర్ (విజన్ ఆంధ్ర)సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల నంగునూరు మండలం పాలమాకుల గ్రామ వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగాకొనసాగుతుందని, కొనుగోలు కేంద్రం లో తేమ శాతం రాగానే లోడ్ చెయ్యాలనిసూచించారు. మిల్లర్ సైడ్ నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ధాన్యం తూకం లో ఎలాంటి పొరపాట్లు తావివ్వకుండా కొనుగోలు జరపాలని, సెంటర్లో గన్ని బ్యాగ్ లు, సుతిల్ ధారాలు, వేయింగ్ మిషన్స్, తాగునీటి వసతి ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సెంటర్ అధికారులను ఆదేశించారు రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొని, సన్న ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న బోనస్ సైతం పొందాలని సూచించారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో, సెంటర్ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

వరల్డ్ సెయిలింగ్ ఇంపాక్ట్ అవార్డు గెలుచుకున్న యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్



హైదరాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : 2026 వరల్డ్ సెయిలింగ్ 11వ అవర్ రేసింగ్ ఇంపాక్ట్ అవార్డును యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(వైసీహెచ్) గెలుచుకుందని వైసీహెచ్ అధ్యక్షుడు, హై పర్ఫార్మెన్స్ డైరెక్టర్ సుహీమ్ షేక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చైనాలోని కింగ్డావోలో జరిగిన వరల్డ్ సెయిలింగ్ అవార్డుల కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు చెప్పారు. ఈ అవార్డు గెలుచుకున్న తొలి భారతీయ సంస్థగా వైసీహెచ్ నిలిచిందన్నారు. 2009లో హుస్సేన్ సాగర్‌పై స్థాపించిన ఈ సంస్థ ఇప్పటివరకు 3 వేల మందికి పైగా పేద పిల్లలకు ఉచిత సెయిలింగ్ శిక్షణ అందించిందని తెలిపారు. వీరు 332 జాతీయ పతకాలు, 97 జాతీయ ఛాంపియన్‌షిప్‌లు, 19 దేశాల్లో 29 అంతర్జాతీయ పతకాలు సాధించినట్లు చెప్పారు. 32 మంది నావికాదళ, సైనిక వృత్తుల్లో చేరగా, ఐదుగురు అధికారులు అయ్యారని తెలిపారు. ఈ గుర్తింపు పిల్లలు, కోచ్‌లు, మద్దతుదారుల సమష్టి విజయమని పేర్కొన్నారు. వరల్డ్ సెయిలింగ్ డెవలప్‌మెంట్ ఫోరమ్‌లో ప్రధాన వక్తగా పాల్గొన్నట్లు చెప్పారు.

డ్రగ్స్,గంజాయికి యువత దూరంగా ఉండాలి

మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
షాద్ నగర్ పట్టణ సీఐ సీతారాం
సైబర్ నేరాలు,డ్రగ్స్,గంజాయిపై విద్యార్థులకు అవగాహన సదస్సు
సోషల్ మీడియా మోజులో పడొద్దు.
తెలియని లింకులు క్లిక్ చేస్తే ఖాతాలు ఖాళీ..
విద్యార్థులకు పోలీసుల హెచ్చరిక



షాద్ నగర్, నవంబర్ 20(విజన్ ఆంధ్ర):షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 'డ్రగ్స్, గంజాయి మహమ్మారిని తరిమికొడదాం'అనే నినాదంతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ సీతారాంతో పాటు సైబర్ క్రైమ్, షీ టీం అధికారులు పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పట్టణ సీఐ సీతారాం మాట్లాడుతూ,, విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.చెడు వ్యసనాలకు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారని,అలాంటిది కొందరు విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయవద్దని అన్నారు.ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరిగి,ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పలు నేరాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.అమ్మాయిలపై వేధింపులు,అసభ్యకర ప్రవర్తనకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తెలియని లింకులు క్లిక్ చేస్తే ఖాతాలు ఖాళీసైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులు,ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో చదువుకున్న వారు కూడా అధికంగానే ఉంటున్నారని, అత్యాశకు పోయి సులభంగా మోసపోతున్నారని వివరించారు.ఒక ఉపాధ్యాయురాలికి ఐసీఐసీఐ బ్యాంకు పేరుతో డెబిట్ కార్డు సేవలు నిలిచిపోతున్నాయని, రోజుకు రూ.4,000 చెల్లించాలని మెసేజ్ వచ్చిందని తెలిపారు. అందులోని లింక్ క్లిక్ చేయడంతో ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ అయి,ఆమె బ్యాంకు ఖాతా నుంచి ఏకంగా రూ.2.90 లక్షలు మాయమైనట్లు ఉదాహరణగా వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే స్పందించి 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.అలాగే పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో రోజుకు రూ.10 వేల వరకు సంపాదించవచ్చంటూ ంకులు పంపి,మొదట కొంత డబ్బు చెల్లించి నమ్మకం కలిగించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు.ఇలాంటి మోసాల బారినపడి ఓ మహిళ సుమారు రూ.4 లక్షలు కోల్పోయిన ఘటనను వివరించారు.తెలియని లింకులు, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయకుండా వెంటనే తొలగించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించాలివిద్యార్థులు 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడపకూడదని,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బైకులు నడపడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని,అలా ఇస్తే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడవడం కూడా నిబంధనలకు విరుద్ధమని తెలిపారు.అనంతరం సైబర్ క్రైమ్, షీ టీం అధికారులు మాట్లాడుతూ,, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,వాటికి బానిసలై జీవితాలను అంధకారం చేసుకోవద్దని కోరారు.మహిళలు,బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం,ఈవ్ టీజింగ్‌కు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ,సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకుని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతగల పౌరులుగా ఎదగాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ.కె.సీతారాం,ఎస్ఐ,శ్రీకాంత్ షీటీం సభ్యులు,సురేష్ గౌడ్, జ్యోతి,శ్రీకాంత్,శేఖర్,సైబర్ క్రైమ్,శ్రీనివాస్,ఏఎస్ఐ మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు,ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ బృందం తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్,ఫరూక్‌నగర్ మండల కార్యదర్శి అనిల్ నాయక్,ఉపాధ్యక్షులు,శ్రీహరి,నరేష్,పవన్ మరియు విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు మరింత కృషి చేస్తా



ఆసిఫాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు ధోని శ్రీశైలం సమక్షంలో ఎస్.టి. మోర్చా జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఆత్మీయంగా సన్మానం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని సన్మాన గ్రహీత తెలిపారు. పార్టీ నాయకులు అందించిన ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని తెలిపారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ ఆత్మీయ సన్మానం తనకు కొత్త ఉత్సాహాన్ని, స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తనపై నమ్మకంతో గౌరవించిన జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఎస్.టి. మోర్చా జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

పుస్తకం మంచి స్నేహితుడి వంటిది -జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21:(విజన్ ఆంధ్ర)పుస్తకం మన వెంట ఉంటే మంచి స్నేహితుడు తోడుగా ఉన్నట్లేనని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామ్డే అనిల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఆలోచనా పరిజ్ఞానం పెంపొందించుకోవడంతో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన స్ఫూర్తి లభిస్తుందని తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా నిలుస్తున్నాయని, విద్యార్థులు, నిరుద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రంథాలయాలు కేవలం పుస్తక పఠన కేంద్రాలుగానే కాకుండా విజ్ఞానాన్ని పంచే స్ఫూర్తి కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వం ఎంతోమంది ప్రముఖ నాయకులు, మేధావులు వివిధ అంశాలపై గ్రంథాలయాలలో సమావేశమై చర్చలు జరిపేవారని, పుస్తకాలలో జీవితానికి సంబంధించిన ఎన్నో సత్యాలు, అనుభవాలు, విలువైన సందేశాలు దాగి ఉంటాయని, నిరంతర పఠనం ద్వారా అపారమైన విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షలకు సంబంధించిన అధ్యయన సామగ్రిని సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో నిరంతరం అధ్యయనం చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల్ల మంగ, నాయకులు అరిగెల నాగేశ్వరరావు, విశ్వప్రసాద్ రావు, కౌన్సిలర్లుబాలేష్ గౌడ్, జావిద్, భాగ్యలక్ష్మి శారద జ్యోతి గ్రంథాలయ కార్యదర్శి సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వయోవృద్ధులకు సహాయ ఉప కారణాలు అందించే శిబిరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 20 నవంబర్ (విజన్ ఆంధ్ర)కోహెడ మండలం కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్ లో అలింకో ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించేందుకు చేపట్టిన నిర్ధారణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ కోహెడ మండలం సంబంధించి గ్రామాల దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో అలింకో వారి ఆధ్వర్యంలో అవసరమైన సహాయ ఉపకరణాలు అందించేందుకు చేపట్టిన నిర్ధారణ శిబిరాన్ని మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. శిబిరంలో జరుగుతున్న నమోదు ప్రక్రియ, లబ్ధిదారుల వివరాల సేకరణ, అర్హుల గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు. దివ్యాంగులు,వయోవృద్ధులకు అవసరమైన వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, వాకింగ్ స్టిక్స్, ఇతర సహాయ ఉపకరణాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకుసూచించారు.దివ్యాంగులు, వయోవృద్ధులు ఆత్మగౌరవంతో, స్వావలంబనతో జీవించేందుకు మంచి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు మీ గ్రామాల్లో ఉన్న వికలాంగులు, వయోవృద్ధులకు ఉపకారణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ శారద, డిసిపిఓ రాము, ఎంపీడీవో ఇతర శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించాలి: వంగరి ప్రవీణ్



కొమురం భీం జిల్లా, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు, అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సమాచార హక్కు రక్షణ చట్టం--2005 సొసైటీ కొమురం భీం జిల్లా అధ్యక్షుడు వంగరి ప్రవీణ్ కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 5(1), 5(2) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారులు (పీఐఓ), సహాయ ప్రజా సమాచార అధికారులు (ఏపీఐఓ), అప్పీలేట్ అధికారుల వివరాలను తెలిపే సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. సెక్షన్ 4(4) ప్రకారం ప్రజలకు అవసరమైన సమాచారాన్ని స్థానిక భాషలో, సులభంగా అర్థమయ్యే రీతిలో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు తమ విధులు, అధికారాలు, సిబ్బంది వివరాలు, నిర్ణయ ప్రక్రియ, ప్రజలకు అందించే సేవలు తదితర 17 అంశాలకు సంబంధించిన సమాచారాన్ని స్వచ్ఛందంగా ప్రకటించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. అలాగే సెక్షన్ 26 ప్రకారం సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు ఆర్టీఐ దరఖాస్తు విధానం, సమాచారాన్ని పొందే హక్కు, అప్పీల్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పౌరుడు తన హక్కులను తెలుసుకొని ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెంపొందించేందుకు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని వంగరి ప్రవీణ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

గోపనపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన కార్యక్రమం ప్రతి నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20(విజన్ ఆంధ్ర) ;- వరంగల్ జిల్లాలో , పర్వతగిరి మండలంలోని , గోపనపల్లి గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాంపల్లి విజయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సొసైటీ చైర్మన్లు పిన్నింటి అనిల్ రావు, అత్తి కుమారస్వామి, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, ఆవశ్యకతను వివరించారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేలా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, ఎంపీ ఓ శేషాంజన్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం - మండల ప్రత్యేక అధికారిని జ్యోతి



కామారెడ్డి బ్యూరో నవంబర్ 20(విజన్ఆంధ్ర)మనకు ఆర్థిక మానస కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం అని ప్రత్యేక అధికారిని జ్యోతి అన్నారు.కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు ఆ కుటుంబం రోడ్డున పడకుండా అండగా నిలవడమే ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గొట్టుముక్కల గ్రామ సర్పంచ్ నత్తి సంజీవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఒక కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోకుండా మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తుందని, పిల్లల చదువులు, కుటుంబ పోషణ, వైద్య ఖర్చులు, ఇతర అవసరాలను తీర్చుకోవడం కష్టంగా మారుతుందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు.కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వడం, వారి భవిష్యత్తుకు భద్రత కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని వివరించారు. పేద కుటుంబాలు అనుకోని విపత్తుల కారణంగా అప్పులపాలై ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇలాంటి సామాజిక భద్రతా పథకాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను ప్రకటించడమే కాకుండా, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటోందని జ్యోతి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలకు వారి వార్డుల్లోనే పథకాలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు అనంతరం సర్పంచ్ నత్తి సంజీవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. మహిళల సంక్షేమం, పేదల అభ్యున్నతి, రైతుల సంక్షేమం, విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతే వద్దు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండే ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సంబంధిత అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వివరాలను తెలియజేసి, అమలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మా లింగ గౌడ్, ఎంపీడీవో, ఎంపీ ఓ, పంచాయతీ పలక సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

2047 నాటికి తెలంగాణకు 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం : సీఐఐ

హైదరాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే హైదరాబాద్‌కు ఆవల పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలను విస్తరించాలని సీఐఐ తెలంగాణ రాష్ట్ర మండలి చైర్మన్, రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ వైస్ చైర్మన్ ఎం.గౌతమ్ రెడ్డి అన్నారు. సీఐఐ తెలంగాణ, ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంయుక్తంగా నిర్వహించిన ప్రాంతీయ వృద్ధిపై ఉన్నతస్థాయి సదస్సులో ఎఫ్‌డీఆర్ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ మాట్లాడుతూ చిన్న పట్టణాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. న్యూయార్క్ యూనివర్సిటీ స్టెర్న్ స్కూల్ ఆఫ్ బిజినెస్ విశిష్ట విజిటింగ్ ప్రొఫెసర్, మాజీ ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ డా.మాంటెక్ సింగ్ అహ్లూవాలియా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి విధాన సంస్కరణలు, భూసేకరణ, విద్యుత్, నీటి భద్రత, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్, సిగ్నోడ్ ఇండియా ఎండీ గౌరవ్ మహేశ్వరి మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ, సమర్థ పాలన, పరిశ్రమలు-ప్రభుత్వం మధ్య సమన్వయం అవసరమని అన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా భారీ భవన నిర్మాణం!

ఐఐసిటీ కాలనీలో జీ ప్లస్ 2తో పాటు పెంట్‌హౌస్ నిర్మాణం
మున్సిపల్ ఆదాయానికి గండి.. అధికారుల చర్యల కోసం స్థానికుల ఎదురుచూపులు



బోడుప్పల్,నవంబర్ 20(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ ఐఐసిటీ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా భారీ భవన నిర్మాణం కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అనుమతులకు మించి జీ ప్లస్ 2 అంతస్తులతో పాటు పెంట్‌హౌస్‌ను సైతం పూర్తిస్థాయిలో నిర్మించినట్లు పేర్కొంటున్నారు. అయినప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారుల నుంచి ఎలాంటి చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నూతన కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చుకోవాల్సిన తరుణంలో అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు జరిగితే మున్సిపల్ ఆదాయానికి గండివడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భవన నిర్మాణ అనుమతులు, అదనపు అంతస్తుల నిర్మాణం,సంబంధిత నిబంధనల అమలుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.ఒకవైపు కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచి అభివృద్ధికి బాటలు వేయాలని అధికారులు చెబుతుండగా మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగితే ఆదాయ వనరులకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఐఐసిటీ కాలనీలోని భవన నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అనుమతులు, నిర్మాణ వివరాలను తనిఖీ చేయాలని కోరుతున్నారు.నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మున్సిపల్ ఆదాయానికి నష్టం కలగకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

వివాహ మహోత్సవనికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన టీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపురావు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లిపద్మనాయక గార్డెన్ మావల లో రాథోడ్ ప్రకాష్ కూతురి వివాహ మహోత్సవాన్నిలి పురస్కరించుకొని నిర్వహించిన వివాహ కార్యక్రమానికి లితెలంగాణ రక్షణ సేన పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలో పాల్గొన్న టిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపురావు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకునే ప్రత్యేక సందర్భాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం సామాజిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. తమ కుటుంబ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాథోడ్ బాపురావుకు ప్రకాష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

ప్రజాప్రతినిధులందరికీ సమాన గౌరవం ఇవ్వాలి

-ఎంపీని విస్మరిస్తున్న కలెక్టర్ వైఖరి సరికాదు
-కలెక్టర్ తీరుపై మాల సంఘం జిల్లా అధ్యక్షుడు డానియల్ అభ్యంతరం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-20(విజన్ ఆంధ్ర)ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నికైన ఎంపీ, ఎమ్మెల్యేలందరికీ అధికారులు సమాన గౌరవం ఇవ్వాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ మాల జిల్లా అధ్యక్షుడు డానియల్ అన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు తగిన ప్రాధాన్యం ఇవ్వకుండా, ఒక ఎమ్మెల్యే కార్యక్రమాలకే ప్రాధాన్యతనివ్వడం సరైన పద్ధతి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులందరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై ఉందన్నారు. మూడేళ్ల క్రితం వంశీకృష్ణకు ఎంపీ టికెట్ ఇచ్చినప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు వ్యక్తమవుతున్నాయని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న అంతర్గత విభేదాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని డానియల్ విమర్శించారు. షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా, వివరణ ఇచ్చే అవకాశం కల్పించకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొయ్యూరులో పేద విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా పాఠశాల బ్యాగులు పంపిణీ చేసిన సందర్భంలో ఓ ఎస్టీ మహిళను సస్పెండ్ చేయడం, శ్రీరాంపూర్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలపై జిల్లా కాంగ్రెస్ నాయకత్వం సమగ్ర విచారణ జరిపి న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల, మాదిగల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను సహించబోమన్నారు. రోస్టర్ విధానంలో మాలలకు అన్యాయం జరుగుతోందని, తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అవసరమైతే మాలలను ఓపెన్ కేటగిరీలో చేర్చాలని డిమాండ్ చేశారు. దివంగత కాకా వెంకటస్వామి దేశవ్యాప్తంగా బలమైన మాల నాయకుడిగా గుర్తింపు పొందారని, ఆయన కుటుంబాన్ని రాజకీయంగా అణగదొక్కే ప్రయత్నాలను మాల సమాజం గమనిస్తోందన్నారు. గడ్డం వివేక్, గడ్డం వంశీకృష్ణలను లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులకు గురిచేసినంత మాత్రాన మాల సమాజాన్ని బలహీనపరచలేరని హెచ్చరించారు. మాలలు, బలహీనవర్గాలు, బీసీలు, మైనార్టీలు ఐక్యంగా ముందుకు సాగి రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ మాల పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి సంజీవరావు, సంఘం ఉపాధ్యక్షుడు కనుమల్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఆసరా, వికలాంగుల పింఛన్లు పంపిణీ చేసిన అధికారులు వెంటనే అధికారులపై చర్యలు తీసుకోవాలి కలెక్టర్కు ఫిర్యాదు చేసిన --బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ లు

గద్వాల నవంబర్ 20 (విజన్ ఆంధ్ర బ్యూరో)గద్వాల పట్టణ పరిధిలో నూతనంగా ఆసరా, వికలాంగుల పింఛన్లకు సంబంధించిన ఉత్తర్వులను అనధికారికంగా బిజెపి పార్టి కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం లేకుండా ప్రోటోకాల్ కు విరుద్ధంగా పూర్తిగా అధికార దుర్వినియోగం చేస్తూ పంపిణి చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని బిజెపి పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష ఫేక్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీనివాసులు మాట్లాడుతూనవంబర్ 17న గద్వాల మున్సిపల్ పరిధి లో గల 37 వార్డులకు చెందిన ఆసరా పింఛన్ లబ్ధిదారులకు ఉత్తర్వులను ప్రోటోకాల్ కు విరుద్దంగా పంపిణీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారికంగా మంజూరు అయిన పెన్షన్ల వివరాలు గోప్యంగా ఉంచి మాకు అధికారికంగా ఎలాంటి సమాచారం వార్డు ఆఫీసర్ కాని, సెక్షన్ ఇంచార్జీలు గాని, మున్సిపల్ కమిషనర్ గాని ఇవ్వకుండా మా వార్డులో ఓడిపోయిన వ్యక్తులద్వారా, లబ్ధిదారులకు సమాచారం చేరవేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో పంచవలసిన పింఛన్లను ఎమ్మెల్యే ఇంటి దగ్గర పంపిణీ చేశారు.ప్రజాక్షేత్రంలో గెలుపొందిన కౌన్సిలర్లకు కనీసం గౌరవం ఇవ్వకుండా అధికారిక కార్యక్రమాలకు మమ్మల్ని విస్మరించి మాచే ఓడిపోయిన వ్యక్తుల ద్వారా పెన్షన్లను పంచించి మా గౌరవాన్ని భంగం కలిగించారు.ఇట్టి దుశ్చర్యలకు పాల్పడుతూ పూర్తిగా రూల్స్ ను అతిక్రమించిన మున్సిపల్ కమిషనర్ పై, సెక్షన్ ఇన్చార్జీల పై, వార్డు ఆఫీసర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపాలిటీ కౌన్సిలర్లు రామాంజనేయులు,కుమ్మరి శ్రీను, చంద్ర శేఖర్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన అందర్నీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి20 నవంబర్(విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లాలోఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అందేలా అత్యంత పారదర్శకంగా దరఖాస్తులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారుశుక్రవారం కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామపంచాయతీ మరియు నంగునూరు మండలం పాలమాకుల రైతువేదికలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పథకం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అని తెలిపారు.నిన్న మన జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని, అర్హులైన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించే గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు.గ్రామాల్లో నిర్వహిస్తున్న నమోదు ప్రక్రియను, అర్హులైన కుటుంబాల వివరాల సేకరణను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా లబ్ధిదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆధార్, రేషన్ కార్డు తదితర వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, వేగవంతంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా పథకం ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏంపిడిఓ, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

గ్రామ గ్రామాన ముదిరాజ్ జెండా ఎగరాలి ముదిరాజ్ మహాసభ 12వ ఆవిర్భావ దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్20(విజన్ ఆంధ్ర) ;-గ్రామ గ్రామాన ముదిరాజ్ జెండా ఎగురవేసి ముదిరాజుల ఐక్యతను చాటాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్ ఆదేశాల మేరకు పర్వతగిరి పట్టణంలోని ముదిరాజ్ కమిటీ హాల్‌లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని పర్వతగిరి మండల అధ్యక్షుడు రావుల రాజు ముదిరాజ్, మండల యువజన అధ్యక్షుడు పిట్టల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన, మండల కేంద్రాల్లో ముదిరాజ్ మత్స్యకారులు జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని కోరారు.ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారునికి పెన్షన్ మంజూరు చేయాలని, ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధు ముదిరాజ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వరంగల్ జిల్లాలో వర్షాలు సరిగా కురవని పరిస్థితుల నేపథ్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు బదిలీ ద్వారా మత్స్యకారులకు ఆర్థిక సహాయం అందించి జీవనోపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో, మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి ముదిరాజుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి డివిజన్ అధ్యక్షుడు నిరటి వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఉపాధ్యక్షుడు కొండ వెంకటేశ్వర్లు ముదిరాజ్, మహాసభ మండల కార్యదర్శి నిరటి రమేష్ ముదిరాజ్, మండల నాయకులు అంబటి కుమార్, సిరబోన రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 20, (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు చేవెళ్లలోని కే జి ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇందిరమ్మ కుటుంబా జీవిత బీమా పథకం కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని, కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా లేదా సహజంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పటికే రైతులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, నిర్మాణ రంగ కార్మికులకు వివిధ బీమా పథకాలు అమలులో ఉన్నాయని, ఆయా పథకాల పరిధిలోకి రాని కుటుంబాలకు సైతం బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సహా అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పథకం కింద 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరున జీవిత బీమా నమోదు చేసుకోవచ్చని, బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో నామినీకి రూ. 5 లక్షల పరిహారం అందజేయడం జరుగుతుందని వివరించారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసినప్పుడు వారికి అందాల్సిన బీమా మొత్తంలో వాటాలను నిర్దిష్ట శాతాల్లో నమోదు చేయాలని తెలిపారు. మైనర్‌ను నామినీగా ఎంపిక చేసినప్పుడు సంరక్షకుడి వివరాలను కూడా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో ప్రత్యేక బృందాల ద్వారా నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి బృందంలో మండల స్థాయి అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కంప్యూటర్ ఆపరేటర్, హెల్ప్ డెస్క్ ఇన్‌చార్జి ఉంటారని, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, అర్హులు బీమా చేయించుకునే వ్యక్తి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులతో పాటు కుటుంబ సభ్యులు, నామినీల వివరాలతో శిబిరాలకు హాజరుకావాలని సూచించారు.జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో నెల రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించాలని కోరారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, రేషన్ కార్డు ఉన్నవారు తమకు అనుకూలమైన ప్రాంతంలో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే సంక్షేమ కార్యక్రమమని తెలిపారు. కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు భార్యాపిల్లలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ పథకం అండగా నిలుస్తుందన్నారు. గతంలో తన బంధువుల కుటుంబం ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు బీమా ద్వారా ఆర్థిక భరోసా లభించిన విషయాన్ని గుర్తుచేశారు. బీమాపై ప్రజల్లో ఉన్న అపోహలు, సంకోచాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నందున రేషన్ కార్డు కలిగిన అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మనం ఉన్నా లేకపోయినా మన కుటుంబ సభ్యులు గౌరవంగా, ఆర్థిక ఇబ్బందులు లేకుండా జీవించాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ బీమా నమోదు చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలిపారు. సాధారణంగా జీవిత బీమా కోసం ప్రజలు ప్రతి సంవత్సరం ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, అయితే ఈ పథకం ద్వారా ప్రభుత్వం కుటుంబ యజమాని పేరున బీమా ప్రీమియం చెల్లించి రూ. 5 లక్షల బీమా రక్షణ కల్పించడం విశేషమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు సమత వెంకట్ రెడ్డి, సోనియా, ఆర్డీఓ పార్థసింహారెడ్డి, సీపీఓ సౌమ్య, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, నియోజకవర్గం స్పెషల్ అధికారులు, ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా లబ్ధిదారులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భరోసా

అమలులో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదు
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి
దరఖాస్తులు, నామినీ వివరాల నమోదులో పూర్తి పారదర్శకత ఉండాలి



రాజన్న సిరిసిల్ల బ్యూరో చీఫ్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర):ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే క్రమంలో దరఖాస్తుల నమోదు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బీమా పొందే వ్యక్తి వివరాలతో పాటు నామినీ వివరాలు కూడా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు.జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం కలెక్టర్ వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ ఆర్‌అండ్‌ఆర్ కాలనీ, సిరిసిల్ల మున్సిపాలిటీలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా హెల్ప్‌డెస్క్‌ల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, రిజిస్టర్లలో వివరాల నమోదు, ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు? ఆన్‌లైన్ నమోదు పూర్తయ్యేందుకు ఎంత సమయం పడుతోంది? అనే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.సిరిసిల్లలో పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 19వ తేదీ వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయని వెల్లడించారు. అర్హులైన కుటుంబాలన్నింటికీ పథకం సమాచారం చేరేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.దరఖాస్తుదారులు రేషన్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను నమోదు కేంద్రాల్లో అందించాలని కోరారు. బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో వేములవాడ ఆర్డీవో కేఎస్‌బీ కుమారి, నోడల్ అధికారి, డీఆర్డీఓ, లక్ష్మీనారాయణ, సిరిసిల్ల 23వ వార్డు సభ్యురాలు ఆడెపు చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్లు జయంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంకు 5లక్షలు

కుటుంబంలోని రేషన్ కార్డు సభ్యులలో ఒకరికి అవకాశం
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ రాందాస్ రాథోడ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్వి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : ప్రతి ఒక్కరు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బురాన్ పల్లి గ్రామ సర్పంచ్ రాందాస్ రాథోడ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలోని బురాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కోసం క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాందాస్ రాథోడ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పటేల్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కుటుంబంలో ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తిస్తుందని అన్నారు. ఈ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని తెలిపారు. తమకు నచ్చిన వారిని నామినీగా నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ పథకానికి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు కచ్చితంగా ఉండాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతం అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వికారాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభాపతికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వినయ్ ముదిరాజ్, ఏఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వినోద్ కుమార్, వాసు రాథోడ్, మధుకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియాజాయ్-26 సన్నాహక సమావేశానికి మంత్రి జూపల్లి అధ్యక్షత



హైదరాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : డిసెంబర్ 7 నుంచి 13 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఇండియాజాయ్-2026 అంతర్జాతీయ వేడుకల సన్నాహకంగా శుక్రవారం హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఏవీజీసీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగాల అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడులు, భాగస్వామ్యాలపై చర్చించారు. ఇన్వెస్ట్ తెలంగాణ డైరెక్టర్ వల్లభి ఎ., ఎస్‌టీపీఐ హైదరాబాద్ డ

మూడేళ్లుగా రేవంత్ భాష చూసి ఎర్రి కుక్క ఎవరిని కరిచిందో ప్రజలకు అర్థమైంది!

కాంగ్రెస్ పార్టీలోనే ముఖ్యమంత్రిపై ఒక సీనియర్ ఎమ్మెల్యే ఇంత ఘాటుగా మాట్లాడటం తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. రేవంత్ రెడ్డి తీరుపై అసంతృప్తితో ఉన్న నేతలు ఇక బహిరంగంగానే మాట్లాడుతున్నారా అనే చర్చ మొదలైంది.

మూడేళ్లుగా భాష చూస్తున్నాం - ప్రజలే నిర్ణయిస్తారు

మూడేళ్లుగా రేవంత్ రెడ్డి భాషను ప్రజలు చూస్తున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన భాష ఇది కాదని, ఆయన మాటలు, తిట్లు, వ్యక్తిగత విమర్శలు ప్రజలకు విసుగు తెప్పిస్తున్నాయని చెప్పారు. ఎర్రి కుక్క ఎవరిని కరిచిందో ప్రజలకు అర్థమైందని ఆయన అన్న వ్యాఖ్య, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఎవరు ఎలా మాట్లాడుతున్నారు, ఎవరి భాష ఎలా ఉంది, ఎవరు హద్దులు దాటి మాట్లాడుతున్నారు అనేది ప్రజలు గమనిస్తున్నారని, వారే తీర్పు ఇస్తారని కోమటిరెడ్డి అన్నారు. ఒక ముఖ్యమంత్రి అంటే అందరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తి కావాలని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రతిపక్ష నేతలను, సొంత పార్టీ నేతలను, అధికారులను సైతం దూషిస్తూ మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ఇది తెలంగాణ సంస్కృతికి, కాంగ్రెస్ పార్టీ సంప్రదాయానికి విరుద్ధమని అన్నారు.

అయ్యప్ప మాలలో ఉండి.. కళ్ళు నెత్తికి ఎక్కి.

అయ్యప్ప మాలలో ఉండి కళ్ళు నెత్తికి ఎక్కి మాట్లాడుతున్నాడని నేను అనలేనని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. అయ్యప్ప మాల వేసుకున్న వ్యక్తి భక్తితో, వినయంతో, సంయమనంతో ఉండాలని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం మాలలో ఉండి కూడా అహంకారంతో, కళ్ళు నెత్తికి ఎక్కినట్లు మాట్లాడుతున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు. అయ్యప్ప స్వామి భక్తుడు అంటేనే క్రమశిక్షణ, సహనం, ఇతరులను గౌరవించడం అని, మాల వేసుకున్నప్పుడు మాటలో, చేతలో, ఆలోచనలో పవిత్రత ఉండాలని కోమటిరెడ్డి గుర్తుచేశారు. కానీ ముఖ్యమంత్రి తీరు దానికి పూర్తి భిన్నంగా ఉందని అన్నారు. తాను అయ్యప్ప భక్తుడిగా ఆయనను నేరుగా తిట్టలేనని, అందుకే అయ్యప్ప స్వామినే వేడుకుంటున్నానని చెప్పారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నానని అన్నారు. భక్తి, మాల అనేవి కేవలం వేషధారణ కోసం కాదని, మనసు మార్చుకోవడం కోసమని ఆయన హితవు పలికారు.

సొంత పార్టీలోనే అసంతృప్తి - కోమటిరెడ్డి వ్యాఖ్యల వెనుక ఏముంది?

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత విమర్శలు కావని, కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి తీరుపై పెరుగుతున్న అసంతృప్తికి ప్రతిబింబమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గత కొంతకాలంగా కోమటిరెడ్డి సోదరులు, రేవంత్ రెడ్డి మధ్య విభేదాలు బహిరంగంగానే కనిపిస్తున్నాయి. నల్గొండ జిల్లా రాజకీయాలు, అభివృద్ధి పనులు, నాయకత్వం విషయంలో ఇరు వర్గాల మధ్య అంతర్గత పోరు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలను మరోసారి బయటపెట్టాయి. ముఖ్యమంత్రి భాషపై సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఇలా మాట్లాడటం, ప్రతిపక్షాలకు మరింత బలం చేకూర్చినట్లైందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు అంటున్నారు.

ప్రజల్లో చర్చ - ముఖ్యమంత్రి భాష సరైనదేనా?

రేవంత్ రెడ్డి భాషపై ఇప్పటికే అనేకసార్లు విమర్శలు వచ్చాయి. ప్రతిపక్ష నేతలను రావణాసురుడు, మేనేజ్‌మెంట్ కోటా నేత, ఫూల్స్ ప్యారడైజ్‌లో ఉన్నవారు అంటూ విమర్శించడం, మోదీ, అమిత్ షాలపై ఘాటు వ్యాఖ్యలు చేయడం, అయ్యప్ప మాలలో ఉండి కూడా రాజకీయ విమర్శలు కొనసాగించడం వంటి అంశాలు చర్చకు దారితీశాయి. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని, భాషలో హుందాతనం ఉండాలని చాలామంది అభిప్రాయపడుతున్నారు. మరోవైపు రేవంత్ రెడ్డి అభిమానులు మాత్రం, ఆయన నిర్మొహమాటంగా, ముక్కుసూటిగా మాట్లాడతారని, అదే ఆయన శైలి అని సమర్థిస్తున్నారు.

అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నా - కోమటిరెడ్డి

చివరగా, తాను ఎవరినీ దూషించాలని అనుకోవడం లేదని, అయ్యప్ప స్వామి భక్తుడిగా రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని మాత్రమే కోరుకుంటున్నానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. రేవంత్ రెడ్డి తన భాషను, తీరును మార్చుకుని, ముఖ్యమంత్రిగా అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి వర్గం ఎలా స్పందిస్తుంది? కాంగ్రెస్ అధిష్టానం ఈ విభేదాలను ఎలా సర్దుబాటు చేస్తుంది? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

చుక్కా రామయ్య శత జయంతి

గొప్ప పర్వదినమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గొప్ప విద్యావేత్తగా, సామాజిక పరివర్తన తీసుకువచ్చిన చుక్కా రామయ్య వందేళ్లు పూర్తి చేసుకోవడం గర్వంగా భావించాల్సిన సందర్భమని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమం నుంచి తెలంగాణ ఉద్యమం వరకు

స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర చుక్కా రామయ్యదని సీఎం గుర్తు చేశారు. కేవలం విద్యావేత్తగానే కాకుండా, శాసనమండలి సభ్యుడిగా తనదైన ముద్రను ఈ ప్రాంతంపై వేశారని అన్నారు. ఐఐటీ అనే పదాన్ని రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు పరిచయం చేసిన గొప్ప విద్యావేత్త చుక్కా రామయ్య అని సీఎం కొనియాడారు. ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన సేవలు మరువలేనివని చెప్పారు.

ఎమ్మెల్సీగా కలిసి పనిచేశాను - అది నా అదృష్టం

ఎమ్మెల్సీగా చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్ వంటి వారితో పనిచేశానని, ఈ విషయాన్ని తాను గొప్పగా చెప్పుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. చుక్కా రామయ్య గారితో కలిసి చట్టసభల్లో పనిచేయడం తన అదృష్టమని పేర్కొన్నారు. సామాజిక సమస్యలతో పాటు ప్రజల సమస్యలపై పదునైన ప్రశ్నల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి, పరిష్కారం ఏ విధంగా ఉండాలో కూడా సూచించేవారని గుర్తు చేశారు.

సమస్యతో పాటు పరిష్కారం చెప్పిన అరుదైన నాయకుడు

రాజకీయ నాయకులు ఉకదంపుడు ఉపన్యాసాలు కాకుండా సమస్య పరిష్కారం కోసం మాట్లాడాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. సమస్యలను ప్రస్తావించడంతో పాటు వాటి పరిష్కార మార్గాలు చెప్పేవారు కొంతమందే ఉంటారని, వారిలో చుక్కా రామయ్య ఒకరని అన్నారు. చట్టసభల్లో పార్టీ బలంతో నిమిత్తం లేకుండా చుక్కా రామయ్య, నాగేశ్వర్ లాంటి వారికి మాట్లాడటానికి సమయం ఇచ్చేవారని గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో డిగ్రీ కాలేజీలు లేని విషయాన్ని అప్పట్లో వారు మండలిలో ప్రస్తావించేంత వరకు ఎవరికీ తెలియదని సీఎం చెప్పారు. వాళ్ల ప్రస్తావన తర్వాతే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుందని తెలిపారు.

కాలం, రాజకీయాలకు అతీతులు

పీవీ నరసింహారావు, జైపాల్ రెడ్డి, రావి నారాయణరెడ్డి, చుక్కా రామయ్య వంటి గొప్ప వ్యక్తులు ఉన్నారని తెలంగాణ ప్రజలు చెప్పుకుంటారని సీఎం అన్నారు. కాలం, రాజకీయాలకు వీరు అతీతులని పేర్కొన్నారు. ప్రజల పట్ల వారికున్న అంకితభావం, చిత్తశుద్ధి వల్ల కొంతమంది విషయంలో రాజకీయ నాయకులు ఏకాభిప్రాయంతో ఉంటారని చెప్పారు. చుక్కా రామయ్య సమకాలీకులు తెలంగాణలో లేరని, ఆయన అతీతుడని కొనియాడారు.

ఆయన ఆలోచనల మేరకే ప్రభుత్వం ముందుకు

చుక్కా రామయ్య గారు మరింత ఆరోగ్యంతో ఉండి మా అందరికీ స్ఫూర్తి ఇవ్వాలని సీఎం కోరుకున్నారు. వారి ఆలోచనలు, సూచనలు, సలహాల మేరకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. చుక్కా రామయ్య గారికి మరోసారి వంద వసంతాల జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి.

కలెక్టరేట్ లో ఇందిరమ్మ జీవిత బీమా పథకం శిబిరం ప్రారంభించిన మంత్రి సీతక్క



నిజామాబాద్, నవంబర్ 20 :(విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో లబ్ధిదారులు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సీ హాల్ లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం రాత్రి ప్రారంభించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంతో పాటు జిల్లాలోని అన్ని మున్సిపల్ ఆఫీసులు, మండల కేంద్రాలోని గ్రామ పంచాయతీలలో శిబిరాలను అందుబాటులోకి తెచ్చామని, అందులో భాగంగానే వివిధ పనుల కోసం కలెక్టరేట్ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఐ.డీ.ఓ.సీ లో కూడా ప్రత్యేకంగా బీమా నమోదు శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంత్రి దృష్టికి తెచ్చారు. మొదటి రోజునే జిల్లా వ్యాప్తంగా 2687 మంది జీవిత బీమా పథకంలో వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి 5లక్షల రూపాయల ఆర్థిక భరోసా అందించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మరెక్కడా లేని విధంగా తెలంగాణాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులోకి తెచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, డివ్యూటీ మేయర్ సల్మా తహసీన్, డీ.ఆర్.ఓ గీత, సీపీఓ రతన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

CtrlGI ఒక్కక్లిక్ - కోట్ల భూములు మాయం!

ఒకప్పుడు భూమి హక్కులు మార్చాలంటే తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాలి, అధికారుల సంతకాలు కావాలి, ఎన్నో దస్త్రాలు తిరగాలి. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ఒక్క క్లిక్‌తో, ఒక్క షార్ట్‌కట్‌తో భూమి యజమాని మారిపోతున్నాడు. అసలు యజమానికి తెలియకుండానే అతని భూమి వేరే వారి పేరు మీదకు వెళ్లిపోతోంది. ఇది తెలంగాణలో భూభారతి వ్యవస్థపైనే ప్రజల నమ్మకాన్ని సవాల్ చేసే పరిణామంగా మారింది.

లోపాన్ని కనిపెట్టిన కీలక ఆపరేటర్ – ఒక్కడి నుంచి ముఠాగా

రెవెన్యూ శాఖలోని ఓ కీలక విభాగానికి చెందిన ఓ ఆపరేటర్ తన సాంకేతిక పరిజ్ఞానంతో భూభారతి వెబ్‌సైట్‌లోని ఈ లోపాన్ని కనిపెట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఆ లోపాన్ని తనకు అనుకూలంగా మలుచుకుని, తన సన్నిహిత ఆపరేటర్లతో కలిసి భూ హక్కులను అక్రమంగా మార్చి కోట్లాది రూపాయలు సంపాదించినట్లు సీఐడీ ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

మొదట ఒక్కడిగా మొదలైన ఈ దందా, క్రమంగా ఓ వ్యవస్థీకృత ముఠాగా మారిందని అధికారులు చెబుతున్నారు. తమకు తెలిసిన టెక్నిక్‌ను ఇతర జిల్లాల ఆపరేటర్లకు కూడా నేర్పించి, వారిని కూడా ఈ అక్రమ దందాలోకి దించినట్లు సమాచారం. ఒక్కో ఆపరేటర్‌కు ఒక్కో ఏరియా, ఒక్కో రేటు, ఒక్కో టార్గెట్ పెట్టుకుని ఈ ముఠా పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ ఆపరేటర్‌కు కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌పై ఉన్న పట్టు, భూభారతి సాఫ్ట్‌వేర్ పనితీరుపై ఉన్న అవగాహన ఈ దందాకు ప్రధాన ఆయుధంగా మారింది. సాధారణంగా అధికారులు లాగిన్ అయిన తర్వాతే మార్పులు చేయగలరు. కానీ ఈ ముఠా మాత్రం అధికారుల లాగిన్ అవసరం లేకుండానే, నేరుగా వెబ్‌సైట్ కోడ్‌లోకి చొరబడి మార్పులు చేసే టెక్నిక్‌ను కనిపెట్టింది. అందుకే ఎవరికీ అనుమానం రాకుండా ఈ దందా చాలా కాలంగా సాగిందని అధికారులు భావిస్తున్నారు.

రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని..

ఈ ఆపరేటర్లు కేవలం తమ స్థాయిలోనే ఆగలేదని, రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని వారిని కూడా ఈ దందాలోకి దించినట్లు సీఐడీ అధికారులు అనుమానిస్తున్నారు. కొందరు అధికారులు తెలిసి మౌనంగా ఉండగా, మరికొందరు నేరుగా లాభాల్లో వాటా పొందుతూ ఈ అక్రమాలకు సహకరించినట్లు దర్యాప్తులో వెలుగు చూస్తోంది.

అధికారుల లాగిన్ అవసరం లేకుండా, నేరుగా వెబ్‌సైట్ ప్రోగ్రామింగ్‌లోకి చొరబడటం వల్ల, ఎవరి అనుమతి లేకుండానే భూమి హక్కులు మారిపోతున్నాయి. దీనివల్ల అసలు యజమానులకు తెలియకుండానే వారి భూములు వేరే వారి పేరు మీదకు మారిపోతున్నాయని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొన్ని సందర్భాల్లో అధికారులు తమకు తెలియదని చెబుతున్నా, వారి కార్యాలయాల్లోని కంప్యూటర్ల నుంచే ఈ అక్రమ లాగిన్లు జరిగినట్లు సీఐడీ గుర్తించింది. దీంతో అధికారుల పాత్రపై కూడా లోతైన దర్యాప్తు జరుగుతోంది. ఎవరైనా అధికారి ఈ దందాలో భాగస్వామి అయ్యారా? లేక నిర్లక్ష్యం వల్ల ఈ దందాకు అవకాశం కల్పించారా? అనే కోణంలో విచారణ సాగుతోంది.

6 జిల్లాల్లో కోట్ల విలువైన భూదందా – టార్గెట్ శివారు భూములే

ఈ అక్రమ లాగిన్ల దందా ముఖ్యంగా మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, భువనగిరి ప్రాంతాల్లోని రెవెన్యూ పరిధిలో ఎక్కువగా జరిగినట్లు సీఐడీ గుర్తించింది. ఈ ప్రాంతాల్లోనే భూముల విలువ రోజురోజుకూ పెరుగుతుండటంతో, ముఠా కన్ను వీటిపైనే పడింది.

ప్రత్యేకంగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోని వెంచర్లు, వ్యవసాయ భూములు, ప్రభుత్వ భూములు, వివాదాస్పద భూములను టార్గెట్ చేసి, వాటి హక్కులను మార్చేసినట్లు తెలుస్తోంది. ఒక్కో లావాదేవీలో లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు ముడుపులు చేతులు మారినట్లు సమాచారం.

ఉదాహరణకు, ఎవరో ఒకరు చాలా ఏళ్లుగా పట్టించుకోని భూమి, ఎన్నారైల భూమి, వారసులు లేని భూమి, కోర్టు వివాదాల్లో ఉన్న భూమి వంటివి ఈ ముఠాకు సులభమైన టార్గెట్‌గా మారాయి. ముందుగా ఆ భూమి వివరాలను సేకరించి, ఆ తర్వాత దాని హక్కులను తమకు కావాల్సిన వ్యక్తి పేరు మీదకు మార్చేసి, ఆ తర్వాత దాన్ని అమ్మేసి కోట్లు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది.

15 బృందాలతో సీఐడీ ముమ్మర దర్యాప్తు

ఈ అక్రమ లాగిన్లపై సీఐడీ అధికారులు దాదాపు 15 బృందాలుగా ఏర్పడి దర్యాప్తును ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఒక్కో బృందం ఒక్కో జిల్లా, ఒక్కో మండలం పరిధిలో జరిగిన లావాదేవీలను లోతుగా పరిశీలిస్తోంది.

ఎవరెవరి లాగిన్‌తో, ఏ సమయంలో, ఏ భూముల హక్కులు మారాయి? ఏ ఐపీ అడ్రస్ నుంచి లాగిన్ అయ్యారు? ఆ మార్పుల వెనుక ఎవరు లబ్ధిదారులు? వారికి ఆపరేటర్లకు మధ్య డబ్బు లావాదేవీలు ఎలా జరిగాయి? అనే కోణంలో సీఐడీ దర్యాప్తు చేస్తోంది.

ఇప్పటికే పలువురు ఆపరేటర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. వారి నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా మరికొందరు రెవెన్యూ అధికారులు, మధ్యవర్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా ఈ కేసులో చిక్కుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

సీఐడీ అధికారులు భూభారతి సర్వర్ లాగ్స్, ఐపీ అడ్రస్‌లు, లాగిన్ టైమింగ్స్, మార్చబడిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఏ భూమి ఎప్పుడు, ఎలా, ఎవరి పేరు మీదకు మారిందో, ఆ మార్పుకు ముందు, తర్వాత ఆ భూమిపై జరిగిన లావాదేవీలు ఏమిటో కూడా ఆరా తీస్తున్నారు.

భూభారతిపై ప్రజల్లో ఆందోళన – భద్రతపై ప్రశ్నలు

భూభారతి వ్యవస్థను పారదర్శకంగా, భద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం చెబుతున్న సమయంలోనే ఇలాంటి లోపాలు బయటపడటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. తమ భూమి తమ పేరు మీదే ఉందో లేదో తెలుసుకోవడానికి రైతులు, భూ యజమానులు భూభారతి పోర్టల్‌లో తమ వివరాలను చెక్ చేసుకుంటున్నారు.

ఈ దందా ఎంత పెద్దదో, ఎన్ని భూముల హక్కులు అక్రమంగా మారాయో తేలాల్సి ఉంది. సీఐడీ దర్యాప్తు పూర్తయితే మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

భూభారతి సాఫ్ట్‌వేర్‌లోని లోపాన్ని వెంటనే సరిదిద్దాలని, అక్రమంగా మారిన హక్కులను వెంటనే రద్దు చేసి అసలు యజమానులకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అదే సమయంలో ఈ దందాలో పాల్గొన్న ఆపరేటర్లు, అధికారులు, మధ్యవర్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో భారీ ప్రక్షాళన

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ విడుదల చేసిన 81 మందితో కూడిన నూతన కార్యదర్శుల జాబితాలో ఈ ఇద్దరి పేర్లు లేకపోవడంతో తొలగింపు అధికారికంగా ఖరారైనట్టయింది. ఇది కేవలం మామూలు మార్పు కాదు, పార్టీలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై హైకమాండ్ ఇచ్చిన స్పష్టమైన హెచ్చరిక అని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

సంపత్ కుమార్ తొలగింపు వెనుక ఇప్పుడు 8 కోట్ల రూపాయల వసూళ్ల వ్యవహారం బయటకు వచ్చింది. తెలంగాణలోని గద్వాల జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల్లో కమిషన్ కోసం బెదిరింపులకు పాల్పడిన వ్యవహారమే ఆయన కొంప ముంచిందని తెలుస్తోంది.

తొలగింపు వెనుక కారణం ఏమిటి?

సంపత్ కుమార్ తొలగింపు వెనుక తీవ్రమైన ఆరోపణలు ఉన్నట్లు సమాచారం. ఇసుక మాఫియా, కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు తీసుకోవడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నాడని సంపత్ కుమార్‌పై ఫిర్యాదులు హైకమాండ్‌కు చేరినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదులపై అంతర్గతంగా విచారణ జరిపిన తర్వాతే ఆయనను పదవి నుంచి తప్పించారని పార్టీలోని సీనియర్ నేతలు చెబుతున్నారు.

తెలంగాణలో ఇసుక వ్యాపారంలో కొందరు నాయకులు జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు గత కొంతకాలంగా హైకమాండ్ దృష్టికి వస్తున్నాయి. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని అధిష్ఠానం భావించినట్లు సమాచారం. పార్టీకి చెడ్డపేరు తెచ్చే ఏ నాయకుడినైనా ఉపేక్షించేది లేదని ఈ నిర్ణయంతో హైకమాండ్ స్పష్టమైన సంకేతం ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

సంపత్ కుమార్ తొలగింపు కేవలం ఆరోపణల వల్లనేనా? లేక తెలంగాణలోని అంతర్గత వర్గపోరు కారణమా? అనే చర్చ కూడా జరుగుతోంది. ఆయనకు తెలంగాణలో కొందరు సీనియర్ నాయకులతో విభేదాలు ఉన్నాయని, ఆ విభేదాలే ఈ తొలగింపుకు దారితీశాయని ఆయన అనుచరులు అంటున్నారు. అయితే హైకమాండ్ మాత్రం పార్టీ క్రమశిక్షణ, ప్రతిష్ట రక్షణ కోసమే ఈ చర్య తీసుకున్నామని చెబుతోంది.

బీచుపల్లి – అలంపూర్ చీన–44 పనుల్లో ఏం జరిగింది?

గద్వాల జిల్లా బీచుపల్లి – అలంపూర్ నేషనల్ హైవే 44 పై 6 లేన్ల పనులు జరుగుతున్నాయి. ఈ భారీ పనులను భ్రమర ఇన్ ఫ్రా అనే సంస్థ దక్కించుకుంది. కేంద్ర నిధులతో జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో పనులు వేగంగా జరుగుతున్న సమయంలోనే ఈ వివాదం మొదలైనట్టు తెలుస్తోంది.

ఈ పనులు జరగాలంటే తనకు రూ.8 కోట్ల కమిషన్ డబ్బులు ఇవ్వాలంటూ సంపత్ కుమార్ ఒత్తిడి తెచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. కమిషన్ ఇవ్వకుంటే పనులు జరగనివ్వమని, పనులు ఆపేస్తామని బెదిరించారని భ్రమర ఇన్ ఫ్రా వర్గాలు చెబుతున్నట్లు సమాచారం.

కేంద్ర నిధులతో జరిగే నేషనల్ హైవే పనుల్లో కూడా కమిషన్లు కావాలంటూ సంపత్ ఒత్తిడి తెచ్చారని ఆరోపణ వస్తోంది. రూ.8 కోట్లు కమిషన్ ఇవ్వకుంటే చంపేస్తానని బెదిరించినట్టు సంపత్ కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఇది నిజమైతే, ఇది కేవలం కమిషన్ వ్యవహారం కాదు, క్రిమినల్ బెదిరింపుగా పరిగణించాల్సి వస్తుందని న్యాయ నిపుణులు అంటున్నారు.

జనవరి 6న స్పాట్‌లో బెదిరింపులు - కారులో మారణాయుధాలతో వచ్చిన అనుచరుడు!

ఈ వ్యవహారంలో అత్యంత సంచలన అంశం జనవరి 6న జరిగిన ఘటన. రోడ్డు పనులు జరుగుతున్న స్థలానికి TS33E6768 అనే నంబరు గల కారులో సంపత్ అనుచరుడు ఆకేపోగు పీటర్సన్ వచ్చినట్టు చెబుతున్నారు. ఆయన మారణాయుధాలతో బెదిరించారని ఆరోపణ. పనులు జరగాలంటే 8 కోట్లు ఇవ్వాల్సిందేనని, లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారని సమాచారం. స్పాట్‌లో ఉన్న కార్మికులు, సిబ్బంది ఈ బెదిరింపులతో భయాందోళనకు గురైనట్టు తెలుస్తోంది. ఈ ఘటన తర్వాత భ్రమర ఇన్ ఫ్రా సంస్థ కాంట్రాక్ట్ పనులు ఆపేసింది.

పోలీసులకు ఫిర్యాదు - ఫిర్యాదు కాపీలే మాయం!

బెదిరింపులు భరించలేక భ్రమర ఇన్ ఫ్రా సంస్థ అధిపతి జగదీష్ ప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. జరిగిన బెదిరింపుల వివరాలతో, కారు నంబరుతో సహా ఫిర్యాదులో పేర్కొన్నారని సమాచారం. పనులు ఆపేసి, తమకు రక్షణ కల్పించాలని ఆయన పోలీసులను కోరినట్టు చెబుతున్నారు.

అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వంలో ఉన్న ముఖ్య నేతల నుండి ఆదేశాలు రావడంతో కేసు నమోదు చేయకుండా, ఫిర్యాదు కాపీలను మాయం చేసినట్టు సంచలన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం పోలీసు వ్యవస్థపై కూడా తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

ఒక సామాన్యుడు ఫిర్యాదు చేస్తే వెంటనే కేసు నమోదు చేసే పోలీసులు, అధికార పార్టీ నాయకుడి అనుచరుడిపై ఫిర్యాదు వస్తే ఎందుకు వెనక్కి తగ్గారనే ప్రశ్నలు వస్తున్నాయి. ఫిర్యాదు కాపీలు మాయం చేయడం వెనుక ఎవరి హస్తం ఉందనే దానిపై విచారణ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

బీఎం సందీప్‌కు కూడా షాక్ - మీనాక్షి స్థానంలో వచ్చి, వెళ్లిపోయారు!

ఈ జాబితాలో మరో సంచలనం బీఎం సందీప్ తొలగింపు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉన్న మీనాక్షి నటరాజన్ స్థానంలో ఇటీవలే బీఎం సందీప్‌ను నియమించారు. ఆయన నియామకం జరిగి కొద్ది రోజులు కూడా గడవక ముందే, మళ్లీ ఆయన పేరును కార్యదర్శుల జాబితా నుంచి తొలగించడం కాంగ్రెస్‌లో అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

బీఎం సందీప్ తొలగింపు వెనుక కూడా పార్టీలోని అంతర్గత పరిణామాలు, తెలంగాణ నాయకత్వంతో విభేదాలే కారణమని చెబుతున్నారు. మీనాక్షి నటరాజన్ తర్వాత తెలంగాణ బాధ్యతలను సమర్థంగా నిర్వహించే వ్యక్తి కోసం హైకమాండ్ మరోసారి ఆలోచన చేస్తోందని తెలుస్తోంది. ఒకేసారి ఇద్దరు కీలక నాయకులను తొలగించడం ద్వారా తెలంగాణలో పార్టీ వ్యవహారాల్లో హైకమాండ్ తన పట్టును మరింత బిగించాలని చూస్తోందని ఢిల్లీ వర్గాలు భావిస్తున్నాయి.

81 మందితో కొత్త జాబితా - హైకమాండ్ వ్యూహం ఏమిటి?

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 81 మందితో కూడిన నూతన కార్యదర్శుల జాబితా పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగమని చెబుతున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని యువతకు, కొత్త వారికి అవకాశం ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించింది.

ఈ జాబితాలో చాలా మంది కొత్త ముఖాలు ఉన్నాయి. పాతవారిలో కొందరిని తొలగించి, కొందరిని కొనసాగిస్తూ, పార్టీని మరింత చురుగ్గా మార్చాలని హైకమాండ్ భావిస్తోంది. ప్రతి రాష్ట్రానికి ఇన్‌ఛార్జిలను మార్చడం ద్వారా పార్టీలో జవాబుదారీతనం పెంచాలని చూస్తోంది.

రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో పార్టీలో అవినీతి ఆరోపణలు ఉన్నవారికి చోటు లేదని ఈ జాబితా ద్వారా స్పష్టం చేశారని పార్టీ నేతలు అంటున్నారు.

**తెలంగాణ నుంచి ఇద్దరికి అవక

అక్రమ కల్లు, నాటుసారా విక్రయాలపై ఎక్సైజ్ శాఖ ఉక్కు పాదం..

- గంజిపేటలో 39 లీటర్ల కల్లు ధ్వంసం..

- ఇర్కిచేడు తండాలో 2 లీటర్ల నాటుసారా స్వాధీనం..

- అక్రమ మద్యం కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి లింగాచారి



గద్వాల నవంబర్ 20 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లాలో అక్రమ కల్లు, నాటుసారా తయారీ,నిల్వ,విక్రయాల నియంత్రణకు ప్రత్యేక నిఘాతో నిరంతర దాడులు నిర్వహిస్తున్నామని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి లింగాచారి తెలిపారు. గద్వాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ కల్లు, నాటుసారా విక్రయాలపై అందిన ఫిర్యాదుల మేరకు అధికారులు తక్షణమే స్పందించి దాడులు నిర్వహించారని ఆయన వెల్లడించారు. గురువారం అందిన ఫిర్యాదు మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం గద్వాల పట్టణంలోని గంజిపేట ప్రాంతంలో దాడి నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన 39 లీటర్ల కల్లును గుర్తించి ధ్వంసం చేసిందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, గద్వాల ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కేటీ దొడ్డి మండలంలోని ఇర్కిచేడు తండాలో దాడులు నిర్వహించి 2 లీటర్ల నాటుసారాను (ఐడి లిక్కర్) స్వాధీనం చేసుకున్నారని, ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి లింగాచారి మాట్లాడుతూ, అక్రమంగా తయారు చేసే కల్లు,నాటుసారా ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే ప్రమాదం ఉందని, ముఖ్యంగా నాటుసారా వినియోగం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని, సామాజిక భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు.గద్వాల ఎక్సైజ్ స్టేషన్ పరిధితో పాటు జిల్లా వ్యాప్తంగా అక్రమ మద్యం కార్యకలాపాలు ఎక్కడ జరిగినా ఉపేక్షించబోమని, అలాంటి వాటికి పాల్పడే వారిని గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ కల్లు,నాటుసారా విక్రయాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. అక్రమ మద్యం నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎక్సైజ్ శాఖకు సహకరించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి లింగాచారి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో అక్రమ మద్యం కార్యకలాపాలకు తావులేకుండా నిరంతరం తనిఖీలు, దాడులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

డిమాండ్ ఉన్న కోర్సులతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

-టాస్క్ కేంద్రం,బస్తీ దవాఖానాను పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి నవంబర్-20(విజన్ ఆంధ్ర) : జిల్లాలోని యువతకు మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో నైపుణ్య శిక్షణ అందించి, వారికి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రాన్ని, పెద్దపల్లి పట్టణంలోని పదో వార్డు రంగంపల్లిలో ఉన్న బస్తీ దవాఖానాను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,టాస్క్ కేంద్రం ద్వారా మార్కెట్లో ప్రస్తుతం డిమాండ్ ఉన్న వివిధ కోర్సులను యువతకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా అవసరమైన నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణ కోర్సులను రూపొందించి అమలు చేయాలని సూచించారు. యువతకు కేవలం శిక్షణ అందించడమే కాకుండా, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. టాస్క్ కేంద్రం ద్వారా మరింత మంది యువతకు ప్రయోజనం కలిగేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం రంగంపల్లిలోని బస్తీ దవాఖానాను పరిశీలించిన కలెక్టర్, అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానాకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, వైద్య సిబ్బంది విధుల్లో సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రస్తుతం సీజన్ మారుతున్న నేపథ్యంలో జ్వరాల కేసులు పెరిగే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులను ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో టాస్క్ రీజినల్ మేనేజర్ కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప



గద్వాల నవంబర్ 20 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు సభాధ్యక్షులుగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి గట్టు తిమ్మప్ప మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని,విద్యార్థుల భవిష్యత్తుకు పుస్తక పఠనం ఎంతో కీలకమని పేర్కొన్నారు. నేటి ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థులు మొబైల్ ఫోన్ల వినియోగానికి మాత్రమే పరిమితం కాకుండా పుస్తక పఠనానికి కూడా తగిన సమయం కేటాయించాలని సూచించారు. పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞానం,ఆలోచనా శక్తి, భాషా పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే పఠన అలవాటును పెంపొందించుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం ప్రజల్లో,ముఖ్యంగా విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడమేనని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే ఇతర పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పాఠకులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారోత్సవాల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్నేహ మొదటి బహుమతి, రెండవ బహుమతి అభి శేఖర్ రెడ్డి,హారిక మూడవ బహుమతులు సాధించారు. చిత్రలేఖనం పోటీల్లో హారిక మొదటి బహుమతి, సుమయ్య,ఎస్. హారిక రెండవ బహుమతి, తరుణ్, స్నేహ మూడవ బహుమతులు పొందారు.ముగ్గుల పోటీల్లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మొదటి బహుమతి, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ రెండవ బహుమతి సాధించారు.క్విజ్ పోటీల్లో రాఘవేంద్ర మొదటి బహుమతి, అనూష, నరేంద్ర రెండవ బహుమతి, అరుణ్ కుమార్ మూడవ బహుమతి సాధించారు. బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డులో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మొదటి స్థానం, ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్ రెండవ స్థానం దక్కించుకుందని తెలిపారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తూ, బహుమతులు అందజేశారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాధాకృష్ణ,విశ్వేశ్వర హైస్కూల్ ప్రతినిధి, ధౌవులన్న, లక్ష్మీకాంతరెడ్డి,వెంకట్ రెడ్డి, గ్రంథాలయ పాఠకులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేలా అట్టహాసంగా జాతీయ యువజన క్రీడలు

- ఖేలో ఇండియా లోగో, మస్కట్ ఆవిష్కరించిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క

- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు




నిజామాబాద్, నవంబర్ 20 :(విజన్ ఆంధ్ర) విద్యార్థులు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా జాతీయ యువజన క్రీడా పోటీలను అట్టహాసంగా నిర్వహించాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి ధనసరి అనసూయ సూచించారు. ఖేలో ఇండియా నేషనల్ యూత్ గేమ్స్--2026లో భాగంగా నిజామాబాద్ జిల్లా వేదికగా డిసెంబర్ 13 నుంచి 17వ తేదీ వరకు టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. దాస్ నగర్ సమీపంలోని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ స్టేడియంలో ఈ పోటీలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా రూపొందించిన ఖేలో ఇండియా లోగో, మస్కట్ లను శుక్రవారం రాత్రి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జిల్లా ఇంచార్జి మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావు, క్రీడా పోటీలకు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న ట్రైనీ కలెక్టర్ పి.సురేష్, డిప్యూటీ మేయర్ సల్మా తహసీన్, డీ.ఆర్.ఓ గీత, డీ.వై.ఎస్.ఓ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో జరిగే ఈ క్రీడా పోటీల గురించి విద్యార్థుల్లో ఆసక్తిని కలిగించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను లాంచనంగా ప్రారంభించి, మంత్రి సీతక్క స్వయంగా సెల్ఫీ దిగారు. ఖేలో ఇండియా లోగోతో ముద్రించిన టీషర్ట్ లు, క్యాప్ లను ఆవిష్కరించి, ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఖేలో ఇండియా క్రీడా పోటీల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి కలెక్టర్ ఇలా త్రిపాఠి మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాల్లో జాతీయ యువజన క్రీడలు నిర్వహించనున్నదని తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ లో డిసెంబర్ 13 నుండి 17వరకు ఐదు రోజుల పాటు టేబుల్ టెన్నిస్ పోటీలు జరగనున్నాయని వెల్లడించారు. జాతీయ స్థాయి క్రీడలకు ఆతిథ్యమివ్వడం జిల్లాకు గర్వకారణమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా యువత, క్రీడాకారులకు క్రీడలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఖేలో ఇండియా క్రీడల విశేషాలు ప్రజలకు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు వేదికగా నిలిచే అవకాశాన్ని అదృష్టంగా భావిస్తూ, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా గొప్పగా నిర్వహించాలని అధికారులకు హితవు పలికారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని అన్నారు. జిల్లాలోని క్రీడా ప్రాంగణాలు, బస్టాండ్లు, ప్రధాన కూడళ్లలో ఖేలో ఇండియా లోగో, మస్కట్‌తో కూడిన కటౌట్లు, బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ క్రీడల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి క్రీడాస్ఫూర్తిని మరింతగా పెంపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి మున్సిపాలిటీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

- డిసెంబర్ 18 వరకు వార్డుల వారీగా నమోదు శిబిరాలు -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో నవంబర్ 20 (విజన్ఆంధ్ర) జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కామారెడ్డి మున్సిపాలిటీలో శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి సిద్దిపేటలో ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన నేపథ్యంలో, కామారెడ్డి పట్టణంలోని 38వ, 15వ వార్డులలో ఏర్పాటు చేసిన నమోదు శిబిరాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరి ప్రారంభించారు. – ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కుటుంబ యజమాని సహజంగా గానీ, ప్రమాదవశాత్తు గానీ మరణించినప్పుడు ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.04 కోట్ల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని, మరణ ధ్రువీకరణ పత్రం సమర్పించిన ఎనిమిది రోజుల్లోనే బాధిత కుటుంబ ఖాతాలో రూ. 5 లక్షలు జమ అవుతాయని వివరించారు. నమోదు సమయంలో నామినీ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయించుకోవాలని సూచించారు. మెప్మా, ఐకేపీ మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం ఈ నెల 26న కళాభారతిలో ప్రారంభమవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒకరికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించేలా ఈ పథకాన్ని సమగ్రంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, ఎలాంటి దరఖాస్తు ఫారాలు నింపాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో నమోదు శిబిరాలు ప్రారంభమయ్యాయని, కామారెడ్డి మున్సిపాలిటీలోని 49 వార్డులతో పాటు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో డిసెంబర్ 18 వరకు దశలవారీగా శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గిరి మాట్లాడుతూ, కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. అర్హులందరూ తమ వార్డులలో ఏర్పాటు చేసిన నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 38వ, 15వ వార్డులలో మొదటి విడతలో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అధికారులు నమోదు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నమోదుకు సంబంధించిన ముఖ్య వివరాలు

బీమా మొత్తం: సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ. 5 లక్షలు.

అర్హత: ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒకరు.

వెంట తీసుకురావాల్సినవి: ఆధార్ కార్డు, రేషన్ కార్డు, వాడుకలో ఉన్న మొబైల్ నంబర్.

దరఖాస్తు ఫారం: అవసరం లేదు. వార్డు అధికారులు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.

నిర్ధారణ: నమోదు పూర్తయిన వెంటనే లబ్ధిదారుల మొబైల్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది.

శిబిరాలు: ఆదివారాలు, సెలవు దినాలు మినహా డిసెంబర్ 18, 2026 వరకు ప్రతి వార్డులో మూడు రోజుల పాటు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ పర్వత, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్, 15వ వార్డు కౌన్సిలర్ అనిత, వార్డు కౌన్సిలర్లు, వార్డు అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

ఇందిరా కుటుంబ జీవిత బీమా పోస్టర్ల ఆవిష్కరణ

- శిబిరాలకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి





వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆవిష్కరించారు.ఈ వారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తన చాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ తో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల్లో శనివారం, నవంబర్ 21వ తేదీ ఉదయం 11 గంటల నుంచి క్యాంపు విధానంలో ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామం నుంచి జిల్లావ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.అర్హులైన లబ్ధిదారులందరూ తమ వార్డు, జీపీ పరిధిలోని క్యాంపులకు వెళ్లి రేషన్ కార్డు వివరాలను అందించి, బీమా పథకంలో తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని తెలిపారు. కుటుంబ పెద్ద పేరుతో జీవిత బీమా నమోదు చేయాలని, బీమా పొందే వ్యక్తి నామినీ వివరాలను ఆన్ లైన్ లో ఎలాంటి తప్పులు లేకుండా, పక్కాగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.క్యాంపులకు వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వం నిర్దేశించిన వెబ్ పోర్టల్, యాప్ ద్వారా ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన వివరాలను, లబ్ధిదారుల సమాచారాన్ని నమోదు చేసి, నమోదు ప్రక్రియపై వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన ఐదు మంది కుటుంబ యజమానులకు ఆన్ లైన్ లో ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం కింద నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, సీపీఓ హరికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద కుటుంబాలకు అండ.....

- మెప్మా పి డి సి వి ఎన్ రాజు,మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ పట్టణంలోని 1వ వార్డు మహాలక్ష్మివాడ, 18వ వార్డు రణదివ్యా నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కుటుంబాలకు కష్టకాలంలో 5లక్షల ఆర్థిక భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సి వి ఎన్ రాజు స్పెషల్ ఆఫీసర్ కలీం గారు వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు హోంగార్డు అరాచకం 15 ఏళ్లుగా వేధింపులు



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్20(విజన్ ఆంధ్ర) ; వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బొట్ల ఆశీర్వాదం స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మా కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేయడం జరుగుతుంది వారసత్వంగా మా నాన్నగారు పర్వతగిరి రిజర్వాయర్ కింద (రామన్న మిట్ట)సంపాదించిన ఆస్తి పంపకాల విషయంలో అనవసరంగా జోక్యం చేసుకొని భూపంపకాలు జరగకుండా అడ్డుపడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ భూమి పంచాయతీకి సంబంధించిన విషయం గూర్చి అనేకసార్లు ఫిర్యాదు చేసిన అధికారులకు మాయ మాటలు చెప్పి ఇట్టి తగాదాలు పరిష్కారం కాకుండా అడ్డుపడమే కాకుండా మా అన్న తమ్ములు అందరికీ పంచాయతీ పెట్టిస్తున్నాడు, పర్వతగిరి మెయిన్ రోడ్డు నుండి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ వాటర్ ప్లాంట్ వెళ్లే దారిలో మా నాన్నగారు పంచి ఇచ్చిన నా ఇంటి స్థలం 153 గజాలు కాగా నా అవసర నిమిత్తం మా అన్న గారి దగ్గర తన వాటాగా వచ్చిన 153 గజాలు కొనుగోలు చేయడం జరిగింది . దీంతో నాకు అక్కడ రెండు ప్లాట్లు ఉండవలెను మిగతా మా అన్న తమ్ములకి ఉన్న స్థలం పొడవుగాని అడ్డం గానీ నాకు ఉండవలెను, కాని దీనిలో కొంత మేరకు స్థలం ఆశీర్వాదం కబ్జా చేసుకోవడం జరిగింది దీంతో నేను సదరు కుల పెద్ద మనుషులకు మరియు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పంచాయతీలో కూర్చొని మాట్లాడుకుందాం అని మాకు సంబంధించిన నెక్కొండ రోడ్డులో ఉన్న కొంత భూమి ఇతరులు కొనుగోలు చేయడం ద్వారా 2017 -18 సంవత్సరంలో 80 వేల రూపాయలురాగ నా వాటా 10000 దనాన్ని ఇవ్వకుండా పంచాయతీ కోసం అప్పటి స్థానిక సర్పంచ్, పర్వతగిరి మాదిగ కుల పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుందాం అని చెప్పి 2019 నుండి ఇప్పటివరకు దాటవేత ధోరణిలో ప్రవర్తించడం జరుగుతుంది.పర్వతగిరి జమ్మి చెట్టు వద్ద ఉన్న మా అన్న తుమ్ముల ఇంటి స్థలం కూడా అమ్ముకోకుండా అడ్డు పడుతున్నాడు.అదే విధంగా ఈ భూమి నాదిరా నువ్వు ఏం చేసుకుంటావో చేసుకో నీకు దిక్కున దగ్గర చెప్పుకో అని తను తన భార్య రజిత చెప్పుకోడానికి వీలుకాని మాటలు అనుకుంటూ తరచు గొడవకి దారి తీసే విధంగా ప్రవర్తించడం జరుగుతుంది నేను స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నాను నాకు ఎస్ఐలు సీఐలు ఉన్నతాధికారులు తెలుసు నువ్వు ఏం చేయలేవు నన్ను అని బెదిరింపులకు గురి చేస్తున్నాడు కావున నాయందు దయ తలచి ఇట్టి భూమి విషయంలో, నాకు నా కుటుంబ సభ్యులకు అతని కుటుంబ సభ్యుల నుంచి హాని ఉండి కావున చట్టరీత్య చర్య తీసుకుని నాకు న్యాయం చేయగలరని బోట్ల కొమరయ్య కోరారు.

తెలంగాణలో బీజేపీ అసలైన ఆట మొదలైంది: కిషన్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. తెలంగాణ రాజకీయాల్లో ఇకపై భారతీయ జనతా పార్టీ అసలైన ఆట ప్రారంభమవుతుందని సంచలన ప్రకటన చే

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 20 విజన్ ఆంధ్ర : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పాఠకులు, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు ప్రయోజనకరంగా ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశానికి రిటైర్డ్ గ్రంథాలయ అధికారి రాజేంద్రప్రసాద్, గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో విద్య, పఠనానికి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు వివిధ అంశాలపై జ్ఞానాన్ని అందించే విజ్ఞాన కేంద్రాలని, విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా పుస్తకాలను చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు ఎస్.మురళి, ఎస్.రామారావు, వి.గోపయ్య, ఎం.రాజు, సిహెచ్.అనిల్, సహాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సొంత స్థలం లేనివారికి ఇళ్లు కట్టివ్వాలి

- స్పెషల్ ఫండ్ ఇస్తే మరింత అభివృద్ధి

- చేయూత పింఛన్ పంపిణీ కార్యక్రమంలో

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..



నిజామాబాద్ నవంబర్20:(విజన్ ఆంధ్ర) అర్బన్ నియోజకవర్గంలో స్థల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, స్థలం లేని వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం చేయూత పింఛన్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్బన్ నియోజకవర్గంలో మొత్తం సుమారు 38 వేలమంది స్థలాలు లేని వారు ఉన్నారన్నారు. వారందరికీ స్థలం కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో నూతన పింఛన్ కోసం 4,717 మంది దరఖాస్తు చేసుకుంటే 3,564 మదికి మంజూరయ్యాయన్నారు. మిగిలిన వారికి కూడా పరిశీలించి పింఛను అందేలా చూడాలన్నారు. అలాగే ఇటీవల కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి మరమ్మతులు చేయించి లబ్ధిదారులకు అందించాలన్నారు. అర్బన్ లో అనేక సమస్యలు ఉన్నాయని, ఇంచార్జి మంత్రిగా పరిష్కరించాలని ఎమ్మెల్యే చెప్పారు. ప్రధానంగా క్రీడా స్టేడియం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, కళాభారతి పూర్తి చేయాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు స్థల సేకరణ చేయాలని, ఇప్పటికే అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే నియోజకవర్గానికి స్పెషల్ ఫండ్ ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కానీ నిజామాబాద్ అర్బన్ కు మూడేళ్ళయిన ఒక్క రూపాయి అందలేదన్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఫండ్ అందజేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మంత్రి దనసరి సీతక్కకు వినతిపత్రం అందజేశారు.

జవహర్ నగర్ గ్రామ కంఠం పరిధిలో... నివసిస్తున్న అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయండి.

- జిల్లా కలెక్టర్ ను కోరిన డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



జవహర్ నగర్, నవంబర్ 20: విజన్ ఆంధ్ర:జవహర్ నగర్ పరిధిలో ఎన్నో ఏళ్లుగా నివాస ఉంటున్న పేద కుటుంబాలకు తక్షణమే న్యాయం చేయండి అని మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కోరారు. శుక్రవారం ఆయన, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడు తూ...జవహర్ నగర్ గ్రామకంఠం 330 ఎకరాల్లో నివసిస్తున్న అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. గతంలో రెవెన్యూ శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ హయాంలో జారీ చేసిన పట్టాలు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ అందించిన తెలంగాణ పట్టాలు, డోర్ నెంబర్లు, విద్యుత్ బిల్లుల వంటి ఆధారాలు ఉన్న కుటుంబాలన్నింటినీ అర్హులుగా పరిగణించి ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింపజేయాలని ఆయన కోరారు. గ్రామ కంఠం పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ఇంటి నిర్మాణాల కోసం మున్సిపల్ అనుమతులు మంజూరు చేయాలని, ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రజాసమస్యలను, అభివృద్ధి పనులు, ప్రజలు ఎదురవుతున్న ఇబ్బందులపై కలెక్టర్ తో చర్చించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వజ్రేష్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.


ఆలయ అభివృద్ధికి రూ. 2 లక్షల విరాళం



కీసర, నవంబర్ 20, విజన్ ఆంధ్ర : బండ్లగూడ దేవాలయాల అభివృద్ధి కోసం మలిరెడ్డి సుధాకర్ రెడ్డి, దాసరి రమేష్ రెడ్డి సంయుక్తంగా రూ. 2 లక్షలు విరాళముగా ఇచ్చారు. దేవాలయాల కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు . దేవాలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ కొత్త భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ గండి యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ భూక్యా నాను నాయక్, కమిటీ ప్రధాన కార్యదర్శి బోయిని రాజు, గండి అంజయ్య గౌడ్, ఠాకూర్ గోవింద్ సింగ్, లింగాల కనకయ్య టి కిట్టు సింగ్ టి మహేందర్ సింగ్, నర్సింగ్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్



బెల్లంపల్లి నవంబర్ 20 విజన్ ఆంధ్ర జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు దీపక్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, వైద్య సేవలు, సిబ్బంది హాజరు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా హాజరు రిజిస్టర్‌లో తన హాజరును నమోదు చేసుకోవాలని, హాజరు వివరాలను ప్రతిరోజూ ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందుగానే పిల్లల వివరాలను సిద్ధం చేసుకోవాలని, సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకులు ఆయా ఉపకేంద్రాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. గర్భిణులందరినీ 100 శాతం నమోదు చేసి, వారికి క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందేలా చూడాలని ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ పోర్టల్‌లో ప్రతి వివరాన్ని తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వ్యాక్సిన్ అందించి, వారి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, అనవసర సిజేరియన్ ప్రసవాలను తగ్గించేందుకు “ముద్దు సాధారణ ప్రసవం -- వద్దు అనవసర సిజేరియన్” అనే నినాదంతో గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-సంజీవని కార్యక్రమంలో 100 శాతం నమోదు సాధించాలని, రోగుల వివరాలు, వారికి అందిస్తున్న మందుల వివరాలు, మందుల నిల్వలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జాతీయ కుష్ఠు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి సరైన చికిత్స అందించాలని సూచించారు. పిల్లలలో కుష్ఠు వ్యాధి లక్షణాలు గుర్తించినట్లయితే వారి వివరాలను నమోదు చేసి, పిల్లల వైద్య నిపుణుల ద్వారా పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అసంక్రమిత వ్యాధులకు సంబంధించిన వివరాల నమోదు, వ్యాధిగ్రస్తుల గుర్తింపు, మందుల పంపిణీ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య సిబ్బంది ప్రభుత్వ వైద్య ఆరోగ్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి వారం వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ నిర్వహించే సమీక్ష సమావేశానికి ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. దివ్య, డా. రేవంత్, డా. అనిల్, డా. జాహ్నవి, వైద్య సిబ్బంది, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ తదితరులు

దివ్యాంగుల ఉన్నతికి స్నేహ సొసైటీ సేవలు అభినందనీయం

- విలీన విద్యా కేంద్రాన్ని ప్రారంభించిన

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య.



నిజామాబాద్ నవంబర్20:(విజన్ ఆంధ్ర) : దివ్యాంగుల ఉన్నతికి స్నేహ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. దివ్యాంగులు దేవుడు ప్రసాదించిన వరంగా భావించి మనోధైర్యంతో జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామా నగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విలీన విద్యా కేంద్రం, ఆటిజం ,హైపర్ ఆక్టివ్ డిసార్డర్, చదువులో వెనుకబాటుతనం విద్యార్థుల ఉన్నతి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన నూతన విలీన విద్య కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కు స్నేహ సొసైటీ బాధ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం నూతన భవనంలోని తరగతి గదులను ప్రారంభించారు. తదుపరి దివ్యాంగ విద్యార్థులకు అందించే విద్య, ఇతర విషయాలను భవనంలోని తరగతి గదులను పరిశీలించి ఏ విధంగా వారికి వ్యాయామం, శిక్షణ, విద్య అందిస్తున్నారని ఉపాధ్యాయులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య మాట్లాడుతూ, భగవంతుడు మనకు ఏ విధంగా జన్మనిచ్చినప్పటికీ మనకు అంగవైకల్యం , మానసిక బుద్ధిమాంద్యం లాంటివి ఉన్నాయని బాధపడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడు ఇచ్చిన జన్మలో మనం ఏం సాధించ గలుగుతామని అనే దిశగా అడుగులు వేసి ముందుకు వెళ్లాలని మనో ధైర్యాన్ని కల్పించారు. అదేవిధంగా ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు అంగవైకల్యంతో జన్మించారని నిరుత్సాహపడరాదని తెలిపారు. ముఖ్యంగా వారిని జన్మించిన తరువాత వారి నడవడికను గమనించి సరైన వైద్యులచే వైద్యంతో పాటు సదరు బాలుడు ఆసక్తి ఏ వైపు చూపుతున్నాడో గమనించి ఆ దిశగా సరైన ప్రోత్సాహాన్ని అందిస్తే ఉన్నత శిఖరాలు సైతం అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు.. ఒక ఇంట్లో ఒక్కరు దివ్యాంగుడు ఉన్నప్పటికీ భరించలేక నిర్లక్ష్యం వహించిన ఘటనలు లేకపోలేవన్నారు. అలాగే సకలాంగులైనప్పటికీ వారిని సరైన నడవడికలు నడిపించకపోవడంలో తల్లిదండ్రుల వైఫల్యం కూడా అంతే ఉంటుందన్నారు.. అలాంటిది ఒక మానసిక దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం కొన్ని సంవత్సరాలుగా వారి నడవడికను గమనిస్తూ వారి తల్లిదండ్రుల ప్రోద్బలంతో దివ్యాంగుల ఉన్నతి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు సిద్దయ్య, జ్యోతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ పోలీస్ శాఖ తరపున సైతం దివ్యాంగుల ఉన్నతి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని సూచించారు. పోలీస్ శాఖకు సంబంధించి సమావేశాలు ఏర్పాటు చేసుకోని పోలీస్ పనితీరు అలాగే పోలీస్ శాఖ ఏ విధంగా పనిచేస్తుందని విషయాలు పట్ల విద్యార్థులకు కూడా తెలియపరుస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కొండారెడ్డి వైస్ చైర్మన్ కనకయ్య మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- యువత నషాకు దూరంగా ఉండాలి



శేరిలింగంపల్లి.నవంబర్ 20: (విజన్ ఆంధ్ర) : ఈ ఆదివారం ఉదయం 6 గంటల నుండి నషా ముక్త్ భారత్ -- డ్రగ్స్ రహిత భారతదేశం అనే నినాదంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమై హైటెక్స్ మెయిన్ గేట్ వరకు కొనసాగనున్న సైక్లింగ్ రైడ్ లో యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సైక్లింగ్ ఔత్సాహికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి నషా ముక్త్ భారత్ నినాదంతో అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైక్లింగ్ రైడ్ కు పోస్టర్ ను విడుదల చేసిన..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22-11-2026, ఆదివారం ఉదయం 6 గంటల నుండి నషా ముక్త్ భారత్ -- డ్రగ్స్ రహిత భారతదేశం నినాదంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రారంభమై హైటెక్స్ మెయిన్ గేట్ వరకు కొనసాగనున్న సైక్లింగ్ రైడ్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి , శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, మాదకద్రవ్యాల వ్యసనం యువత జీవితాలను, కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రీడలు, వ్యాయామం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, డ్రగ్స్ రహిత భారతదేశ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు అక్షయ స్ఫూర్తి ఫౌండేషన్ చేపడుతున్న ఈ సైక్లింగ్ రైడ్ అభినందనీయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సైక్లింగ్ ఔత్సాహికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీశైలం కురుమ, రాజు శెట్టి, రాజశేఖర్, సిద్దు, శ్రీను, మరియు ఇతర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడిదాన్‌పల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామసభ

- రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అవకాశం: ఎంపీడీవో శంకర్



చౌటకూర్ నవంబర్ 20 (విజన్ ఆంధ్ర):- చౌటకూర్ మండల పరిధిలోని తాడిదాన్‌పల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే. శంకర్ హాజరై పథకానికి సంబంధించిన వివరాలను గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ.. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం నుంచి ఒకరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రూ.5 లక్షల బీమా పొందే అవకాశం ఉందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారి నుంచి 59 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నవారు ఈ పథకానికి అర్హులని వివరించారు.అర్హత కలిగిన రేషన్ కార్డు దారులందరూ అవసరమైన వివరాల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మను సంప్రదించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ గ్రామసభలో ఉపసర్పంచ్ మౌలానా, పంచాయతీ కార్యదర్శి సిద్ధమ్మ, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

మాట్లాడే బొమ్మతో పిల్లలను ఆకట్టుకున్న డీసీపీవో ఓంకార్

ములుగు, నవంబర్ 20: బాలలకు ఆనందకరమైన బాల్యాన్ని అందిస్తేనే రేపటి ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమని వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కృష్ణవేణి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు, ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా సంక్షేమ అధికారి ఇ.పి. ప్రేమలత అధ్యక్షత వహించారు.

ఓంకార్ అవగాహన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ

ఈ వేడుకల్లో అందరినీ ఆకట్టుకున్నది జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్ నిర్వహించిన అవగాహన కార్యక్రమం. మాట్లాడే బొమ్మ ద్వారా ఆయన పిల్లలకు సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శ గురించి చాలా సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. ఏ స్పర్శ సరైందో, ఏ స్పర్శ ప్రమాదకరమో, అలాంటి పరిస్థితి ఎదురైతే భయపడకుండా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా 1098కు చెప్పాలని పిల్లలకు అర్థమయ్యేలా చెప్పారు. బొమ్మ మాట్లాడుతుండగానే పిల్లలు ఉత్సాహంగా స్పందించారు. ప్రశ్నలు అడిగి తమ సందేహాలు తీర్చుకున్నారు. పిల్లల భద్రతపై ఓంకార్ ఇచ్చిన ఈ అవగాహన కార్యక్రమానికి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల నుంచి ప్రత్యేక ప్రశంసలు లభించాయి.

ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణవేణి మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడటం ప్రభుత్వం, తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. సమస్యలు ఎదురైతే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181, 100 నంబర్లకు తెలియజేయాలని సూచించారు. డీఎంహెచ్ఓ గోపాలరావు, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ కె. వసుధ, జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత మాట్లాడుతూ, పౌష్టికాహారం, లక్ష్యం, క్రమశిక్షణతో చదివితే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, పాటలు అలరించాయి. ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఈఓ సిద్ధార్థ రెడ్డి, డీఆర్‌డీఓ, జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యుడు సుభాష్, డీసీఆర్‌బీ డీఎస్పీ కిషోర్ కుమార్, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



యాపల్‌గూడలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ,

- ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షి షా, ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

- అనంతరం ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన అతిథులు..



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20(విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్‌గూడ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు కలిసి ఘనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ , ఆదివాసీ వీరుడు కొమురం భీమ్ విగ్రహాలకు నేతలు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వివో భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడంతో పాటు, నూతన గ్రంథాలయం (లైబ్రరీ) మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాలను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఎంపీడీవో వంశీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి నజిమా, స్థానిక సర్పంచ్ నిరోషా, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి - జేఏసీ నాయకులు

మల్కాజ్గిరి /జనవరి -25(విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి యూపీఏ ప్రభుత్వం విఫలమైందని మల్కాజ్గిరి జేఏసీ నాయకులు వెంకన్న తీవ్రంగా మండిపడ్డారు. సర్కిల్ పరిధిలోని మల్కాజిగిరి చౌరస్తాలో తెలంగాణ సాధన కోసం స్థానిక టిఆర్ఎస్, జేఏసీ, సిపిఐ, బిజెపి నాయకులు ఆధ్వర్యంలో శనివారం నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 28వ తేదీ లోపు తెలంగాణ పై స్పష్టమైన ప్రకటన ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. నిర్ణత గడువులోగా ప్రకటన చేయకపోతే జరగబోయే పరిణామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనే బాధ్యత వహించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మురుగేష్, కృష్ణ కృష్ణమూర్తి యాదగిరి ప్రియతన్ రాము బంగారు మల్లేష్ చారి, జే. వెంకటేష్, ఎల్లన్న, ఆంజనేయులు, శ్రీనివాస్, వెంకటయ్య,చంద్రకాంత్, రాజు, మూర్తి రాందాస్ సంతోష్, దొమ్మటి కిరణ్ కుమార్ రావు, శ్రీనివాస్, కృష్ణ మాదిగ, మధు మహేష్ ప్రవీణ్ ఓంకార్ మైత్రినాథ్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు

టెంటు తొలగించిన పోలీసులు

పార్టీల అతీతంగా టిఆర్ఎస్, జేఏసీ, బిజెపి, సిపిఎం, సిపిఐ, నాయకులు చేసి నాయకులు మల్కాజ్గిరి చౌరస్తాలో నిరాహార దీక్ష చేపట్టేందుకు టెంటు ఏర్పాటు చేసుకున్న వారు మల్కాజ్గిరి సిఐ వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తూ టెంటు తొలగించడం జరిగింది మల్కాజ్గిరి చౌరస్తాలో గొడుగుల సహాయంతో నిరాహార దీక్ష చేస్తున్న నాయకులు.

తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల ఉద్యోగ భద్రత కోసం మానవహారం.



నిజామాబాద్ నవంబర్ 20:(విజన్ ఆంధ్ర) : కాంట్రాక్ట్ అధ్యాపకుల ఉద్యోగ భద్రత, సర్వీసు పరిరక్షణ, న్యాయబద్ధమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఐక్యంగా మానవహారంగా ఏర్పడి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నో సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాల్లో భోదిస్తు పరిశోధన రంగాల్లో విశేష సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హతలు మరియు సర్వీసు నిబంధనలకు అనుగుణంగా రెగ్యులరైజేషన్ ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా యూజీసీ నిబంధనల ప్రకారం వేతనాలు, సర్వీసు ప్రయోజనాలు కల్పించి, కాంట్రాక్ట్ అధ్యాపకుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాకిషన్, డాక్టర్ దత్తాహరి, డాక్టర్ కిరణ్ రాథోడ్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ కోపిరాజు మోహన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ జలంధర్, డాక్టర్ నరసింహ, నాగేంద్రబాబు, అపర్ణ, శ్వేత, రమ్య, పద్మ, నేత, రామలింగం, ఆనంద్, సందీప్, నర్సయ్య, మోహన్ తదితర కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు. తరగతులకు, విద్యార్థుల విద్యా కార్యక్రమాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అధ్యాపకులు తెలిపారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే

-జర్నలిస్టుల ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

-ఇళ్ళస్థలాల సాధనకై ధర్నా చేసిన జర్నలిస్టులు







హైదరాబాద్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరాం అన్నారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పోరాటానికి తన మద్దతు ఉంటుందని,ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. శుక్రవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధనకై గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో పాల్గొన్న ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, పేద ప్రజల మాదిరిగా జర్నలిస్టులు కూడా పేదలేనని, వీరికి కూడా ప్రభుత్వం ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కోరారు. ధర్నా కు అధ్యక్షత వహించిన సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కోసం 18 ఏళ్ళుగా సొసైటీ పోరాడుతుందని, గత ప్రభుత్వాలు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. జర్నలిస్టు సంఘం పేరుతో కొందరు సోకాల్డ్ జర్నలిస్టు నాయకులు తమ సొసైటీ పట్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి చర్యలను సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ళస్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షురాలు హేమ సుదర్శన్, జై స్వరాజ్ పార్టీ అధ్యక్షుడు కాసాని శ్రీనివాస్ గౌడ, టీజేఎస్ అధికార ప్రతినిధి సలీమ్ పాషా, నగర అధ్యక్షుడు ఎం.నర్సయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు ఆనంచిన్ని వెంకటేశ్వర రావు, ఆలిండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, సీనియర్ మహిళా జర్నలిస్టు ప్రియా చౌదరి తదితరులు పాల్గొని ధర్నాకు మద్దతు తెలియజేస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ ధర్నాలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు కుంచం శ్రీనివాస్, వి. రవికుమార్, ఎం. రవికుమార్,సొసైటీ డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, వీరేశం, మహిళా జర్నలిస్టులు సీబీ లక్ష్మీ, నాగవాణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రెడ్‌క్రాస్ సేవలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- యువతను మానవతా సేవల్లో పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం

- రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ఎం. రమేష్, కె. ప్రసాద్ రావు



హైదరాబాద్ నవంబర్ (20)విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేసి, దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్ర శాఖగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు (హనుమకొండ), ఎం. రమేష్ (మేడ్చల్), కె. ప్రసాద్ రావు (ములుగు) తెలిపారు, రెడ్‌క్రాస్ సేవలు కేవలం రక్తదాన కార్యక్రమాలకే పరిమితం కాకుండా, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, తలసేమియా బాధితులకు అండగా నిలవడం, సామాజిక సంక్షేమ కార్యక్రమాల వరకు విస్తరించేలా సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జిల్లా పాలక మండళ్ల సహకారంతో సేవా కార్యక్రమాలను బలోపేతం చేస్తామని, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, యువజన సంఘాల సమన్వయంతో రెడ్‌క్రాస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తామని వెల్లడించారు, ముఖ్యంగా యువత, విద్యార్థులను మానవతా సేవల్లో భాగస్వాములను చేస్తూ నషా ముక్త్ భారత్, టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాలతో పాటు రక్తదానం, ఆరోగ్య అవగాహన, విపత్తుల నిర్వహణ వంటి కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు, జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను క్రియాశీలం చేసి విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, మానవతా విలువలను పెంపొందిస్తామని చెప్పారు, అలాగే రక్తదాతల సంఖ్యను పెంచడంతో పాటు అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించే వ్యవస్థను బలోపేతం చేస్తామని, ఆరోగ్య శిబిరాలు, వైద్య సేవలు, విపత్తు సహాయక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు, రెడ్‌క్రాస్ సంస్థపై ప్రజల్లో మరింత విశ్వాసం కలిగించేలా పారదర్శకత, జవాబుదారీతనం, సమన్వయం, సేవా స్ఫూర్తికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి జిల్లాలో పటిష్టమైన సేవా వ్యవస్థను నిర్మిస్తామని స్పష్టం చేశారు, ప్రభుత్వ సహకారం, జిల్లా పాలక మండళ్ల భాగస్వామ్యం, ప్రజల ఆదరణతో గ్రామస్థాయి వరకు సేవలను విస్తరిస్తామని ధీమా వ్యక్తం చేశారు, మానవతా సేవే మన ధ్యేయం ప్రాణాలను కాపాడటమే మన లక్ష్యం అనే రెడ్‌క్రాస్ ఆశయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ, సమిష్టి కృషితో తెలంగాణను మానవతా సేవల్లో దేశానికే ఆదర్శంగా నిలుపుతామని రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పునరుద్ఘాటించారు.

మేడ్చల్ జిల్లా లో ఏసీబీ అధికారుల మెరుపు దాడులు

- రూ.30 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వార్డు ఆఫీసర్.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 20 (విజన్ ఆంధ్ర బ్యూరో): రావల్‌కోల్ వార్డు ఆఫీసర్ రవీందర్ రెడ్డిపై ఏసీబీ ట్రాప్. అసెస్మెంట్ పనికి లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. ఎల్లంపేట్ మున్సిపల్ ఆఫీసులో ఏసీబీ అధికారుల తనిఖీలు.

నిజామాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

- జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క

- త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి నివేదిస్తామని వెల్లడి

- ఆర్మూర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరీ పత్రాలు పంపిణీ







నిజామాబాద్, నవంబర్ 20 :(విజన్ ఆంధ్ర) వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేయూత పథకం కింద ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లను మంత్రి సీతక్క లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నిజామాబాద్ జిల్లా ఆశించిన విధంగా అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గత మూడు సంవత్సరాల నుండి రోడ్ల నిర్మాణాలు తదితర వాటికి నిధులు కేటాయిస్తున్నామని, అయితే ఇంకనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాల్సి ఉందని తెలిపారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిగి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అవుతామని, ఈ ప్రాంత పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా నివేదిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే చేయూత పథకం కింద వివిధ వర్గాల వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి కూడా కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ఇదే తరహాలో బీడీ కార్మికులకు సంబంధించి కూడా వారిని అన్ని విధాలుగా ఆదుకునేలా త్వరలోనే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, స్వయం సహాయక సంఘాలకు ఇతోధికంగా ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. మహిళలు సంఘాలలో సభ్యులుగా చేరి ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు వ్యాపార లావాదేవీల నిర్వహణకు ఊతమందిస్తోందని గుర్తు చేశారు. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లను వెచ్చిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అన్నారు. గత పాలకులు అనాలోచిత విధానాలతో ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులకు ప్రతీ నెల 6వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ఎక్కడ కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విజన్ తో కృషి చేస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర విమానయాన శాఖ మంత్రిని కలుస్తామని, డిచ్ పల్లిలో అన్ని వసతులతో కూడిన అతిథి గృహం నిర్మాణానికి, నిజామాబాద్ నగర మాస్టర్ ప్లాన్ అమలు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి 3150 మందికి నూతనంగా చేయూత పెన్షన్ లు జారీ కాగా, మంత్రి సీతక్క పలువురికి లాంచనంగా మంజూరీ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఆర్మూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ లహరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో ఆపన్నహస్తం..!!

- ఇంటికి భరోసా.. వీధికి అభివృద్ధి

- పేదలకు భీమా.. పట్టణానికి ప్రగతి

- ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- విప్, ఎమ్మెల్యే విజయరమణారావు





పేదవాడి కన్నీరు తుడిచే సంక్షేమ కవచం!

పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోతే కలిగే ఆవేదన వర్ణనాతీతం. ఆ కన్నీటిని తుడిచి, ఆర్థిక అభద్రత నుండి ప్రతి కుటుంబాన్ని గట్టెక్కించేందుకే ప్రజా ప్రభుత్వం 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఉద్వేగభరితంగా అన్నారు. ఇది కేవలం ఒక ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ఆపద సమయంలో పేదవాడి గుండెకు ధైర్యాన్నిచ్చే ఆపన్నహస్తమని ఆయన అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని 11వ వార్డు రంగంపల్లి బస్తీ దవాఖాన వద్ద 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకం పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ ప్రొసీడింగ్స్‌ను ఆయన స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. "ప్రతి ఇంటికీ ఆర్థిక భరోసా కల్పించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పం. కష్టకాలంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలబడటమే నిజమైన ప్రజాపాలన. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ భవిష్యత్తుకు రక్షణ కవచంలా నిలిచే ఈ పథకంలో పేరు నమోదు చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. సంక్షేమ ఫలాలు చిట్టచివరి లబ్ధిదారుడికి సైతం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.

ప్రగతి బాటలో 3వ వార్డు.. రూ.30 లక్షలతో సీసీ రోడ్డు!

అనంతరం పట్టణంలోని 3వ వార్డు గౌరెడ్డిపేట రోడ్డు రైల్వే గేటు వద్ద రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన (శిలాఫలకం ఆవిష్కరణ) చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..
మౌలిక వసతులే ప్రాధాన్యం: పట్టణంలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నామన్నారు.

వర్షాకాల కష్టాలకు చెక్:

ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో స్థానికుల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, వర్షాకాలంలో ఎదురయ్యే బురద, నీటి నిల్వ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

నాణ్యతలో రాజీ వద్దు:

అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక కౌన్సిలర్లు అనూష మహేందర్, అక్కేపల్లి సుజాత క్రాంతి, ఇతర వార్డు కౌన్సిలర్లు, పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మెప్మా ఆర్పీలు, పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఖాకీ కవాతు.. చట్టం పంజా..!!

- 76 కేసుల్లో 112 మంది నేరస్తులకు జైలు శిక్షలు

- బాధితుల కన్నీళ్లకు ఊరట

- శాస్త్రీయ దర్యాప్తుతో నేరస్తుల గుండెల్లో దడ

- సీపీ నేతృత్వంలో 'మిషన్ జస్టిస్'



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర): న్యాయం ఆలస్యం కావొచ్చేమో కానీ.. అంతం కాదని రామగుండం పోలీస్ కమిషనరేట్ మరోసారి నిరూపించింది. అన్యాయానికి గురై, కన్నీళ్లతో పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన బాధితులకు అండగా నిలుస్తూ.. నేరం చేసి దర్జాగా తప్పించుకోవాలనుకున్న అక్రమార్కుల ఆటకట్టించింది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పర్యవేక్షణలో పటిష్టమైన దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణతో ఈ ఏడాది ఏకంగా 76 కేసుల్లో 112 మంది నేరస్తులకు న్యాయస్థానాలు కఠిన శిక్షలు ఖరారు చేశాయి.
కఠిన శిక్షలతో నేరస్తులకు చెక్!
కేవలం కేసులు నమోదు చేయడమే కాదు, కోర్టుల్లో నేరం నిరూపించి నేరస్తులను కటకటాల వెనక్కి పంపడంలో రామగుండం పోలీసులు, ప్రాసిక్యూషన్ అధికారులు అద్భుత సమన్వయం ప్రదర్శించారు. 2026లో కాంటెస్టెడ్ కన్విక్షన్ కేసుల్లో కోర్టులు విధించిన శిక్షల వివరాలు నేరస్తుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి:
జీవిత ఖైదు:
అత్యంత తీవ్రమైన 8 కేసుల్లో 8 మందికి యావజ్జీవ కారాగార శిక్ష, రూ.55 వేల జరిమానా.
20 ఏళ్ల జైలు:
2 కేసుల్లో 5 మంది నేరస్తులకు 20 సంవత్సరాల కఠిన కారాగారం, రూ.21 వేల జరిమానా.
12 ఏళ్ల జైలు:
ఒక కేసులో నిందితుడికి 12 ఏళ్ల జైలుతో పాటు భారీగా రూ.2 లక్షల జరిమానా.
10 ఏళ్ల జైలు: 9 కేసుల్లో 10 మందికి పదేళ్ల చొప్పున జైలు శిక్ష, రూ.90 వేల జరిమానా.
7 & 5 ఏళ్ల జైలు: ఒక కేసులో ఒకరికి 7 ఏళ్ళు (రూ.5 వేల జరిమానా), మరో 5 కేసుల్లో 7 మందికి 5 ఏళ్ల జైలు శిక్ష (రూ.84 వేల జరిమానా).
ఇతర శిక్షలు:
39 కేసుల్లో 49 మందికి 4 ఏళ్లలోపు జైలు శిక్షతో పాటు జరిమానా, 11 కేసుల్లో 31 మందికి రూ.1,30,300 జరిమానా విధించారు.
మొత్తంగా ఈ కేసులన్నింటిలో కలిపి నేరస్తులకు రూ.7,44,500 జరిమానా పడింది.
ప్రజల నమ్మకమే మా బలం: సీపీ అంబర్ కిషోర్ ఝా
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.. "చట్టం నుంచి ఏ నేరస్తుడూ తప్పించుకోలేడనే బలమైన సందేశం సమాజానికి వెళ్లాలి. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలు, పోక్సో, హత్య కేసుల్లో అత్యంత పకడ్బందీగా దర్యాప్తు చేస్తున్నాం. బాధితులకు న్యాయం జరిగినప్పుడే పోలీస్, న్యాయ వ్యవస్థలపై ప్రజలకు నిజమైన నమ్మకం కలుగుతుంది" అని స్పష్టం చేశారు.కేసు నమోదు నుంచి శాస్త్రీయ ఆధారాల సేకరణ, కోర్టులో సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టడం వరకు కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

వైద్య పరికరాల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 20 విజన్ ఆంధ్ర : జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ నిధుల ద్వారా మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర అనుబంధ సామగ్రి కొనుగోలుకు సంబంధించి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సామగ్రి కొనుగోలుకు సంబంధించి ప్రతిపాదనలను పరిశీలిస్తూ, కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ తో పట్టుబడ్డ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచరుడు:

- వేణుగోపాల్ 14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు,

- డ్రగ్స్, గంజాయి ముఠాలను ప్రోత్సహిస్తున్నాడని ఇప్పటికే సుధీర్ రెడ్డి పై ఆరోపణలు,




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 20 (విజన్ ఆంధ్ర బ్యూరో): ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనుచరుడు చిట్టబోయిన వేణుగోపాల్ యాదవ్ డ్రగ్స్ కేసులో పట్టుపడ్డాడు. ఈనెల 6న అంబర్‌పేట పోలీసులు స్థానిక డెల్టా కాలేజ్ వద్ద చేపట్టిన తనిఖీల్లో భాగంగా వేణుగోపాల్ ను పట్టుకోగా అతని వద్ద 15 గ్రాముల ఎం డి ఎం ఏ,డ్రగ్స్ దొరికింది. మొత్తం ముగ్గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతని తో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు జైలు శిక్ష విధించగా జైలుకు పంపారు. యువత జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని డ్రగ్స్, గంజాయిలకు బానిసలు చేసే సంస్కృతి సుధీర్ రెడ్డిదని ఇప్పటికే రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. తాజాగా అతని అనుచరుడు డ్రగ్స్ తో పట్టు పడడంతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది.

తెలంగాణ వాదాన్ని అణగదొక్కడానికి కుట్రలు

- మల్కాజ్గిరి జేఏసీ నాయకులు

మల్కాజ్ గిరి /జనవరి -29 (విజన్ ఆంధ్ర) : మల్కాజ్గిరి నియోజకవర్గంలో తెలంగాణ వాదాన్ని అనగదొక్కడానికి స్థానిక టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కరుడుగట్టిన సమైక్యవాది వీకే మహేష్ పోలీసులతో కలిసి కుట్రలు పండుతున్నారని మల్కాజ్గిరి జేఏసీ నాయకులు వెంకన్న, నయీమ్ ఖాన్, కృష్ణ మాదిగ, ఏకే మురుగేష్, బంగారు మల్లేష్ చారి, దొమ్మటి కిరణ్ కుమార్ రావు మండిపడ్డారు సర్కిల్ పరిధిలోని గాంధీ పార్క్ లోని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక టిడిపి నేత వీకే మహేష్ మల్కాజ్గిరి ఏసిపి రాధా కిషన్ సీఐ అశోక్ కుమార్ వెంకటేశ్వర్లు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషిస్తున్న తమను అకారణంగా కేసులు బనాయించి జైలుకు పంపారని ఆరోపించారు రెండు రోజుల క్రితం మల్కాజ్గిరి చౌరస్తాలో జేఏసీ నాయకులు కృష్ణ మాదిగ పై కొంతమంది స్థానిక దుకాణం యజమానులు అకారణంగా దాడి చేసి గాయపరిచిన సంఘటనలో పోలీసులు వివరించిన తీరును వారు తీవ్రంగా వ్యతిరేకించారు దాడి చేసిన వారిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్ కు వెళితే వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి అన్యాయంగా తమను కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. మల్కాజ్గిరి పోలీసులు ప్రజాస్వామ్యానికి లోబడి నిధులు నిర్వహిస్తారా లేక ప్రజా ప్రతినిధుల నాయకులు డబ్బులకు లోబడి నిర్వహిస్తారా అని ప్రశ్నించారు మల్కాజ్గిరిలో గతంలో మున్సిపల్ అధికారులు పన్నువసుల కార్యక్రమం చేపట్టేటప్పుడు వ్యాపార సంస్థలకు అండగా నిలబడింది తామేనని మాకు ఎవరితో కూడా వ్యక్తిగత ద్వేషాలు లేవని కేవలం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసమే తామంతా పోరాడుతూ ఉన్నామని విషయాన్ని అందరూ గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ బాబురావు, కృష్ణగౌడ్, ఉపేందర్ శ్రీనివాస్ నరహరి చంద్రకాంత్, బంగారు మల్లేష్ చారి,దొమ్మటి కిరణ్ కుమార్ రావు, ఏ.మూర్తి శేఖర్ గౌడ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య నేత్రపర్వంగా సాగిన "నిస్సి" మ్యూజిక్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు



హైదరాబాద్ నవంబర్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్) : చిన్నారుల లోని సృజనాత్మక శక్తిని ప్రోత్సహిస్తూ, వారిని గొప్ప కళాకారులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో "లెర్న్, గ్రో, క్రియేట్" చేయడం నేర్చుకోండి గొప్ప కళాకారులుగా తయారు అవ్వండి అనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ప్రముఖ "నిస్సి" మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకుడు, ప్రముఖ డాన్స్ డైరెక్టర్, కొరియోగ్రాఫర్, కళాకారుడు, డాన్స్ గురువు, సామ్సంగ్ నేతృత్వంలో విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తూ కన్నుల పండుగగా తమ అకాడమీ 10వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ హాల్ సైఫాబాద్ హైదరాబాద్ లో నిస్సి" మ్యూజిక్ అకాడమీ వ్యవస్థాపకుడు గురువు, సామ్సంగ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమంలో అకాడమీలో మ్యూజిక్, డాన్స్, ఇతర కళలను నేర్చుకుంటున్న విద్యార్థులు నేత్రానందంగా, శ్రవణానందకరంగా ప్రదర్శించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకులు, కళాభిమానులు, అతిథుల ప్రశంశలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ ఎస్తర్ మెమోరియల్ ప్రేయర్ పవర్ చర్చ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు,అధ్యక్షుడు, గోరెంట్ల సామ్ అబ్రహం, ప్రత్యేక అతిథిగా ప్రముఖ గాయకుడు, ఈవెంట్ ఆర్గనైజర్, రీఛర్డ్ పోట్గోలి ఇతర ప్రముఖులు హాజరై విద్యార్థులను అభినందించి మొమెంటోలను ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రతిభావంతులైన కళాకారులను తీర్చిదిద్దుతూ వారితో చక్కటి నృత్యాలను ప్రదర్శింపజేసి ఆనందింపజేసినందుకు, తమను కూడా కార్యక్రమంలో భాగస్వామ్యులను చేసి సత్కరించినందుకు, కార్యక్రమ నిర్వాహకుడు శ్యాంసంగ్ కు అతిథులు శుభాభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ముప్కాల్ లో అట్టహాసంగా చేయూత పెన్షన్ల పంపిణీ

- లబ్ధిదారులకు పెన్షన్ మంజూరీ పత్రాలు అందజేసిన ఇంచార్జి మంత్రి సీతక్క


- పాల్గొన్న ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 20 :(విజన్ ఆంధ్ర) ముప్కాల్ మండల కేంద్రంలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఆర్డీఓ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 20 విజన్ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో అర్హత గల ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి పరిశీలించి ఇప్పటివరకు అందిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. దరఖాస్తు ఫారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుండి 59 సంవత్సరాల వరకు వయసు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతిపాదించబడతారని, భీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామిని వివరాలను తెలియపరిచి స్వయంగా అందించాలని తెలిపారు. కౌంటర్లు ఏర్పాటు చేసి, దరఖాస్తులు స్వీకరించి, ఆన్ లైన్ పోర్టల్ లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని, దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన అర్జీదారులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జైపూర్ గ్రామంలో ఇప్పటి వరకు 28 దరఖాస్తులు అందాయని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఎస్.ని. వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం భీమారం మండలం మద్దికల్ గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించి జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. గ్రామంలో ఇప్పటివరకు 66 దరఖాస్తులు అందాయని, పథకానికి సంబంధించిన దరఖాస్తులను పూర్తి వివరాలతో జాగ్రత్తగా నమోదు చేయాలని, నామినీ వివరాలను లబ్ధిదారుల ఇష్టపూర్వక సమ్మతితోనే నమోదు చేయాలని సూచించారు. నామినీ ఎంపిక విషయంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి భౌతికంగా సంతకాలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోలిక వసతుల కల్పన కు పెద్ద పీట

- పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి. నవంబర్ 20: (విజన్ ఆంధ్ర) : చందానగర్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ సాయి నగర్ కాలనీ లో నెలకొన్న ఔట్ లెట్ సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై జలమండలి అధికారులు మరియు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయి నగర్ కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ (ఖ+ణ) ఔట్ లెట్ సమస్య కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని, పనులు త్వరలోనే చేపడుతున్నామని, ప్రజల ఇబ్బందులను, కాలనీ వాసుల సమస్యను దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని . డ్రైనేజీ ఔట్ లెట్ సరిగ్గా లేక కాలనీ ముంపుకు గురి అవుతుంది అని,నిత్యం డ్రైనేజీ పొంగి పొర్లుతూ ప్రజలు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పక్కా ప్రణాళికలు వేసుకొని పనులు ప్రారంభించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని, సాయి నగర్ కాలనీ లో ప్రశాంత వాతావరణం తీసుకువస్తామని ఔట్ లెట్ వలన మళ్ళీ డ్రైనేజీ సమస్య పునరావృతం కాకుండా ఔట్ లెట్ నిర్మాణం చేపట్టాలని, ఖ+ణ ఔట్ లెట్ నిర్మాణం పనుల పై జలమండలి అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగినది అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ఖ+ణ ఔట్ లెట్ నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడానికి శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటాన ని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, చందానగర్ డివిజన్ మరియు శేరిలిం గంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ణ+వీ నారాయణ, మేనేజర్ శిరీష, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, నరేందర్ బల్ల, స్వామి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

సమయపాలన పాటించండి..

- సాధారణ ప్రసవాలు పెంచండి!

- వైద్యులకు కలెక్టర్ ఆదర్శ సురభి స్ట్రిక్ట్ వార్నింగ్

- నర్సింగాయిపల్లె ఎంసీహెచ్ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

- ఆశా కార్యకర్తల కోసం ప్రత్యేకంగా టేబుళ్లు, కుర్చీల ఏర్పాటుకు ఆదేశం

- నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పనుల పరిశీలన



ఆశాల ఇబ్బందులపై ఆరా.. నీసీ కెమెరాలపై ఫోకస్

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, సాధారణ ప్రసవాల (నార్మల్ డెలివరీ) సంఖ్యను పెంచడంపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం నర్సింగాయిపల్లెలోని మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడి వైద్య సేవలు, సిబ్బంది పనితీరును ఆరా తీశారు.

అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ..

ఆసుపత్రిలోని ప్రసవాల రిజిస్టర్‌తో పాటు వైద్యుల హాజరు పట్టికను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. విధులకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ కచ్చితంగా నిర్దేశిత వేళలకు విధులకు హాజరుకావాలని, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

చికిత్స కోసం వచ్చిన రోగులతో పాటు, వారిని వెంటబెట్టుకుని వచ్చిన ఆశా కార్యకర్తలతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆశాలు కూర్చునేందుకు ఇబ్బంది పడకుండా వారికి అనుకూలంగా టేబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, వారి కోసం కేటాయించిన ప్రత్యేక గదిలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఆసుపత్రి ఆవరణలో రోగుల సెల్‌ఫోన్లు చోరీకి గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు 24 గంటలూ పనిచేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

గడువులోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి

అనంతరం మెడికల్ కళాశాల వద్ద నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగంగా జరుగుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇదే వేగాన్ని కొనసాగిస్తూ నిర్ణీత గడువులోగా భవనాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ పర్యటనలో ఆర్ఎంవోలు, ఇతర వైద్య, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

బకాయి సీఎంఆర్ రైస్ ను యుద్ధప్రాతిపదికన అప్పగించాలి

- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



వనపర్తి జిల్లా ప్రతినిధి,నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : మిల్లర్లు బకాయి ఉన్న సీఎంఆర్ రైస్ ను యుద్ధప్రాతిపదికన అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మిల్లర్లు, గోదాం నిర్వాహకులతో సీఎంఆర్ బకాయిలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఒక్కో రైస్ మిల్ వారీగా పెండింగ్ సీఎంఆర్, రికవరీలపై వివరాలు సేకరించారు. గత 15 రోజుల నుండి ఒక్క ఏసీకే అప్పగించడం లేదని, అదేవిధంగా రికవరీలు సైతం జరగడం లేదని ఎందుకని మిల్లర్లను ప్రశ్నించారు.2024-25 రబీ సీజన్ కు సంబంధించి 35708.77 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్ల నుంచి రావాల్సి ఉందని, ఇది నవంబర్ 29 లోపు ధాన్యం అప్పగించాల్సిన గడువు మాత్రమే ఉందన్నారు.2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 147614.240 మెట్రిక్ టన్నుల ధాన్యం జిల్లాలోని ఆయా మిల్లర్లకు కేటాయించగా ఇప్పటివరకు 64 శాతం 94935.472 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, ఇంకా మిల్లర్ల నుండి 52678 మెట్రిక్ టన్నుల ధాన్యం రావాల్సి ఉన్నట్లు తెలిపారు. 2025-26 రబీ సీజన్ కు సంబంధించి కేవలం 25 శాతం ధాన్యం మాత్రమే అప్పగించడం జరిగిందని, మిగిలిన 127532 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లర్ల నుండి రావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు సీఎంఆర్ ధాన్యం అప్పగించడం గానీ, పాత రికవరీలు సైతం కావడం లేదని ప్రశ్నించారు. తీసుకున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సకాలంలో అప్పగించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటినుండి ప్రతివారం సీఎంఆర్ పై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలియజేశారు.అదేవిధంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వడ్లు కేటాయించాలంటే 10 శాతం బ్యాంకు గ్యారంటీలు ఇచ్చి, అగ్రిమెంట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నవారికి మాత్రమే ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న మిల్లర్లు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా హమాలీలు సొంత స్థలాలకు వెళ్లడంతో హమాలీలు, వర్కర్ల కొరత వల్ల సీఎంఆర్ అప్పగించలేకపోయామని, ఇక నుండి క్రమం తప్పకుండా సీఎంఆర్ అప్పగించనున్నట్లు హామీ ఇచ్చారు.అదేవిధంగా తమకు రావాల్సిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్ పోర్ట్ చార్జీలు సకాలంలో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను కోరారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి ఆంజనేయులు, డిఎం సివిల్ సప్లై హరీష్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ధనలక్ష్మి, శేఖర్ రెడ్డి, మిల్లర్లు, గోదాం నిర్వాహకులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

- జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క

- త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి నివేదిస్తామని వెల్లడి


- ఆర్మూర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల మంజూరీ పత్రాలు పంపిణీ



నిజామాబాద్, నవంబర్ 20 :(విజన్ ఆంధ్ర) వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేయూత పథకం కింద ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లను మంత్రి సీతక్క లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నిజామాబాద్ జిల్లా ఆశించిన విధంగా అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం గత మూడు సంవత్సరాల నుండి రోడ్ల నిర్మాణాలు తదితర వాటికి నిధులు కేటాయిస్తున్నామని, అయితే ఇంకనూ పెద్ద ఎత్తున అభివృద్ధి జరగాల్సి ఉందని తెలిపారు. పార్టీలకు అతీతంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిగి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అవుతామని, ఈ ప్రాంత పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిందిగా నివేదిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అనేక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే చేయూత పథకం కింద వివిధ వర్గాల వారికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి కూడా కొత్తగా పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ఇదే తరహాలో బీడీ కార్మికులకు సంబంధించి కూడా వారిని అన్ని విధాలుగా ఆదుకునేలా త్వరలోనే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారని, స్వయం సహాయక సంఘాలకు ఇతోధికంగా ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారని అన్నారు. మహిళలు సంఘాలలో సభ్యులుగా చేరి ప్రభుత్వ తోడ్పాటుతో ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు వ్యాపార లావాదేవీల నిర్వహణకు ఊతమందిస్తోందని గుర్తు చేశారు. విద్యారంగ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లను వెచ్చిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ స్కూళ్ళను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని అన్నారు. గత పాలకులు అనాలోచిత విధానాలతో ఇబ్బడిముబ్బడిగా చేసిన అప్పులకు ప్రతీ నెల 6వేల కోట్ల రూపాయలను వడ్డీ రూపంలో రేవంత్ రెడ్డి సర్కార్ చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వెలిబుచ్చారు. అయినప్పటికీ ఎక్కడ కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విజన్ తో కృషి చేస్తోందని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం కేంద్ర విమానయాన శాఖ మంత్రిని కలుస్తామని, డిచ్ పల్లిలో అన్ని వసతులతో కూడిన అతిథి గృహం నిర్మాణానికి, నిజామాబాద్ నగర మాస్టర్ ప్లాన్ అమలు కోసం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి 3150 మందికి నూతనంగా చేయూత పెన్షన్ లు జారీ కాగా, మంత్రి సీతక్క పలువురికి లాంచనంగా మంజూరీ పత్రాలను అందజేశారు. అంతకుముందు ఆర్మూర్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ లహరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పీఏసీ చైర్మన్



శేరిలింగంపల్లి. నవంబర్ 20:(విజన్ ఆంధ్ర) : చందానగర్ డివిజన్ పరిధిలోని ఖాజీ= ఎన్ క్లేవ్ కాలనీలో జగద్రక్షక శ్రీ ధర్మ శాస్తా అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాత్రికేయ మిత్రుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీచైర్మన్ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ , శ్రీనివాస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, నరేందర్ బల్ల, పాత్రికేయ మిత్రులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసానే ఇందిరమ్మ బీమా లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్, నవంబర్ 20: విజన్ ఆంధ్ర: ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శంకరంపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు బీమా పథకం పత్రాలను అందజేశారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించడం ద్వారా పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, ఎమ్మార్వో నారాయణ, ఎంపీడీవో షాకీర్ అలీ, సర్పంచ్ జంగం రేణుక, ఉప సర్పంచ్ రాజా గౌడ్, నాయకులు మధుసూదన్, దానంపల్లి నారాగౌడ్, మురళి పంతులు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

హవీస టిఫిన్ సెంటర్ ప్రారంభం



కీసర, నవంబర్ 20, విజన్ ఆంధ్ర : ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని ఆర్ ఎల్ నగర్ నూతనంగా ఏర్పా

రూ.20 వేల కోట్లతో పట్టణాల ఆధునికీకరణకు ప్రణాళిక

- వాతావరణ మార్పులను తట్టుకునేలా మౌలిక సదుపాయాల అభివృద్ధి

- వరంగల్‌లో డ్రైనేజీ, వరద నియంత్రణ.. హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్

- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్: రాష్ట్రంలోని పట్టణాలను ఆధునిక, పర్యావరణహిత నగరాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సుమారు రూ.20 వేల కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టుల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. వాతావరణ మార్పులను తట్టుకునేలా, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ పట్టణాభివృద్ధి చేపట్టాలని సూచించారు. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ), ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడుల బ్యాంకు (ఏఐఐబీ), జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంకుతో పాటు దేశీయ ఆర్థిక సంస్థల సహకారంతో ఈ ప్రాజెక్టులను చేపట్టేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు రూపొందించింది. వరంగల్‌లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వర్షపు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు, వరంగల్ కోట కందకం పునరుద్ధరణ, హనుమకొండలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ అభివృద్ధి వంటి కీలక ప్రతిపాదనలపై సమావేశంలో చర్చించారు. వీటితో పట్టణాల్లో మురుగునీటి నిర్వహణ, వరద ముప్పు నివారణ, వాణిజ్య కార్యకలాపాల విస్తరణకు అవకాశం కల్పించనున్నారు. మురుగునీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించుకునేలా ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలు, ముఖ్యంగా టెక్స్‌టైల్ పార్కులకు సరఫరా చేయడం ద్వారా తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించనున్నారు. పట్టణాల్లో తాగునీటి సరఫరా, శుద్ధి, పంపిణీ వ్యవస్థల్లో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని పెంచే అంశాలపైనా సమీక్షించారు. వరంగల్ మెగా సిటీ ఎకనామిక్ రీజియన్ పరిధిలో వ్యర్థాల నుంచి 10--12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలించారు. బయో సీఎన్‌జీ ఉత్పత్తి, ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా చర్చించారు. పట్టణాల్లో కర్బన ఉద్గారాలను తగ్గించడం, నీటి వనరుల సంరక్షణ, వరద ముప్పు నివారణ, పురపాలక సంస్థల నిర్వహణ వ్యయాన్ని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, సీఎంవో కార్యదర్శి మాణిక్ రాజ్, పురపాలక శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న నిజరూప దర్శనం పూర్వజన్మ సుకృతం

- ప్రజా ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి మరింత శక్తినివ్వాలని వేడుకున్నా

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్


- ఆలయాల అభివృద్ధికి వందల కోట్ల నిధులు : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

- 60 ఏళ్లకోసారి జరిగే అరుదైన ఘట్టంలో పాల్గొన్న ప్రముఖులు










కొండగట్టు ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం: మంత్రి అడ్లూరి

మల్యాల, నవంబర్ 20 (విజన్ ఆంధ్ర) : అరవై ఏళ్లకు ఒకసారి జరిగే అత్యంత అరుదైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవడం తన పూర్వజన్మ సుకృతమని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే శక్తిని ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరింత బలాన్ని ప్రసాదించాలని అంజన్నను వేడుకున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన నిజరూప దర్శన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?కరువు నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించాలని ప్రార్థన దర్శనానంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆహ్వానం మేరకు ఈ పవిత్ర కార్యక్రమానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 60 సంవత్సరాలకు ఒకసారి స్వామివారి విగ్రహానికి ఉన్న చందనాన్ని తొలగించే అరుదైన సందర్భంలో నిజరూప దర్శన భాగ్యం కల్పించిన మంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర కరువు పరిస్థితులను తట్టుకునే శక్తిని ప్రజలకు, ప్రభుత్వానికి ప్రసాదించాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపడుతోందని వివరించారు. కొండగట్టు అంజన్న క్షేత్రాన్ని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ మహోత్సవనికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన టీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపురావు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లిపద్మనాయక గార్డెన్ మావల లో రాథోడ్ ప్రకాష్ కూతురి వివాహ మహోత్సవాన్నిలి పురస్కరించుకొని నిర్వహించిన వివాహ కార్యక్రమానికి లితెలంగాణ రక్షణ సేన పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలో పాల్గొన్న టిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ బాపురావు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వివాహాలు, శుభకార్యాలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయులు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకునే ప్రత్యేక సందర్భాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం సామాజిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందన్నారు. తమ కుటుంబ శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాథోడ్ బాపురావుకు ప్రకాష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకల్లో పాల్గొన్న డి సి సి అధ్యక్షులు నరేశ్ జాదవ్,బోరంచు శ్రీకాంత్ రెడ్డి,



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 20 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని నేతాజీ చౌక్ వద్ద గల జిల్లా కేంద్ర గ్రంథాలయం లో నేడు నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల సరసయ్య లతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆద్యంతం ఆసక్తిగా తిలకించి అభినందించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వారు చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహబూబ్, మంగేష్ దేవతడే, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్చార్జి గౌలి సంజీవ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి , సోనాల మండల అధ్యక్షులు పోతన్న,14వ వార్డు ప్రెసిడెంట్ జాదవ్ రాదే శ్యామ్ , బెజ్జంకి అనిల్, కౌడాల సంతోష్, సుదర్శన్, గ్రంథాలయ సంస్థ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్యూటీకి వెళ్తూ ప్రాణం కాపాడిన ఏఎంవీఐ మనోజ్ కుమార్

- గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణంతో పాటు రూ. 25,000 రివార్డు!

- ట్రాక్టర్ బోల్తా పడి గాయపడిన సత్యనారాయణను గోల్డెన్ అవర్‌లోనే ఆసుపత్రికి తరలించిన అధికారి

- రహవీర్, పీఎం రహత్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన మనోజ్ కుమార్

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,కల్వకుర్తి, నవంబర్ 20, విజన్ ఆంధ్ర: అధికారులు అంటే కేవలం వాహనాలను తనిఖీ చేయడం, ఫైన్లు వేయడం మాత్రమే కాదు. అవసరమైన సమయంలో మానవత్వంతో స్పందించి, ఒక ప్రాణాన్ని కాపాడటం కూడా వారి బాధ్యతే అని నిరూపించారు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ డి. మనోజ్ కుమార్. శుక్రవారం కల్వకుర్తి హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించి, అతని ప్రాణాలు కాపాడిన ఘటన ఇప్పుడు కల్వకుర్తి పట్టణంలో అందరి నోటా మారుమోగుతోంది.

డ్యూటీకి వెళ్తుండగా కనిపించిన ప్రమాదం

హైవే నుంచి నాగర్‌కర్నూల్ డి.టి.ఓ కార్యాలయానికి వెళ్తున్న ఏఎంవీఐ మనోజ్ కుమార్ కల్వకుర్తి బైపాస్ రోడ్ వద్దకు వచ్చేసరికి హైవే పక్కన ఒక విషాద దృశ్యం కనిపించింది. ఒక ట్రాక్టర్ బోల్తా పడి ఉంది. దాని పక్కనే డ్రైవర్ గాయాలతో బాధపడుతూ ఉన్నాడు. ఔరాస్‌పల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ ట్రాక్టర్ నడుపుతూ వెళ్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సత్యనారాయణ ట్రాక్టర్ కిందపడి గాయాలపాలయ్యాడు. నొప్పితో బాధపడుతూ సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు.

ఈ దృశ్యాన్ని చూసిన మనోజ్ కుమార్ ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. తన వాహనాన్ని ఆపి, వెంటనే గాయపడిన సత్యనారాయణ వద్దకు పరుగున వెళ్లారు.

ఆసుపత్రికి తరలింపు - నిలబడిన ప్రాణం

గాయపడిన వ్యక్తి పరిస్థితిని గమనించిన మనోజ్ కుమార్ వెంటనే అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సమయంలో ఆయనతో పాటు ఉన్న హోంగార్డ్ నిరంజన్, డ్రైవర్ కృష్ణ కూడా సహాయం అందించారు. ముగ్గురూ కలిసి సత్యనారాయణను సురక్షితంగా ఆసుపత్రికి చేర్చారు.

ఆసుపత్రిలో కూడా మనోజ్ కుమార్ అక్కడే ఉండి, వైద్యులకు ప్రమాదం గురించి వివరించి, వెంటనే చికిత్స అందించేలా చూశారు. వారి చొరవతో బాధితుడికి సకాలంలో చికిత్స అందింది.

ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు వెంటనే స్పందించి, సత్యనారాయణకు మెరుగైన వైద్యం అందించినట్లు బాధితుడు తెలిపాడు. తనను సకాలంలో ఆసుపత్రికి తీసుకురావడం వల్లే తన ప్రాణం నిలబడిందని, ఏఎంవీఐ మనోజ్ కుమార్‌కు, వైద్యులకు తన కృతజ్ఞతలు తెలిపాడు

గోల్డెన్ అవర్ అంటే ఏమిటి? - మనోజ్ కుమార్ అవగాహన

ఈ సందర్భంగా ఏఎంవీఐ మనోజ్ కుమార్ ప్రజలకు ముఖ్యమైన విషయాలను తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత మొదటి ఒక గంటను గోల్డెన్ అవర్ అంటారని, ఈ గంట వ్యవధిలో బాధితుడిని ఆసుపత్రికి చేర్చి చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందని చెప్పారు.



అందుకే రోడ్డుపై ప్రమాదం చూసిన ప్రతి ఒక్కరూ భయపడకుండా ముందుకు వచ్చి సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సహాయం చేస్తే రూ. 25,000 రివార్డు - సెంట్రల్ స్కీమ్ రహవీర్

గోల్డెన్ అవర్‌లో మనిషి ప్రాణాలను కాపాడితే సెంట్రల్ స్కీమ్ రహవీర్ కింద రూ. 25,000 రివార్డు ఉంటుందని మనోజ్ కుమార్ తెలిపారు. ప్రమాద బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణం కాపాడిన వ్యక్తికి ప్రభుత్వం ఈ రివార్డును అందిస్తుందని వివరించారు.

సహాయం చేసిన వ్యక్తికి ఎటువంటి ఇబ్బందులు కలగవని, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని, చట్టపరంగా ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆయన స్పష్టం చేశారు. కేవలం మానవత్వంతో సహాయం చేస్తే చాలు, ప్రభుత్వం మిమ్మల్ని గౌరవిస్తుందని చెప్పారు.

ప్రమాద బాధితుడికి రూ. 1,50,000 వరకు ఫ్రీ ట్రీట్మెంట్ - పీఎం రహత్ స్కీమ్

వాహనం ద్వారా రోడ్డుపై యాక్సిడెంట్ జరిగిన వ్యక్తికి పీఎం రహత్ స్కీమ్ కింద రూ. 1,50,000 వరకు ఫ్రీ ట్రీట్మెంట్ ఉంటుందని మనోజ్ కుమార్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తీసుకెళ్తే ఈ పథకం కింద ఉచిత వైద్యం అందుతుందని వివరించారు.

డబ్బులు లేవని, ఆసుపత్రి ఖర్చు ఎలా భరిస్తామని భయపడి ప్రమాద బాధితుడిని వదిలేయవద్దని, ప్రభుత్వం ఈ పథకం ద్వారా వైద్య ఖర్చును భరిస్తుందని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు.

సేవాభావంలోనూ ముందున్న మనోజ్ కుమార్‌కు అభినందనలు

అధికారులు వాహనాలను తనిఖీ చేయడం, ఫైన్లు వేయడం మాత్రమే కాకుండా, సేవాభావంలో కూడా ముందుండాలని మనోజ్ కుమార్ ఈ ఘటన ద్వారా నిరూపించారు. ఆయన చూపిన మానవత్వం, చొరవపై కల్వకుర్తి పట్టణ ప్రజలు, రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు అభినందనలు తెలిపారు.

ప్రమాదం జరిగినప్పుడు చాలామంది చూస్తూ వెళ్లిపోతుంటారు. కానీ మనోజ్ కుమార్ అలా చేయకుండా, తన డ్యూటీని పక్కనపెట్టి మరీ బాధితుడిని కాపాడారని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇలాంటి అధికారులు ఉంటే ప్రజలకు ప్రభుత్వంపై, వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని అంటున్నారు.

ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన విషయాలు

1. గోల్డెన్ అవర్:లి ప్రమాదం జరిగిన మొదటి గంటలోనే ఆసుపత్రికి చేర్చండి.
2. రహవీర్ పథకం:లి ప్రాణం కాపాడితే రూ. 25,000 రివార్డు.
3. పీఎం రహత్ పథకం:లి బాధితుడికి రూ. 1,50,000 వరకు ఫ్రీ ట్రీట్మెంట్.
4. భయపడవద్దు:లి సహాయం చేసిన వ్యక్తికి ఎటువంటి ఇబ్బంది ఉండదు.

రోడ్డుపై ప్రమాదం చూస్తే ఆగండి, సహాయం చేయండి. మీ ఒక్క సహాయం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం..

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

గద్వాల నవంబర్ 20 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేటుకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించి సర్కారు దవాఖానాలపై ప్రజలకు నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వైద్య అధికారులకు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పించినప్పటికీ అక్కడి సిబ్బంది అంకిత భావంతో పనిచేయకుంటే ప్రయోజనం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చికిత్సలు చేయకుండా ఇతర ఆసుపత్రులకు ఎక్కువగా రెఫరల్ చేస్తుండడాన్ని గుర్తించినట్లు తెలుపుతూ సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్సీల పరిధిలో ఉండే సబ్ సెంటర్స్ సిబ్బంది కూడా అంకిత భావంతో విధులు నిర్వహించాలని, ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే హై రిస్క్ కేసులను ప్రైవేటుకు రెఫర్ చేయకుండా సాధ్యమైనంత వరకు అక్కడే వైద్య సేవలు అందించడం లేదా సమీపంలోని జిల్లా ఆసుపత్రులకు పంపించవచ్చన్నారు. 24 గంటల పాటు వైద్య



సేవలు అందించాల్సిన పీహెచ్సీల సిబ్బంది నిర్లిప్తంగా ఉండడం సరికాదని తమ విధులకు న్యాయం చేయాలని ఆదేశించారు. గట్టు లాంటి మారుమూల ప్రాంతాల గర్భిణీలు డెలివరీ కోసం గద్వాల వరకు వచ్చే పరిస్థితులు ఉండరాదు అంటే అక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవాలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వైద్యాధికారులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, త్వరలోనే గట్టులో ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేస్తామన్నారు. అనీమియా సమస్యలతో బాధపడే వారినీ గుర్తించి తగు చికిత్స అందజేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో ఎక్కువగా శస్త్ర చికిత్సలు చేస్తున్నారని, సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలలోని వైద్యులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున రైతులు ఇబ్బందులు పడ్డారని ఈ ప్రభావం సామాన్య ప్రజలపై కూడా పడుతుందని ఇలాంటి పరిస్థితుల్లో వారు వైద్య సేవలను ప్రభుత్వాసుపత్రుల్లోనే పొందేలా పనిచేయాలని సూచించారు. ఆర్థిక సమస్యలతో బాధపడే జనం ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొందడం తలకు మించిన భారము అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇమ్యునైజేషన్ సేవలు, ఇతర వైద్య సంబంధ కార్యక్రమాలను సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆరోగ్య మహిళ కేసుల రెఫరల్ విషయంలో తగువిధంగా స్పందించాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తనిఖీలను పెంచాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య పాఠశాల పేరుతో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా కార్డులను అందజేస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఇప్పటివరకు 7388 మంది విద్యార్థులకు ఈ కార్డులను అందజేసి పలు పరీక్షలు చేయడం జరిగిందన్నారు. అడోలెస్ ఫ్రెండ్లీ హెల్త్ సెంటర్స్ సేవలను విస్తృతపరచాలని, కౌమారదశ పిల్లలకు సంబంధిత అంశాలపై తరచూ కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఇతర వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

5 కి.మీ. స్నేహపూర్వక పరుగు పందెం

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20(విజన్ ఆంధ్ర) ;ఎవరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలోని యువతలో ఆరోగ్య చైతన్యం, దేశభక్తి, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడలోని ఆర్డీఎఫ్--వనితా అచ్చుతా పాయి విద్యాలయ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం 'స్వామి వివేకానంద రన్--కల్లెడ' (=బఅ టశీతీ చీఘ్ఱఅశీఅ -- ఎఱశ్రీశ్రీఘ్నవ జుఎఱ్ఱఅశీఅ) పేరుతో 5 కిలోమీటర్ల స్నేహపూర్వక పరుగు పందెం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి పాల్గొనేవారి పేర్ల నమోదు ప్రారంభమవుతుందని, ఉదయం 7 గంటలకు కళాశాల ప్రాంగణం నుంచి పరుగు ప్రారంభమవుతుందని వెల్లడించారు. కల్లెడ గ్రామం మీదుగా పర్వతగిరి మార్గంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్, కల్లెడ ఎల్లమ్మ ఆలయ మార్గంలో కళాశాల ప్రాంగణానికి చేరుకునేలా సుమారు 5 కిలోమీటర్ల దూరంతో పరుగు మార్గాన్ని రూపొందించినట్లు తెలిపారు. స్వామి



వివేకానంద ఆదర్శాల కోసం పరుగెత్తుదాం. పక్షుల కోసం,చెట్ల కోసం, మరింత చల్లని భూమి కోసం పరుగెత్తుదాం.

అందరం కలిసి, జీవప్రపంచం కోసం కాబట్టి ప్రతి గ్రామం పరుగెత్తాలి. ప్రతి పిల్లవాడు, ప్రతి తల్లి, ప్రతి రైతు ప్రతి పెద్దవాడు ఈ అడుగులు కలిసి వేయాలి - మనకు నీడిచ్చే చెట్ల కోసం, మన కోసం పాడే పక్షుల కోసం, రాబోయే తరాల కోసం.

భూమి కోసం. రేపటి కోసం. రండి, మాతో పరుగెత్తండి. పతకం కోసం కాదు, భూమి కోసం. నేటి కోసం కాదు, రేపటి కోసం. పురుషులు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి విభాగంలో మొదటి 10 స్థానాల్లో నిలిచిన విజేతలకు పతకంతో పాటు ప్రతిభా ధ్రువీకరణ పత్రం, 11 నుంచి 20వ స్థానాల్లో నిలిచిన వారికి పాల్గొన్న ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నారు. విద్యార్థులు, యువత, క్రీడాకారులు, ఉద్యోగులు, గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్, వ్యాయామ విద్య సంచాలకుడు బి. రాజు, 5కె రన్ ఇన్‌చార్జి బిందు కోరారు.మరిన్ని వివరాలకు క్రింది నంబర్లకు 95026 89477, 89781 47904 సంప్రదించండి అని తెలిపారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.